శాటిలైట్ గత వారంరోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-8-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 189 పేజీలు : 10+4 వెల : 6.50

డేటా పరిరక్షణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం 5లో

మద్యం మత్తులో యువతిని వివస్త్రను చేసిన కీచకుడు 6లో

## గద్దర్‌కు విప్లవ జోహార్లు

**సిఎం కెసిఆర్ సహా ఘనంగా నివాళులర్పించిన పలువురు మంత్రులు, ప్రముఖులు**

అంత్యక్రియలకు అశేష సంఖ్యలో హాజరైన అభిమానులు



హైదరాబాద్‌లో సోమవారం గద్దర్ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం కెసిఆర్

**హైదరాబాద్ (అల్వాల్), ఆగస్టు 7 ప్రభాతవార్త:** ఎర్రసూరీడు యుద్ధనౌక ప్రజా గాయకుడు గద్దర్ అంత్యక్రియలు అశేష జనవాహిని నడుమ అధికార లాంఛనాలుతో పూర్తి అయ్యాయి. సీఎం కెసిఆర్‌తో పాటుగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అగ్రనేతలు కవులు, కళాకారులు ఉద్యమ నేతకు నివాళులర్పించారు. సాయంత్రం మూడు గంటలు సమయంలో ఎల్బీ స్టేడియం నుంచి పార్థీవ దేహాన్ని అల్వాల్‌లోని ఆయన నివాసానికి తీసుకుని వచ్చారు. వేలాదిగా తరలివచ్చిన ఆయన అభిమానులు రాజకీయ ≫2



## అంతిమ యాత్రలో అపశ్రుతి

**తొక్కిసలాటలో హిందీ పత్రిక మేనేజింగ్ ఎడిటర్ గుండెపోటుతో మృతి**

**హైదరాబాద్ (అల్వాల్), ఆగస్టు 7 ప్రభాతవార్త:** గద్దర్‌కు అత్యంత సన్నిహితుడు సియాసత్ మేనేజింగ్ ఎడిటర్ జహీర్ అలీ ఖాన్‌అంతిమ యాత్రలో ఉపిరి ఆడక ≫2

## రాహుల్ మళ్లీ సభలోకి

**లోక్‌సభ సభ్యత్వాన్ని పునరుద్ధరిస్తూ ఆదేశాలు జారీ**

**జైలు శిక్షపై సుప్రీం స్టే నేపథ్యంలో పార్లమెంటు సభ్యత్వం యథావిధిగా కొనసాగింపు**

సంబరాలు చేసుకొన్న కాంగ్రెస్ శ్రేణులు



సోమవారం పార్లమెంటులోకి వెళ్తున్న రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మళ్లీ లోక్‌సభలో అడుగు పెట్టారు. ఆయనపై వేసిన అనర్హతను ఎత్తివేసినట్లు లోక్‌సభ సచివాలయం సోమవారం ప్రకటించింది. 'మోడీ ఇంటి పేరు'పైచేసిన వ్యాఖ్యల కేసులో ఆయనకు దిగువస్థాయి కోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో రాహుల్ సభ్యత్వాన్ని పునరుద్ధరించారు. ఈ మేరకు లోక్‌సభ సచివాలయం సోమవారం నోటిఫికేషన్ జారీచేసింది. నోటిఫికేషన్ వెలువడిన వెంటనే రాహుల్ గాంధీ పార్లమెంటుభవన్‌కు చేరుకుని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించారు. అనంతరం లోక్‌సభలో కొద్దిసేపు కూర్చున్నారు. ఆయనపై అనర్హతవేటు ఎత్తివేయడంతో ఢిల్లీలోని 10 జన్‌పథ్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకొన్నాయి. సభ్యత్వాన్ని పునరుద్ధరించడంతో రాహుల్ సోమవారం పార్లమెంట్‌కు రావడంతో కాంగ్రెస్ ఎంపిలు ఆయనకు ఎదురేగి స్వాగతం పలికారు. ప్రధానిమోడీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై మంగళవారం నుంచి లోక్‌సభలో చర్చ జరగనుంది. ఈ చర్చలోనూ రాహుల్ పాల్గొననున్నారు. 2019లో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మోడీ ఇంటిపేరును ఉద్దేశిస్తూ రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే. దీనిపై గుజరాత్‌లో కేసు నమోదు కాగా, ఈ యేడాది మార్చి 23న సూరత్‌లోని సెషన్స్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ తీర్పు వెలువడిన 24 గంటల్లోపే లోక్‌సభ సచివాలయం ఆయన సభ్యత్వంపై అనర్హత వేటు వేసింది. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం, రెండేళ్ల అంతకంటే ఎక్కువ కాలం జైలు శిక్ష పడితే ఆ తీర్పు వచ్చిన రోజు నుంచే అనర్హత అమల్లోకి వస్తుంది. దీంతో వారి సభ్యత్వం రద్దవుతుంది. అంతేకాకుండా, జైలు నుంచి విడుదలైన తర్వాత మరో ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయడానికీ వీలుండదు. ఈ తీర్పుపై అహ్మదాబాద్ హైకోర్టులో ఊరట లభించకపోవడంతో రాహుల్ ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఆగస్టు 4 తేదీన విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం, జైలు శిక్షపై విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. దీంతో అనర్హత ముప్పు నుంచి రాహుల్ బయటపడ్డారు. వచ్చే యేడాది జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లోనూ రాహుల్‌పోటీ చేసేందుకు మార్గంసుగమమైంది. మణిపూర్‌పై పార్లమెంటులో చర్చ జరపాలని పట్టుబడుతున్న విపక్ష పార్టీలు చివరకు ≫2

# ఇక రాజధానికి కొత్త రూపు

**సమస్యల పరిష్కారంలో జిహెచ్‌ఎంసిది కీలక పాత్ర**

**రంగారెడ్డి, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో డంప్‌యార్డుల కోసం భూమిని గుర్తించండి**

**పురపాలక శాఖ మంత్రి కెటిఆర్**



సోమవారం హైదరాబాద్‌లో జిహెచ్‌ఎంసి అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి కెటిఆర్. చిత్రంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్, శ్రీనివాస్ గౌడ్, సత్యవతి రాథోడ్, మేయర్ విజయలక్ష్మి

**హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** హైదరాబాద్ రూపు రేఖలను వచ్చే మూడు సంవత్సరాలలో మారిపోతాయని పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. సోమవారం జిహెచ్‌ఎంసి కార్యాలయంలో 64వ సిటీ కన్జర్వెన్సీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు ఎర్రబెల్లిదయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, శ్రీనివాస్‌గౌడ్, స్పెషల్ సెక్రటరీ అరవింద్‌కుమార్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీమేయర్ శ్రీలత శోభన్, జిహెచ్‌ఎంసి రోనాల్డ్‌రోస్, జలమండలి ఎండి దానకిషోర్, మెట్రో ఎండి ఎన్‌విఎస్‌రెడ్డి, టిఎస్‌పిడిసిఎల్ సిఎండి రఘుమారెడ్డి, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్‌ను సిఎం కెసిఆర్ అభివృద్ధిచేసే యోచనలో ఉన్నారన్నారు. మూసినది సుందరీకరణ, నది ఒడ్డున ట్రామ్, నదిపైన ఫ్లైఓవర్లు నిర్మించాలన్నారు. కొండపోచమ్మ సాగర్ నుంచి ఉస్మాన్‌సాగర్ నీళ్ల తరలించవచ్చునని, ఉస్మాన్‌సాగర్ నుంచి నీల్లు వదిలితే మురుగునీరు కాకుండా మంచినీళ్ల పారుతాయన్నారు.

అన్నిశాఖల అధికారులు ఒక్కదగ్గర ఉండాలన్న లక్ష్యంతో వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేశామన్నారు. అందరూ సమన్వయం చేసుకోవాలన్నారు. హైదరాబాద్ ప్రజల సమస్యల పరిష్కారంలో జిహెచ్‌ఎంసిది ముఖ్యపాత్ర అన్నారు. భేషజాలాలకు వెళ్లకుండా ఏ శాఖ అధికారులైన జిహెచ్‌ఎంసి అనుమతి తరువాతే నిర్ణయం తీసుకోవాలన్నారు. జవహర్‌నగర్ డంపింగ్‌యార్డు 8000 టన్నులు దాటిపోయిందన్నారు. డంప్‌యార్డుల కోసం భూమిని గుర్తించాలని రంగారెడ్డి, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి కలెక్టర్లను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా డంప్‌యార్డుల ఏర్పాటుచేయాలన్నారు. జనావాసాలకు దూరంగా ఉండేలా హైదరాబాద్‌కు 50 సంవత్సరాల వరకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వచ్చేచెత్తను వేరు చేసేందుకు విద్యుత్ ఉత్పత్తి చేసేలా ఉండాలన్నారు. వ్యవసాయానికి యోగ్యత లేని భూములను గుర్తించాలన్నారు. క్వారీలను ఉపయోగించుకునే అవకాశాలను కల్పించాలన్నారు. దుండిగల్, ఖానాపూర్, ప్యారానగర్ డంప్‌యార్డులను పరిశీలించి వారంలో పూర్తినివేదిక ఇవ్వాలన్నారు.

సి ఆండ్ డి ప్రైవేటు డంప్‌యార్డు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పోలీసు కేసు నమోదు చేయాలన్నారు. జోనల్‌స్థాయిలో కన్వర్జెన్సీ సమావేశాలను నిర్వహించి, అక్కడికక్కడే పరిష్కరించుకోవాలన్నారు. నిర్దేశించిన గడువులోగా పూనులు పూర్తిచేయాలన్నారు. పాతబస్తీ రోడ్ల విస్తరణ సమస్యలకు కేటాయించిన రూ.150కోట్లను వినియోగించుకోవాలన్నారు. పాతబస్తీలో ప్రజలతో మమేకమైన పనిచేయాలని, మంచి ఫలితాలు ≫2



## ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లుకు 'పెద్దల' ఆమోదం

**రాజ్యసభలో 131-102 ఓట్ల తేడాతో మద్దతు**

**ఎన్డీయేకు బాసటగా టిడిపి, బిజెడి వైఎస్‌ఆర్సీలు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** దేశరాజధాని ప్రాదేశిక ప్రాంతంలో అధికారుల బదలీలు, నియామకాలకు సంబంధించిన వివాదాస్పద బిల్లు రాజ్యసభలో కూడా ఆమోదం పొందింది. జాతీయ రాజధాని ప్రాదేశికప్రాంత ఢిల్లీలోని సవరణ బిల్లు 2023ను సోమవారం 131 ఓట్ల మెజార్టీతో ఆమోదం పొందింది. విపక్షాలతరపున 102 ఓట్లు మాత్రమే పోల్ అయ్యాయి. విపక్షాలపరంగా ఈ బిల్లుకు వ్యతిరేకంగా శక్తివంతంగాపోరాడింది. నవీన్ పట్నాయక్ బిజు జనతాదళ్, ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ కాంగ్రెస్, ప్రతిపక్ష టిడిపిలు కూడా గతవారంలోనే ప్రభుత్వానికి మద్దతుప్రకటించాయి. ఆమ్ ఆద్మీపార్టీ రాఘవ్‌ఛద్దా బిల్లుకు వ్యతిరేకంగా మాట్లాడుతూ బిజెపి తన సొంత నాయకులను కూడా స్ఫూర్తిగా తీసుకోలేకపోయిందని, అటల్‌బిహారి బాజ్‌పేయి, ఎల్‌కె అద్వానిలు ఢిల్లీకి రాష్ట్రహోదా ఇవ్వాలని కోరారని గుర్తుచేసారు. కానీ ఇప్పటివరకూ ఇవ్వకపోవడంవల్లనే ఢిల్లీలో అనేక సార్లు ఓటమి పాలయిందని అన్నారు. కాంగ్రెస్‌పార్టీకి చెందినమాజీ మంత్రి చిదంబరం మాట్లాడుతూ బిజెపికి కనీసం రాజ్యాంగపరమైన నైతిక అధారిటీ కూడా ఈ బిల్లు ఆమోదించేందుకు లేవని అన్నారు. 25 ఏళ్లక్రితం మీరు ఎన్నికల్లో గెలిచారని, ఏనైతిక హక్కు మీకు ఉందని ఆయన ప్రశ్నించారు. ఈ బిల్లు ఢిల్లీకి మోడల్ వంటిదని చెపుతున్నారని, జమ్ముకాశ్మీర్‌తరహా బిల్లును తెచ్చారని, అందువల్లనే ఇపుడు ఆబిల్లుకూడా కోర్టులో ఉందన్నారు. 370వ అధికరణం రద్దుచేయడం, ≫2



## వనమాకు ఊరట

**హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే**

**ప్రతివాదులు రెండు వారాల్లో కౌంటరు దాఖలు చేయాలని ఆదేశం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు7:** అనర్హత వేటుకు గురైన కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. హైకోర్టు తీర్పుపై స్టే విధించిన ధర్మాసనం ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లోగా (15 రోజుల్లో) ప్రతివాదులు కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. వనమా దాఖలు చేసిన కేసును జస్టిస్ సూర్యకాంత్,జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం సోమవారం విచారణ జరిపి, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే... 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం అసెంబ్లీ స్థానం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన వనమా వెంకటేశ్వరరావు,బిఆర్ఎస్ అభ్యర్థి జలగం వెంకటరావుపై 4వేలకు పైగా ఓట్ల తేడాతో గెలుపొందారు. అయితే ఎన్నికల అఫిడవిట్‌లో వనమా తన ఆస్తులు,కేసుల వివరాలను పొందుపర్చలేదని, తప్పుడు సమాచారం ఇచ్చినందుకు అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ జలగం వెంకటరావు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటీషన్‌పై సుదీర్ఘంగా సాగిన విచారణ అనంతరం జూలై 25న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఎన్నిక చెల్లదంటూ సంచలన తీర్పును హైకోర్టు వెలువరించింది. తప్పుడు ≫2




## ఆనంద్ సహా ముగ్గురు ఐపిఎస్‌లకు డిజిలుగా పదోన్నతి

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో మరో ముగ్గురు సీనియర్ ఐపిఎస్ అధికారులకు డిజిలుగా పదోన్నతులు కల్పిస్తూ సర్కారు సోమవారం నా డు ఆదేశాలు జారీ చేసింది. ఇందులో 1991 బ్యాచ్‌కు చెందిన పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఎండి రాజీవ్ రతన్, అదే బ్యాచ్‌కు చెందిన హైదరాబాద్ పోలీసు కమిషనర్ సి.వి ఆనంద్, హోం శాఖ ముఖ్య కార్యదర్శిగా వున్న జితేందర్‌లు వున్నారు. కొన్ని నెలల క్రితం డిజి హోదాలో మహేందర్ రెడ్డి, గోవింద్ సింగ్, ఉమేష్ షరాఫ్‌లు పదవీ విరమణ చేయడం తెలిసిందే. వీరి స్థానాల్లో రాజీవ్ రతన్, ఆనంద్, జితేందర్‌లకు పదోన్నతులు ఇచ్చారు. సిటీ కొత్వాల్‌గా పనిచేస్తూ డిజిగా పదోన్నతి పొందిన వారిలో ఆనంద్ కూడా చేరిపోయారు. ఇంతకు ముందు పేర్వారం రాములు సహా అనేక మంది ఇలాగే పదోన్నతులు అందుకోగా ఇటీవల కాలంలో మహేందర్ రెడ్డి, అంజనీ కుమార్‌లు ఇలాగే కొత్వాల్‌గా వుంటూనే డిజిలుగా పదోన్నతులు పొందారు.

## జాబిల్లికి చేరువలోకి..

**కక్ష్యలోకి వెళ్లగానే చిత్రాలు తీసిన చంద్రయాన్-3**




చంద్రయాన్ తీసిన జాబిలి చిత్రం

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 7 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 జాబిలి కక్ష్యలోకి అడుగు పెట్టీపెట్టగానే చందమామ ఫొటోలు తీసేసింది. ఇస్రో సగర్వంగా ఈ ఫొటోలను వీడియో రూపంలో విడుదల చేసింది. ప్రస్తుతం చంద్రయాన్-3 చంద్రుని కక్ష్యలో ప్రయాణం చేస్తోంది. దీర్ఘ వృత్తాకారం నుంచి వృత్తాకార కక్ష్యలోకి చంద్రయాన్-3 మళ్లుతోంది. సోమవారం చంద్రునికి దగ్గరగా 4313 కిలోమీటర్లు, చంద్రునికి దూరంగా 18వేల 074 కిలోమీటర్ల దూరంలో చంద్రయాన్-3 పరిభ్రమిస్తోంది. ఆదివారం రాత్రి జరిగిన చంద్రయాన్-3కి సంబంధించిన మొదటి మూన్ బౌండ్ ఆర్బిట్ ఆపరేషన్ విజయవంతమైంది. ఈ నెల 9న మధ్యాహ్నం జరగనున్న మరో కీలక ఆపరేషన్ ద్వారా చంద్రునికి మరింత దగ్గరగా చంద్రయాన్‌ను మళ్లించ బోతున్నారు. ≫2

## శ్రీశైలం ఇంకా సగం ఖాళీ..

**ఆలమట్టిలో అంచుల దాకా నీరు**



**హైదరాబాద్,ఆగస్టు 7,ప్రభాతవార్త:** శ్రీశైలంలో వస్తున్న 44853 క్యూసెక్కులు వరదతో ప్రాజెక్టు సగం వరకు నిండింది. లాల్ బహదూర్ శాస్త్రీ డ్యామ్ ఆలమట్టి డ్యాంలో అంచుల వరకు నీరు వచ్చి చేరుతున్నది. ఆలమట్టి ఎల్‌బిఎస్ డ్యాంలో సోమవారం సాయంత్రం ప్రస్తుతం 126.38 టి ఎం సి నీరు వచ్చి నిల్వ ఉంది. ఈ డ్యాం గరిష్ట నీటి సామర్థ్యం 129.72 టిఎంసి లు. 70వేల క్యూసెక్కుల వరద క్యాచ్‌మెంట్ ఏరియా నుంచి వస్తుండటంతో కిందికి అదే స్థాయిలో నీటిని వదులుతున్నారు. నారాయణ పూర్‌లో 37.64 టిఎంసిల గరిష్ట నీటి మట్టం కాగా అక్కడ 35.77 టిఎంసిల వరకు ప్రస్తుత నీటి నిల్వ చేరింది. ఈ ప్రాజెక్టుకు 70వేల క్యూసెక్కుల నీరు వరద వస్తుండగా బయటికి 63100 క్యూసెక్కులు వదులుతున్నారు. తెలంగాణ జూరాలలోకి కూడా 74వేల క్యూసెక్కుల వరద వస్తున్నది, ఇందులో నుంచి 56796 క్యూసెక్కుల వరద బయటికి వదులుతున్నారు. 9.66 టిఎంసిల గరిష్ట నీటి మట్టంకు గాను 8.59 టిఎంసిల నీటి నిల్వ జూరాలలో వుంది.తుంగభద్రలో 105.79 టిఎంసిల నీటి మట్టంకు గాను 85.61 టిఎంసిల నీరు వచ్చి నిల్వ ఉంది. 13780క్యూసెక్కుల నీరు వరద వస్తున్నది. నాగార్జునసాగర్‌కు వరద రావడం లేదు. 312 టిఎంసిలకు గాను 140.22 టిఎంసిల నీరు నిల్వవుంది. పులిచింతలలో 45.77 టిఎంసిలకు గాను 34.24 టిఎంసిల నీరు నిల్వఉంది. 1085 వరద లోపలికి వస్తున్నది. 7800 ≫2



సోమవారం హైదరాబాద్‌లో గద్దర్ అంతిమయాత్ర దృశ్యం



గద్దర్ పార్థివ దేహం వద్ద నివాళులర్పిస్తున్న సుప్రీం మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ

# గద్దర్‌కు విప్లవ జోహార్లు

≫ నాయకులు కళాకారులు ఆఖరి చూపు కోసం బారులు తీరారు. సీఎం కెసిఆర్, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు గద్దర్ నివాసానికి వచ్చి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన సాభూతిని వ్యక్తం చేశారు. ఇంటి నుంచి సాయంత్రం ఐదున్నర ప్రాంతంలో మహాబోధి పాఠశాలకు వచ్చిన మృత దేహంతో పాటు భార్య విమాలా గద్దర్ కుమారుదు సూరీడు కూతురు వెన్నెల ఉన్నారు.

తండోప తండాలుగా వచ్చిన అభిమానులు స్థానిక ప్రజానికాన్ని అదుపు చేయడం పోలీసులకు ఒకానొక సందర్భంలో కష్టతరంగా మారింది. ముందు జాగ్రత్త చర్యగా కుటుంబ సభ్యులు, మీడియా, రాజకీయ ప్రముఖులను మాత్రమే ఖనన ప్రదేశంలోకి అనుమతించారు. గద్దర్ పార్థీవ దేహాన్ని చూసేందుకు చెట్లు చేమలు ఇళ్ళపై ఎక్కి తమ అభిమాన పోరాట యోధుడిని చూడడానికి అష్టకష్టాలు పడ్డారు. కొన్ని సందర్భాలులో ప్రహారీ గోడలు దూకి లోపలికి ప్రవేశించారు. హిందూ బుద్ధయిజం ఆచార సాంప్రదాయాలు ప్రకారం కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేశారు. గద్దర్ పార్ధీవ దేహానికి పూజలు అనంతరం అంత్యక్రియలు స్థలం వద్దకు తీసుకుని రావడానికి కష్ట పడాల్సి వచ్చింది. వేలాదిగా ఉన్న అభిమానులు ఆఖరి చూపు కోసం మరింత సమయం పార్థీవ దేహాన్ని ఉంచాలని పట్టు పట్టారు. కార్యక్రమం నిర్వాహకులు పోలీసులు సర్ది చెప్పడంతో వారు శాంతించారు.

అంత్యక్రియలు ఆసాంతం అధికార పార్టీ ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్యేలు క్రాంతి, రసమయి బాలకిషన్, టిపిసిసి అధ్యక్షుడు రేవంద్‌రెడ్డి, సీఎల్పీ నేత బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే సీతక్క, టిపిసిసి ప్రతినిధులు మల్లు రవి, సంపత్ కుమార్, మదుయాష్కీ గౌడ్, అద్దంకి దయాకర్, మంద క్రిష్ణ మాదిగలతో పాటుగా కవులు కళాకారులు నారాయణ మూర్తి, విమలక్క, మా భూమి నర్సింగ్‌రావు, గాదె ఇన్నయ్య,పాశం యాదిగిరి, జనశక్తి రాజన్నలు ఉన్నారు. డిసిసి అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అంత్యక్రియలు ఏర్పాట్లును దగ్గర ఉండి చూసుకున్నారు. అంతకు ముందు స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాఠశాలలో జరిగిన ఏర్పాట్లును పర్యవేక్షించడం జరిగింది.

**జనసంద్రమైన అల్వాల్, స్వల్ప తోపులాట**

అంతిమ యాత్ర అల్వాల్‌కు చేరుకుంటుందనే వార్తతో వేలాదిగా అభిమానులు ప్రజలు రోడ్లు పైకి వచ్చారు. జన ప్రవాహాన్ని చూసిన పోలీసులు బారికేడ్లుతో ట్రాఫిక్‌ను నియంత్రించాల్సి వచ్చింది. అంచనాలకు మించి కవులు, కళాకారులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, ఉద్యమ నేతలు ప్రజలు అంత్యక్రియలు వేదికైనా మహాబోధి పాఠశాల వైపు కదిలారు.

మద్యాహ్నం నుంచే వివిధ జిల్లాలు నుంచి ప్రజలు అభిమాన నాయకుడి దర్శనం కోసం రావడం కనిపించింది. నృత్య కళాకారులు గద్దర్ చిత్రపటాలుతో ఆట పాటలుతో నివాళులర్పించారు. మహాబోధి పాఠశాలకు వెళ్ళే అన్ని మార్గాలను కిలోమీటరు ముందు నుంచే వాహన రాక పోకలను పోలీసులు నియంత్రించాలల్సి వచ్చింది. పార్థీవ దేహం భూదేవినగర్‌కు రాగానే స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. ప్రజలను అభిమానులు నియంత్రించడానికి అదనపు బలగాలను రప్పించారు. డిసిపి స్థాయి పోలీసు అధికారి అంత్యక్రియలను పర్యవేక్షించారు.

## అంతిమ యాత్రలో అపశ్రుతి

≫ మృతి చెందడంతో కళాకారులు ప్రజలు షాక్‌కు గురయ్యారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి ఆయన గద్దర్ పార్థీవ దేహం వద్దే ఉన్నారు. ఎల్బీ స్టేడియం నుంచి అల్వాల్ వరకు సాగిన అంతిమ యాత్ర వాహనంలో ఆయన ఉన్నారు.

గద్దర్ నివాసం భూదేవినగర్ వద్ద ఊపిరి తీసుకోవడం ఆయనకు కష్ట తరంగా మారింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్య శిబిరం వద్ద ప్రాథమిక చికిత్సను అందించారు. వైద్య పరీక్షలు కోసం కొంపల్లిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించే లోపు ఆయన తుది శ్వాస విడిచారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:07/08/23

DAY - SINGAM SERIES Dr No:199
1st Prize Rs.100000/- 136285
2nd Prize Rs.7000/- 38493
3rd Prize Rs.3500/-
02157 07119 11373 31484 42733
65780 66482 70014 81113 89902
4th Prize Rs.200/-
2019 2761 3666 3931 6252 6354 8157
8492 9197 9354
5th Prize Rs.100/-
0701 3532 4670 4703 4917 7612 7720
8072 9822 9946
6th Prize Rs.50/-
0387 2045 4087 4936 6836 7713 9361
0464 2334 4178 5051 6912 7717 9501
0506 2409 4269 5188 7209 7756 9596
0508 2486 4309 5280 7218 7777 9696
0677 2600 4431 5458 7219 7880 9866
0819 2716 4484 5468 7250 7995 9881
0855 2738 4526 5500 7252 8213 9883
1092 2744 4565 5587 7392 8420 9890
1237 2883 4675 5762 7480 8547 9897
1331 2935 4848 5769 7498 8651 9980
1500 2972 4865 6250 7534 8789
1578 3283 4887 6548 7583 8938
1590 3502 4890 6600 7627 9050
1613 3821 4906 6752 7666 9277
1797 4023 4927 6775 7712 9348

DAY - KUIL SERIES Dr No:199
1st Prize Rs.100000/- 698354
2nd Prize Rs.7000/- 41477
3rd Prize Rs.3500/-
02178 10666 17149 38928 50730
58813 64876 68443 70413 80740
4th Prize Rs.200/-
0428 1741 3643 3844 4088 4254 5870
8764 9703 9729
5th Prize Rs.100/-
0306 0899 1840 2315 3545 4368 4500
5043 5768 7685
6th Prize Rs.50/-
0057 1459 3100 4990 6283 7620 9100
0065 1490 3128 5034 6350 7622 9346
0098 1630 3218 5157 6355 7765 9460
0186 1680 3554 5213 6693 7855 9557
0375 1757 3658 5226 6750 7883 9604
0409 1787 3706 5254 6788 8075 9678
0559 1894 3742 5285 6936 8270 9718
0573 2096 3856 5412 7140 8324 9801
0851 2324 4121 5447 7266 8338 9969
0858 2366 4216 5543 7285 8426 9973
0908 2391 4239 5630 7331 8442
1003 2474 4253 5786 7372 8485
1202 2596 4304 5794 7390 8758
1244 2889 4312 5950 7456 8773
1288 2962 4579 6164 7610 9076

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:07/08/23

DAY - ROSA SERIES Dr No:199
1st Prize Rs.100000/- 995842
2nd Prize Rs.7000/- 78500
3rd Prize Rs.3500/-
21299 21348 30554 38066 38855
47147 49183 60426 62435 71735
4th Prize Rs.200/-
1730 3245 6342 6497 7145 7329 7485
7536 9242 9430
5th Prize Rs.100/-
1162 2027 4115 4549 5119 5265 5941
5999 8022 8036
6th Prize Rs.50/-
0046 1412 2702 4467 5739 7659 9293
0210 1561 2880 4473 5787 7687 9617
0213 1606 2939 4556 5832 8224 9620
0221 1611 3077 4755 5867 8237 9641
0364 1635 3399 4815 6094 8521 9700
0373 1754 3462 4929 6278 8564 9790
0376 1796 3492 4930 6338 8597 9818
0553 1872 3548 4947 6913 8804 9823
0712 1908 3909 5002 6983 8811 9836
0734 1950 3958 5050 7247 8816 9864
0898 1980 4039 5382 7359 8907
1170 2324 4168 5383 7452 8993
1258 2573 4235 5537 7502 9151
1338 2594 4359 5604 7533 9207
1409 2628 4439 5646 7540 9267

DAY - DEAR SERIES Dr No:199
1st Prize Rs.100000/- 762676
2nd Prize Rs.7000/- 73080
3rd Prize Rs.3500/-
19554 31818 36022 45189 45265
55905 59062 60992 68404 79606
4th Prize Rs.200/-
0457 0581 2229 2462 4069 4162 6740
6876 7827 9655
5th Prize Rs.100/-
0254 0714 1119 3211 5201 5619 5665
7196 7228 7572
6th Prize Rs.50/-
0070 1851 3351 4182 6131 7509 9195
0151 1869 3408 4194 6247 7624 9230
0433 2047 3410 4359 6444 7678 9252
0506 2144 3411 4386 6447 7699 9273
0741 2164 3546 4504 6453 7810 9486
0847 2218 3575 4630 6478 7813 9550
0998 2272 3599 4701 6590 7892 9619
0999 2567 3610 4745 6760 7935 9761
1097 2669 3611 5156 6786 8566 9763
1192 2770 3630 5203 7046 8751 9938
1305 2846 3657 5331 7160 8755
1331 3082 3773 5540 7266 8971
1388 3132 3864 5630 7370 8999
1684 3206 4004 5830 7390 9098
1840 3332 4066 6015 7448 9105

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:07/08/23

DAY - THANGAM SERIES Dr No:199
1st Prize Rs.100000/- 525631
2nd Prize Rs.7000/- 27941
3rd Prize Rs.3500/-
07376 22664 34730 59037 68801
72824 75846 76355 82194 97763
4th Prize Rs.200/-
1455 2731 2977 6703 8554 8947 9004
9407 9682 9931
5th Prize Rs.100/-
0628 0861 0936 2037 3504 4657 5985
8552 9151 9322
6th Prize Rs.50/-
0134 1118 3260 4830 6493 7372 8827
0173 1282 3290 5026 6677 7454 8913
0201 1345 3636 5233 6699 7534 9038
0289 1531 3722 5357 6760 8032 9133
0297 1684 3725 5420 6782 8051 9177
0298 1854 3731 5553 6813 8064 9181
0299 1870 3765 5561 6840 8251 9206
0354 2202 3774 5579 6986 8283 9531
0583 2619 3986 5591 6997 8369 9737
0631 2674 4085 5752 7036 8471 9847
0678 2697 4091 5759 7091 8482
0733 3032 4475 5926 7098 8578
0779 3065 4678 5951 7177 8590
0790 3076 4707 6049 7218 8741
1031 3236 4713 6093 7250 8825

DAY - VAIRAM SERIES Dr No:58
1st Prize Rs.50000/- 351369
2nd Prize Rs.7000/- 58077
3rd Prize Rs.3500/-
09576 13252 22215 27303 39856
41918 70544 80433 84723 96349
4th Prize Rs.200/-
0151 0425 0777 5071 5208 5513 8559
8804 9020 9870
5th Prize Rs.100/-
0074 2571 3329 4286 4588 5877 6013
7008 8741 9667
6th Prize Rs.50/-
0204 2098 3311 4801 5925 7801 8977
0429 2139 3384 4962 5970 7990 9013
0731 2331 3472 5019 6088 8037 9437
1064 2427 3567 5116 6390 8047 9460
1249 2476 3721 5136 6456 8131 9505
1250 2508 3781 5142 6703 8360 9568
1270 2676 3815 5143 6906 8526 9630
1277 2679 4043 5250 7057 8686 9709
1338 2726 4133 5338 7324 8694 9914
1357 2753 4160 5378 7421 8739 9955
1811 2774 4166 5393 7509 8763
1837 2860 4272 5655 7545 8822
1956 3219 4449 5805 7636 8835
2000 3258 4626 5878 7647 8879
2036 3304 4648 5896 7741 8894

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:07/08/23

DAY - NALLANERAM SERIES Dr No:199
1st Prize Rs.50000/- 373525
2nd Prize Rs.7000/- 17313
3rd Prize Rs.3500/-
17531 22629 37237 53248 57562
59343 64389 64973 77580 79443
4th Prize Rs.200/-
1334 1892 3142 5068 6177 6435 6996
7825 8924 8985
5th Prize Rs.100/-
0101 1557 3590 4579 4587 8313 8520
8740 9072 9233
6th Prize Rs.50/-
0041 1520 2469 3120 4904 7643 8734
0105 1622 2485 3295 5508 7662 8891
0119 1825 2666 3395 5537 7848 8938
0285 1922 2707 3503 5574 7851 8976
0453 1949 2734 3585 6344 7892 9052
0658 1972 2775 3627 6371 7998 9210
0663 1991 2799 3818 6417 8062 9414
0733 2073 2847 3982 6484 8084 9552
0774 2160 2848 4036 6584 8105 9815
0817 2192 2850 4058 6689 8110 9972
0851 2215 2924 4228 6918 8124
0940 2235 2984 4229 7062 8401
1195 2325 2988 4657 7135 8434
1227 2347 3033 4659 7295 8492
1337 2396 3041 4844 7344 8654

DAY - MANI SERIES Dr No:58
1st Prize Rs.50000/- 173400
2nd Prize Rs.7000/- 55227
3rd Prize Rs.3500/-
18758 42966 53670 59735 60996
64981 84855 89361 95620 97229
4th Prize Rs.200/-
0147 0211 1365 4024 4596 6141 6460
6959 8226 9744
5th Prize Rs.100/-
0715 1031 1359 2255 3935 6241 6656
7301 7601 9277
6th Prize Rs.50/-
0023 1372 2871 4603 6353 7825 9124
0107 1433 3088 5017 6394 7917 9444
0162 1466 3329 5098 6617 7930 9453
0181 1474 3424 5105 6666 8080 9465
0199 1488 3456 5340 6734 8101 9786
0281 1619 3588 5372 6970 8247 9887
0406 1639 3590 5536 7024 8278 9900
0540 1879 3803 5672 7056 8510 9927
0565 2105 3901 5860 7214 8702 9968
0657 2388 3950 5873 7238 8790 9970
0712 2532 4073 5883 7388 8854
0992 2658 4077 5915 7487 8879
1082 2709 4370 6040 7504 8994
1185 2726 4572 6261 7673 9066
1207 2807 4599 6322 7783 9112

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:07/08/23

DAY - KUMARAN SERIES Dr No:199
1st Prize Rs.50000/- 232200
2nd Prize Rs.7000/- 24909
3rd Prize Rs.3500/-
01035 03179 19861 45757 47567
48133 62431 74779 83325 92436
4th Prize Rs.200/-
0482 1458 1597 3241 3643 4196 4492
4506 4640 9065
5th Prize Rs.100/-
0691 2404 2522 3992 4040 6526 7572
8385 8794 9943
6th Prize Rs.50/-
0072 2077 3359 4854 6091 7886 9170
0390 2082 3375 4888 6201 8121 9273
0470 2263 3396 4961 6211 8126 9314
0959 2381 3502 5137 6215 8178 9336
1012 2478 3559 5245 6392 8222 9446
1054 2490 3815 5270 6488 8383 9492
1236 2535 3832 5271 6563 8419 9494
1297 2541 3923 5314 6687 8484 9756
1452 2693 4047 5353 6728 8486 9812
1533 3035 4070 5437 7049 8497 9849
1609 3057 4293 5509 7085 8506
1631 3087 4395 5845 7146 8520
1797 3208 4450 5861 7289 8966
1893 3265 4466 5935 7683 9055
1910 3347 4688 5981 7697 9121

DAY - VISHNU SERIES Dr No:199
1st Prize Rs.50000/- 153818
2nd Prize Rs.7000/- 42605
3rd Prize Rs.3500/-
17271 18368 21555 23672 37173
41876 50115 62298 84017 95608
4th Prize Rs.200/-
0976 1467 3064 3960 4224 5679 6723
7580 8359 8634
5th Prize Rs.100/-
0135 1589 2079 3003 3599 5549 7729
8323 8518 9967
6th Prize Rs.50/-
0028 1664 3161 4402 5838 7347 9238
0054 1670 3251 5046 5932 7404 9336
0370 1708 3347 5070 5941 7447 9423
0522 1749 3405 5079 5986 7514 9452
0622 1771 3634 5092 6168 7542 9593
0695 1807 3638 5123 6396 7920 9750
0725 1856 3677 5244 6488 8054 9763
0840 2016 3773 5289 6571 8132 9766
1022 2179 3825 5300 6595 8154 9918
1090 2308 3842 5361 6665 8183 9937
1105 2309 3889 5591 6703 8217
1167 2691 3926 5597 6735 8251
1315 2806 3945 5686 6918 8406
1500 2990 3950 5718 7053 8800
1560 3042 4184 5725 7319 9052

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:07/08/23

DAY - SWARNALAXMI SERIES Dr No:199
1st Prize Rs.50000/- 952205
2nd Prize Rs.7000/- 63407
3rd Prize Rs.3500/-
17445 28521 39113 41631 52720
63802 74448 85319 85935 96321
4th Prize Rs.200/-
0122 0256 1531 2277 2682 3000 4798
6286 8388 9815
5th Prize Rs.100/-
0379 1171 1978 2345 2372 2443 2680
4930 6739 8202
6th Prize Rs.50/-
0132 1228 2636 3752 5081 7242 8934
0217 1305 2638 4005 5087 7600 8945
0254 1339 2673 4042 5149 7634 8997
0447 1436 2725 4065 5381 7710 9019
0458 1756 2837 4077 5448 7883 9393
0581 1793 2853 4109 5563 7946 9442
0638 1829 2866 4152 5703 7986 9598
0713 1838 3202 4277 5769 8039 9772
0830 1947 3271 4301 6061 8057 9874
0834 2084 3480 4662 6250 8078 9933
0867 2086 3509 4687 6638 8167
1002 2157 3566 4746 6712 8187
1019 2175 3589 4792 6782 8308
1034 2271 3621 4825 6944 8549
1065 2624 3703 4851 6975 8791

DAY - LION SERIES Dr No:58
1st Prize Rs.50000/- 527853
2nd Prize Rs.7000/- 73367
3rd Prize Rs.3500/-
16263 27306 38801 49514 51644
62606 73959 84353 95267 95741
4th Prize Rs.200/-
1003 2874 3757 4035 4287 6046 6318
6749 8404 9482
5th Prize Rs.100/-
1354 2060 2467 3185 4914 6213 6314
6380 8540 9205
6th Prize Rs.50/-
0086 1467 2763 4968 6667 8246 9373
0180 1574 2878 4979 6720 8253 9605
0189 1598 3048 5011 6775 8330 9632
0215 1650 3140 5012 6829 8372 9728
0386 1700 3172 5057 6982 8391 9729
0559 1766 3748 5124 7224 8481 9766
0721 1774 4018 5228 7263 8520 9791
0860 1800 4086 5656 7298 8671 9883
0908 1815 4102 5709 7478 8867 9914
0946 1914 4143 6013 7747 8877 9976
1180 1916 4234 6290 7883 8897
1211 2278 4253 6341 8032 9029
1220 2286 4673 6369 8114 9066
1251 2346 4743 6376 8144 9187
1367 2472 4903 6492 8169 9286

## శ్రీశైలం ఇంకా సగం ఖాళీ..

≫ ఔట్‌ఫ్లో వుంది. భద్రాచలం వద్ద గోదావరి నది నుంచి 185397 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్ళుతున్నది. శ్రీరామసాగర్ 90.300 టిఎంసిలకు గాను 85.21 టిఎంసిల నీరు నిల్వవుంది. 5360 క్యూసెక్కుల నీరు ఎస్సారెస్పీలోకి వస్తున్నది. కడెంలో 5.30 టిఎంసిల నీరు వుంది. ఇక్కడ నీటి నిలుపుకొనే సామర్థ్యం 7.6టిఎంసిలు మాత్రమే. శ్రీపాద ఎల్లంపల్లిలో 20.175 టిఎంసిలు నిలుపుకొనే సామర్థ్యం వుండగా 19.26 టిఎంసిల నీరు ఉంది. లక్ష్మీబ్యారేజ్ నుంచి 2,05,980 క్యూసెక్‌ల నీరు గోదావరిలోకి వదిలారు. సమ్మక్క సాగర్ నుంచి 2,25,000 కూసెక్కుల నీరు 225000 టిఎంసిలు, సీతమ్మసాగర్ నుంచి 1,85,991 కిందికి వదిలారు. సీతమ్మసాగర్‌లో 36.570 ఫీట్‌ల నీరు గరిష్టంగా వుండాల్సి వఉండా 49.50 ఫీట్లు నీరు వచ్చి చేరింది.

# ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లుకు 'పెద్దల' ఆమోదం

≫ జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదాను హరించడమేనని ఆయన అన్నారు. ఢిల్లీసేవల బిల్లు సుప్రీంకోర్టు తీర్పును ఎంతమాత్రం ఉల్లంఘించలేదని, ఢిల్లీలోఎన్నికైన ప్రభుత్వమే బాస్‌గా వ్యవహరిస్తుందన్నారు. ఈ బిల్లు అదే అధికారాలను ఢిల్లీ ప్రభుత్వానికి కూడా కల్పిస్తుందని, కాంగ్రెస్ హయాంలో ఉన్న అధికారాలే ఈబిల్లులో ఉన్నాయన్నారు. ఇపుడు కాంగ్రెస్ ఈ బిల్లును వ్యతిరేకిస్తూ ఆమ్ ఆద్మీపార్టీని ప్రసన్నంచేసు కుంటున్నదన్నారు. ఇపుడు వారు ఆప్ తొడపై కూర్చుంటున్నారని ఎద్దేవాచేసారు. బిల్లు ఆమోదం పొందిన తర్వాత ఢిల్లీ ముఖ్యమంత్రికేజ్రీవాల్ మాట్లాడుతూ ఏడెనిమిదేళ్లుగా తాము చేసిన మంచిపనులవల్లనే ఇపుడు నిలదొక్కుకోగలిగామన్నారు. గుజరాత్‌లో 30 ఏళ్లపాటున్నా వారేమీ చేయలేకపోయారని, మణిపూర్‌లో కూడా ఉన్నారని, ఇపుడు మణిపూర్‌ను మండిస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతంకేంద్రం జారీచేసిన ఆర్డినెన్స్ స్థానంలోనే ఈ సర్వీసెస్ బిల్లు చట్టరూపంలోకి వస్తుంది. దీనితో ఢిల్లీ ప్రభుత్వంలోని అధికారులను నియంత్రించే అధికారాలు కేంద్రానికి వస్తాయి. లోక్‌సభలో మూజువాణి ఓటుతో ముందురోజే ఆమోదం పొందింది. రాజ్యసభలో మెజార్టీ మార్కులేకపోయినా బిల్లును ఆమోదింపచేసుకోగలిగింది.

## ఎపిలో 73 ఇంజనీరింగ్ కళాశాలలకు అనుమతులు నో

**విజయవాడ.ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వం 73 ఇంజనీరింగ్ కళాశాలలకు కౌన్సిలింగ్ జాబితా నుంచి తొలిగించింది.ఈ కళాశాలల్లో రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ అనుమతించింది.విశ్వవిద్యా లయాలకు అనుబంధ గుర్తింపు, ఇతరత్ర సేవల కింద చెల్లించాల్సిన ఫీజుల బకాయిలను ఆయా కళాశాలలు చెల్లించలేదనే కారణంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. రాష్ట్రంలో ఏఐసీటీఈ( అఖిలభారత సాంకేతిక విద్యామండలి) 252 కళాశాలలకు అనుమతిచ్చింది.అయితే ఆయా విశ్వవిద్యాలయాల నుంచి లభించిన సమాచారం.అభ్యంతర కారణాలతో 179 ఇంజనీరింగ్ కళాశాలలకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది.ఇదే సందర్భంలో ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో బిటెక్,బీఆర్క్,మెరైన్ ఇంజనీరింగ్ కోర్సుల ఫీజులు నిర్ణయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2023-24 సంవత్సరానికి కనీస ఫీజు రూ.43వేలు, గరిష్టం రూ.77వేలుగా నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా 220 ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజులు నిర్ణయించగా 92 కళాశాలల్లో కనిష్ట ఫీజు రూ.43వేలుగా ఉంది. వైకాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చాక గత నాలుగేళ్ళుగా కనీసఫీజురూ.35వేల ఉండేది. హైకోర్టుఆదేశాలతో రూ.8 వేలు పెరిగింది. ఫీజుల పెంపు విషయంలో ప్రభుత్వంకక్షపూరితంగా వ్యవహరించినట్లు ఆరోపణలున్నాయి.చిత్తూరుజిల్లాకు చెందిన ఇంజినీరింగ్ కళావాలకు గతేడాది రూ.60వేలుపైగా ఫీజుండగా, ఈ ఏడాది రూ.43వేలుకు కుదించింది. ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో 35%ఉన్న కన్వీనర్ కోటా సీట్లుకు ఫీజులు నిర్ణయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

# వనమాకు ఊరట

≫ వివరాలతో వాస్తవాలను దాని ఎన్నికల అఫిడవిట్ సమర్పించినందుకు శిక్షగా ఆయనకు రూ.5లక్షల జరిమానా విధించింది. జలగం వెంకట్రావు 2018 డిసెంబర్ 12 నుంచి కొత్తగూడెం ఎమ్మెల్యేగా కొనసాగుతారని ప్రకటించింది. ఎన్నికల ఫలితాల్లో రెండో స్థానంలో ఉన్న జలగం వెంకటరావును ఎమ్మెల్యేగా ప్రకటిస్తూ 2018 డిసెంబర్ 12 నుంచి ఆయన్ను ఎమ్మెల్యేగా పరిగణించాలంటూ తీర్పు వెలువరించింది. తీర్పు కాపీని జూలై 26న అసెంబ్లీ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి జలగం వెంకట్రావు అందజేశారు. అయితే తీర్పుపై స్టే కోరుతూ వనమా తొలుత హైకోర్టునే ఆశ్రయించారు. హైకోర్టు స్టే ఇచ్చేందుకు నిరాకరించడంతో... ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

సోమవారం జరిగిన విచారణలో వనమా వెంకటేశ్వరరావు తరఫున వాదనలు వినిపిస్తూ మణిపూర్ ఉదంతాన్ని న్యాయవాది ఉదహరించారు. ఆ రాష్ట్రంలో ఇలాటే ఒక ఎమ్మెల్యే అనర్హత వేటుకు గురైన సందర్భంలో రెండో స్థానంలో ఉన్న అభ్యర్థికి పదవి వర్తిస్తుందని తొలుత చెప్పారని, కానీ ఇప్పటికే అతను పార్టీ మారిన నేపథ్యంలో రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ అమల్లోకి వస్తుందని భావించి ఆ తీర్పును మార్చారని గుర్తు చేశారు. వనమా విషయంలో ఇదే జరిగిందని న్యాయవాది కోర్టుకు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి వనమా వెంకటేశ్వరరావు గెలిచారని, కానీ ఇప్పుడు ఆయన భారత రాష్ట్ర సమితి(బిఆర్‌ఎస్)లో ఉన్నారని తెలిపారు. హైకోర్టు తీర్పు ద్వారా జలగం వెంకటేశ్వరరావుకు ఎమ్మెల్యే పదవి ఇచ్చినప్పటికీ... ఆయన కూడా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నారని, ఈ పరిస్థితుల్లో రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రస్తావన ఉంటుందని న్యాయవాది తెలిపారు. స్వల్ప వాదనల అనంతరం ధర్మాసనం ప్రతివాదులకు నోటీసులు జారీ చేసి 2 వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణ 4 వారాలకు వాయిదా వేసింది. అప్పటి వరకు హైకోర్టు తీర్పుపై స్టే' అమల్లో ఉంటుందని వెల్లడించింది. హైకోర్టు తీర్పు ద్వారా అనర్హత వేటుకు గురైన వనమా వెంకటేశ్వరరావు సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు హాజరవడానికి ఆస్కారం ఏర్పడింది.

ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన గెలిచిన వనమా వెంకటేశ్వరరావు(అనంతరం కాలంలో ఆయన బిఆర్‌ఎస్‌లో చేరారు) ఎన్నికను రద్దు చేయాలని కోరుతూ టిఆర్‌ఎస్ తరఫున పోటీ చేసిన జలగం వెంకట్రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం... వనమా ఎన్నిక చెల్లదంటూ తీర్పు చెప్పింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు.




రాహుల్ లోక్‌సభలో అడుగుపెట్టడంతో సోమవారం న్యూఢిల్లీలో మిఠాయి పంచుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు

# రాహుల్ మళ్లీ సభలోకి

≫ ప్రభహుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాయి. మంగళవారం నుంచి చర్చ జరగనుంది. ఒక్కరోజుముందే రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది. ఈ క్రమంలో అవిశ్వాస చర్చను కాంగ్రెస్‌నుంచి తొలుత రాహుల్ గాంధీయే ప్రారంభిచే అవకాశం ఉంది. మరోవైపు ఇతర విపక్ష పార్టీలు కూడా కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు సిద్ధం అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వంపై అస్సాంకు చెందిన కాంగ్రెస్ ఎంపి గౌరవ్‌గగోయ్ అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. పరనిశీలించిన స్పీకర్ ఈనెల 8నుంచి మూడురోజులపాటు చర్చ చేపట్టేందుకు సమయం కేటాయించారు. ఈ క్రమంలోనే చర్చను కాంగ్రెస్ తరపునరాహుల్ గాంధీ మెదలుపెడతారని కాంగ్రెస్ శ్రేణులే చెపుతున్నారు. అటు అధికారపక్షం కూడా ధీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధం అయింది. పదవ తేదీ ప్రధానిమోడీ ఇందుకు సంబంధించి సమాధానం ఇస్తారు. మోడీ ఇంటిపేరుపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన క్రిమినల్‌పరువునష్టంకేసులో రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష పడటం ఆయన సూరత్‌జిల్లా, హైకోర్టుల్లోకోర్టు, అప్పీలుచేసినా తిరస్కరణకు గురికావడంచివరకు సుప్రీంకోర్టులో ఆయనకు ఊరటలభించడం తెలిసిందే. ఆయనకు కాంగ్రెస్‌తోపాటు ఇతర పార్టీల ఎంపిలు స్వాగతం పలికారు. అవిశ్వాస తీర్మానానికి ఒకరోజుముందే రాహుల్ లోక్‌సభలోకి రావడం పట్ల కాంగ్రెస్‌కశ్రేణులు హర్షాతిరేకంతో ఆయనకు ఎదురు వెళ్లి స్వాగతం పలికారు. లోక్‌సభ కాంగ్రెస్‌నేత అధిర్‌రంజన్‌చౌదరి, కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంపి మల్లిఖార్జున్‌ఖర్గేతోపాటు ఇతర ఎంపిలందరికీ మిఠాయిలు పంచారు.

## వారం - వర్జ్యం

**8-8-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష
సప్తమి ఉ.09-21; అశ్వని ఉ.07-05
వర్జ్యం సా.04-31 ల 06-05
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** ప్రశాంతత కరువవుతుంది. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**మిథునం:** వృథా ఖర్చులుంటాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. సమస్యలు తీరుతాయి.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. విద్యార్థులకు అధిక శ్రమ.

**తుల:** క్రయ-విక్రయాలు సామాన్యం. విద్యార్థులకు శుభ యోగం.

**వృశ్చికం:** స్త్రీల వల్ల సమస్యలుంటాయి. వృథా ఖర్చులు అధికంగా ఉంటాయి.

**ధనుస్సు:** ఆందోళన చెందుతారు. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. క్రయ-విక్రయాలు యథాతథం.

**కుంభం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి అవుతాయి. శ్రమ అధికం.

**మీనం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థికంగా ఆశించిన ఫలితాలుంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## జాబిల్లికి చేరువలోకి..

≫ ఇదిలావుంటే చంద్రుని కక్ష్యలో ప్రవేశించిన అనంతరం చంద్రయాన్-3 అప్పుడే తన పనితనం మొదలుపెట్టింది. చంద్రుని ఫొటోలను తీసి పంపించడంలో చంద్రయాన్-3లోని కెమెరాలు విజయం సాధించాయి. వీటిని ఒక వీడియో రూపంలో ఇస్రో విడుదల చేసింది. 45 సెకన్ల ఈ వీడియోలో చంద్రునిపై ఉన్న బిలాలు కనిపిస్తున్నాయి. చంద్రయాన్-2లాగే చంద్రయాన్-3 కూడా చంద్రుని చుట్టూ తిరుగుతూనే విభిన్న ప్రదేశాల్లో ఫొటోలు తీసి భూకేంద్రాలకు పంపించడం మొదలైంది. ఈ సారి ఈ ఫొటోలు చాలా స్పష్టంగా ఉండటం విశేషం. శాస్త్రవేత్తలు జాబిలి రంగులను, అక్కడున్న ఎత్తుపల్లాలను కూడా స్పష్టంగా గుర్తించి ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ఉంచుతున్నారు.

## ఇక రాజధానికి కొత్త రూపు

≫ వస్తాయన్నారు. మూసి నదిపై 14 బ్రిడ్జిలకు త్వరలోనే శంకుస్థాపన చేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం శాఖల పరిధిలోని అంశాలను పూర్తిచేయాలన్నారు. 14 బ్రిడ్జిలకు సంబంధించి త్వరలోనే టెండర్లు పూర్తిచేయాలన్నారు. ఔటరన రింగ్‌రోడ్డును ఒకవైపు నుంచి మరోవైపు కలుపుతూ సిటీ మద్య నుంచి 4,6 లేన్ల ఎక్స్‌ప్రెస్ వే ప్రణాళిక ఉందన్నారు. జిహెచ్‌ఎంసి పరిధిలో పబ్స్, హుక్కా సెంటర్లు, పాఠశాలలు, ఫాంహౌజ్‌ల చుట్టూ పోలీసుల నిఘా పెంచాలన్నారు. గంజాయి విక్రయంపై ఉక్కుపాదం మోపాలన్నారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మాదకద్రవ్యాల అలవాట్లు తీవ్రమైన నేరాలకు కారణం అవుతాయన్నారు. మల్టీ లెవల్ పార్కింగ్ ప్రణాళిక చేయాలన్నారు. అందుకోసం జిహెచ్‌ఎంసి పరిధిలో ప్రభుత్వ ఖాళీ స్థలలతో పాటు ప్రైవేటు స్థలాలను గుర్తించాలన్నారు. నాన్‌మోటరైజ్డ్ ట్రాన్స్‌పోర్టును ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరం ఉన్న చోట స్కైవాక్‌ల నిర్మాణం జరగాలన్నారు. గుగుల్ స్ట్రీట్ వ్యూ సమన్వయంతో జిహెచ్‌ఎంసి యాప్ డెవలప్ చేయాలని, యాప్‌లో అన్ని వివరాలు అందుబాటులోకి తేవాలన్నారు. నగరంలో మున్సిపల్ కార్యాలయాల పరిధిలో ఎలక్ట్రిక్ చార్జింగ్ స్టేషన్స్‌లను ఏర్పాటు చేయాలని, ఉద్యోగులు, సిబ్బందికి ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సాహించాలన్నారు. రహదారులపై యూటర్న్‌ల ఏర్పాటు అంశంలో ట్రాఫిక్ పోలీసులు ముందుకు జిహెచ్‌ఎంసికి సమాచారం అందించాలన్నారు. డబుల్ బెడ్ రూం లబ్దిదారులకు పంపిణీ సర్వే పూర్తిచేయాలని, ఆగస్టు 15వ తేది వరకు డబుల్ బెడ్ రూం పంపిణీ ప్రారంభం అవుతాయన్నారు. సర్వే సత్వరమే పూర్తిచేయాలన్నారు.

## గద్దర్ మృతితో పీడిత ప్రజానీకానికి ఆవేదన

### విమలారావుకు సంతాప లేఖ పంపిన కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** గద్దర్ మరణం పీడిత ప్రజానీకానికి ఆవేద మిగిల్చిందని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ గద్దర్ కుటుంబానికి సంతాపం తెలిపారు. సోనియా గాంధీ ఈ మేరకు గద్దర్ జీవిత సహచరి విమలారావుకు సంతాపలేఖను పంపుతూ సాయుధ విప్లవం విరమించుకొని ప్రజాస్వామిక పార్లమెంటు పంథాలో ఆయన నిరంతరం అణగారివర్గాల కోసం పోరాటం చేశారి కీర్తించారు. పాటలు,నాటికలు ,బుర్రకథలు,ఒగ్గుకథల ద్వారా పీడిత ప్రజలను ఆయన చైతన్యపరిచారని సోనియా తెలిపారు. ఆయన మరణం తీరని లోటలని అమె అన్నారు. కుటుంబంకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

**దళిత శిఖరం నేలకు ఒరిగారు: మల్లు రవి**

దళిత శిఖరం గద్దర్ నేలకు ఒరిగారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో రెండున్నర గంటలు అసెంబ్లీలో ప్రసంగించినా గద్దర్‌కు నివాళులు అర్పించలేదని ఆరోపించారు. ఎల్‌బిస్టేడియంలో ఆయన పార్థివదేహం ఉంటే కనీసం ఆయన సందర్శించ లేదని ఆవేదన చెందారు. దళిత ఉద్యమనాయకుడికి కవి, రచయిత, వాగ్గేయ కారుడు తెలంగాణ జనం మెచ్చిన ఉద్యమ శిఖరంకు కెసిఆర్ ఇచ్చే గౌరవం ఇదేనా తెలంగాణ ప్రజలు గమనించాలని ఆయన కోరారు. అశేష జనదారులు అనేక అశృధారలు గద్దరన్న సంపాదించుకున్న ఆస్తి. ధన్యజీవి నిన్ను మరువదు ఈ గడ్డ అంటూ టిపిసిసి రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు.

## గద్దర్ భౌతికకాయానికి ఆర్టీసి ఎండి నివాళి

### లెజెండ్ కవిగా ట్వీట్ చేసిన సజ్జనార్



**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ప్రజా గాయకుడు గద్దర్ భౌతికకాయానికి సోమవారం ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ నివాళులు అర్పించారు. ఎల్‌బి స్టేడియంలో గద్దర్ బౌతికకాయాన్ని సందర్శించిన సజ్జన్నార్ నివాళులు అర్పించడంతోపాటు ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. గద్దర్ ఒక వ్యక్తి కాదని ఒక లెజెండ్‌గా ఆయన అభివర్ణించారు. గద్దర్‌తో తనకున్న అనుబంధాన్ని సజ్జన్నార్ గుర్తు చేసుకున్నారు. నెల రోజుల క్రితం తనను కలిసిన సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగుల కష్టాల గురించి ఒక పాట రాసీ సంస్థకు అంకితం ఇస్తానని చెప్పారని సజ్జన్నార్ అన్నారు. ఇంతలోనే గద్దర్ మరణించడం తనను తీవ్రంగా కలచి వేసిందని ఆయన తెలిపారు. గతంలో కూ డా అనేకసార్లు తామిద్దరం కలిశామని, ఈ సందర్భంగా అనేక విష యాలను చర్చించుకున్నామని సజ్జన్నార్ తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో గద్దర్ పాత్ర మ రువలేనిదని ఆయన కొనియాడారు. ప్రజా యుద్ధ నౌక గా ప్రజల హృదయాలలో గద్దర్ శాశ్వతంగా నిలిచిపోతారని ఆయన పేర్కొన్నారు. గద్దర్ మృతికి ఆర్టీసీ కుటుంబం అంతా నివాళులు అర్పిస్తుందని ఆయన వెల్లడించారు.

## మణిపూర్‌పై మాజీ మహిళా జడ్జితో కమిటీ

### సుప్రీంకోర్టు నిర్ణయం

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** మణిపూర్‌లో హింసాత్మక ఘటనలకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. బాధితులకు సహాయ, పునరావాస పర్యవేక్షణకు ముగ్గురు హూకోర్టు మహిళా మాజీ న్యాయమూర్తులతో కూడిన కమిటీని నియమించింది. జమ్మూ కాశ్మీర్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గీతా మిత్తల్ నేతృత్వంలోని ఈ కమిటీలో జస్టిస్ షాలీని పి జోషి, జస్టిస్ ఆశా మేనన్‌లు ఉంటారని పేర్కొంది. రాష్ట్రంలోని



చట్టబద్ధపాలనపై విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్ధీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. మణిపుర్ హింసకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై భారత సర్వోన్నత న్యాయస్థానం సోమవారం మరోసారి విచారణ చేపట్టింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరఫున అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార మెహతా హాజరై గతవారం సుప్రీం ధర్మాసనం కోరిన నివేదికలను అందించారు. ఈ క్రమంలో సుప్రీం ఆదేశాల మేరకు ఆ రాష్ట్ర డిజిపి రాజీవ్‌సింగ్ కూడా ధర్మాసనం ముందు హాజరయ్యారు. రాష్ట్రంలో హింస, వాటి నివారణకు ఇప్పటివరకు అధికార యంత్రాంగం తీసుకున్న చర్యలను సుప్రీంకు వివరించనున్నారు. హింసాత్మక ఘటన దర్యాప్తుకు జిల్లా ఎస్పీల నేతృత్వంలో ఎస్‌ఐటిలను ఏర్పాటు చేసేందుకు సిద్ధమని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే సిబిఐ దర్యాప్తు బృందంలో ఐదు రాష్ట్రాలనుంచి డిఎస్‌పి ర్యాంక్ అధికారులు ఐదుగురు ఉంటారని, సిబిఐ దర్యాప్తును మాజీ ఐపిఎస్ అధికారి దత్తాత్రేయయ పద్సల్గికర్ పర్యవేక్షిస్తారని సుప్రీం వెల్లడించింది. సిబిఐకి బదలీకాని కేసులన్నింటిసీ 42 సిట్‌లు విచారణచేస్తాయి. ఈ సిట్‌లను మణిపూర్‌రాష్ట్రంనుంచి కాకుండా ఇతర రాష్ట్రాలనుంచి డిఐసి ర్యాంక్ అధికారులు నాయకత్వం వహిస్తారు. దర్యాప్తు సక్రమంగా సాగుతున్నదో లేదో ఒక్కో అధికారి ఆరు సిట్‌లను చూసుకుంటారని తెలిపింది. మణిపూర్ డిజిపి రాజీవ్‌సింగ్ వ్యక్తిగతంగా చీఫ్‌జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు హాజరయ్యారు. ఎఫ్‌ఐఆర్‌ల వ్యవహారం తప్పుల తడకగా ఉందని అగ్రహం వ్యక్తంచేసిన ధర్మాసనం ఆయన్ను వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించింది. ఇక మణిపూర్ హింసపై దర్యాప్తునకు ఆరుజిల్లాలవారీగా ప్రత్యేక దర్యాప్తు బమ్మృందాలను ఏర్పాటుచేసినట్లు కేంద్రం సుప్రీంకోర్టుకు నివేదించింది. బయటినుంచి కాకుండా సిట్‌లను జిల్లాస్థాయిల్లో ఏర్పాటుచేయించి దర్యాప్తునకు అనుమతించాలని అటార్నీజనరల్ ఆర్ వెంకటరమణి, సొలిసిటర్‌జనరల్ తుషార్ మెహతా బెంచ్‌కు తెలిపారు. అయితే సుప్రీం మాత్రం తమ ప్రతిపాదనలకే ప్రాధాన్యతనిచ్చింది.

### సిఎం కెసిఆర్ సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరిన

## సోలాపూర్ గ్రామ సర్పంచ్‌లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 7:** తెలంగాణ భవన్‌లో బిఆర్‌ఎస్ పార్టీ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సమక్షంలో మహారాష్ట్రలోని సోలాపూర్ నియోజకవర్గం పరిధిలోని గ్రామాల సర్పంచ్‌లు గులాబీ గూటికి చేరారు. సర్పంచ్‌లందరికీ కెసిఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి,మహమూద్ అలీ, ఎమ్మెల్సీలు మదుసూదనాచారి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి,ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, తెలంగాణ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సముద్రాల వేణుగోపాలచారి,మహారాష్ట్ర బిఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ వంశీధర్‌రావు,బిఆర్‌ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, సోలాపూర్ ముఖ్యనాయకులు నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

### అశేష అభిమానుల అశ్రుధారల మధ్య

# ఘనంగా సాగిన గద్దర్ అంతిమయాత్ర

**ఎల్బీ స్టేడియంలో కళాకారుల డప్పుల దరువుతో తుది వీడ్కోలు**

**అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నివాళులు**

**సినీ, రాజకీయ ప్రముఖులతోపాటు భారీగా హాజరైన అభిమానులు**





**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభావార్త:** అమ్మా.. తెలంగాణమా అంటూ ఆకలికేకల గానాలతో అణువనువునూ తట్టిలేపిన ఆ ధిక్కార స్వరం ఇక సెలవు తీసుకుంది. తెలంగాణ గోసకు పతాకమై నిలుస్తూ.. జనం గుండెలను రగిలించిన ఆ గానం.. తిరిగిరాని లోకాలకు వెళ్లిపోంది. తన కలంతో.. గళంతో .. ఆటతో.. పాటతో మాటలనే పాటలుగా మలిచి ఉగ్రూతలూగించిన ప్రజా యుద్ధనౌక ప్రస్థానం ముగిసిపోయింది. బండెనక బండికట్టి తరలొచ్చిన అభిమాన లోకం.. వాలిపోతున్న పొద్దుకు విప్లవ జోహార్లు అంటూ వీడ్కోలు పలికింది. పాటనే ఆయుధంగా చేసుకుని సమాజంలో దోపిడీ, అసమాన తలపై చివరిదాకా పోరాడి దేశంలోనే అత్యంత ప్రభావవంతమైన విప్లవ గాయకుల్లో అగ్రగణ్యునిగా పేరొందిన అభినవ వాగ్గేయకారుడికి అభిమానలోకం విప్లవ జోహార్లు పలికింది.

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో అభిమానుల సందర్శనార్థం ఉంచిన గద్దర్ భౌతికకాయానికి రాజకీయ ప్రముఖులు, సినీప్రముఖులు, హాజరై నివాళులు అర్పించారు. అనంతరం సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు గద్దర్ పార్థివదేహాన్ని అక్కడి నుంచి వాహనంపైకి ఎక్కించారు. పోలీసులు గౌరవవందనం.. స్లోమార్చ్, డెత్ మార్చులతో అక్కడ నుంచి డప్పు దరువులు జానపద కళాకారుల ఆట పాటలతో యాత్ర ప్రారంభమై.. నాంపల్లిలోని గన్‌పార్కు అమరవీరుల స్తూపం వద్దకు చేరుకుంది. అక్కడ నివాళులు అర్పించిన అనంతరం నారాయణగూడ, లిబర్టీ చౌరస్తా మీదుగా ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి ప్యారడైజ్ చౌరస్తా, జెబిఎస్ మీదుగా అల్వాల్‌లోని గద్దర్ ఇంటికి చేరుకుంది. ఈ సందర్భంగా యాత్ర వెళ్లే పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లించారు.

**అంతిమయాత్రలో పాల్గొన్న వివిధ పార్టీల నేతలు**

ఎల్బీ స్టేడియం నుంచి అల్వాల్‌కు వరకు సాగిన గద్దర్ అంతిమయాత్రలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ, కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే బాల్క సుమన్, బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం, కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్‌రావులతోపాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎల్‌బి స్టేడియంలో గద్దర్‌కు వేలాదిమంది నివాళులు

● కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ సిజె ఎన్వీ రమణసహా తెలుగురాష్ట్రాల మంత్రులు, అఖిలపక్ష నేతల శ్రద్ధాంజలి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 7, ప్రభాతవార్త:** ప్రజాయుద్ధనౌక గద్దర్ అమర్‌హై, జోహార్లు గద్దర్ వంటి నినాదాలు, విప్లవ గీతాల అలాపన, డప్పుల మోత, లంబాడీ గిరిజనులు నృత్యాలు, కోలాటం, కన్నీట సంద్రంగా విషాద నినాదాలతో బషీర్‌బాగ్‌లోని ఎల్‌బి స్టేడియం దద్దరిల్లింది. వందలాది వాహనాల్లో వేలాది మంది వచ్చారు. ప్రజానాయకుడు గద్దర్ భౌతికకాయాన్ని కడసారి చూపు కోసం అభిమానులు, శ్రేయోభిలాషులు, బంధువులు, ఉద్యమ కారులు సోమవారం ఎల్‌బి స్టేడియంలోకి వచ్చారు. వేలాదిమంది సందర్శించి భౌతికకాయంపై పుష్పగుచ్ఛాలు ఉంచి అంజలి ఘటించారు. గద్దర్ భౌతిక కాయంపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, శాసనసభ స్పీకర్ పోచారం శ్రీని వాస్‌రెడ్డి, ఎఐసిసి నేత, తెలంగాణ పిసిసి ఇన్‌చార్జీ మానిక్‌రావుఠాకరే, పిసిసి అధ్యక్షుడు, ఎంపి రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నేత మల్లు భట్టివిక్రమార్క, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డి.శ్రీధర్‌బాబు, సీతక్క, పార్లమెంట్ సభ్యుడు కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు మధు యాష్కి గౌడ్, వి.హనుమంతరావు, మల్లు రవి,మందడి అంజన్‌కుమార్ యాదవ్, అద్దంకి దయాకర్, బెల్లయ్య నాయక్, మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఇంద్రకరణ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాంత్రి కిరణ్, మైనంపల్లి హనుమంత రావు, దానం నాగేంద్ర, రసమయి బాలకిషన్, మాజీ ముఖ్యమంత్రి నాదేండ్ల భాస్కర్‌రావు, ఎపి రాష్ట్ర మంత్రి బోత్స సత్యనారా యణ, ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, టిడిపి నేతలు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు, పరిటాల శ్రీరామ్, జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, అస్కార్ అవార్డు గ్రహీత ఎం.ఎం.కిరవాణి, సినీ నటులు మోహన్‌బాబు, కొణిదల నాగబాబు, మనోజ్, నిహారిక, ఆర్.నారాయణమూర్తి, ఆలీ, ఆర్టీసీ ఎండి సజ్జనార్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, లోక్‌సత్తా పార్టీ వ్యవ స్థాపక అధ్యక్షుడు డా.జయప్రకాష్ నారాయణ, తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, ప్రొఫెసర్ కంచె ఐలయ్య, బిఎస్‌పి అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్, ఎంఆర్‌పిఎస్ అధ్య క్షుడు మంద కృష్ణమాదిగ తదితరులు వేలాదిమంది పాల్గొని గద్దర్ పార్ధివదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన భౌతిక కాయాన్ని ప్రభుత్వం లాంఛనాలతో ఊరేగింపుగా అల్వాల్‌కు తీసుకువెళ్లారు.

**పేదల కోసం జీవితం త్యాగం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లా డుతూ పేద ప్రజల కోసం గద్దర్ తన జీవితాన్ని త్యాగం చేశారని, తన సాహిత్యం, ఆట, పాటల ద్వారా కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా పర్యటించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని, ప్రజల హక్కులు, చట్టాలు, ప్రశ్నించే తత్వం నేర్పించారని ఆయన కొనియాడారు. గద్దర్ మరణం ముఖ్యంగా తెలంగాణలోని పేద ప్రజలకు, కళాకారులకు తీరని లోటని, ఆ లోటుని భర్తీ చేయడం కష్టమన్నారు.

**గద్దర్ మనసు సున్నితం: ఎం.ఎం.కిరవాణి**

సంగీత దర్శకుడు ఎం.ఎం.కిరవాణి మాట్లాడుతూ గద్దర్‌ను చూడటానికి దూకుడుగా కనిపించినప్పటికి ఆయన మనసు సున్నితమైనదన్నారు. తన తల్లిదండ్రుల సమాధి వద్దే తన సమాధి పెట్టాలని చివరిగా గద్దర్ తనతో మాట్లాడిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు. గద్దర్ లేని లోటు ఎన్నటికి తీరలేనిదని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలను భగవంతుని ప్రార్థిస్తున్నానని కిరవాణి తెలిపారు.



గద్దర్ పార్థివదేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**చిరకాల మిత్రుడు: సుప్రీంకోర్టు మాజీ సిజె ఎన్వీ రమణ**

సుప్రీంకోర్టు మాజీ సిజె జస్టిస్ ఎన్.వి.రమణ మాట్లాడుతూ తనకు గద్దర్ చిరకాల మిత్రుడని చెప్పారు. ప్రజల అభ్యున్నతి కోసం గద్దర్ నిరంతరం కృషి చేశారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టారని, తన ఆట పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని, తన జీవితాన్ని త్యాగంచేశారని, ఆయన మరణం తీవ్రదిగ్భ్రాంతిని కలిగించి దన్నారు.

**ప్రజల మనసులో సుస్థిర స్థానం : స్పీకర్ పోచారం**

గద్దర్ తన ఆటపాటలతో ప్రజల మనసులో సుస్థిరస్థానం సంపాదించుకున్నారని రాష్ట్ర శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. ఆయన పాటలు, సాహిత్యం శాశ్వతమన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పాటుపడి పోరాటాలు చేసిన గొప్ప మానవతావాది గద్దర్ అని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కొనియా డారు. గద్దర్‌తో తనకు మూడు దశాబ్ధాలుగా పరిచయం ఉందని, ఆయన మరణం ఎంతో బాధ కలిగించిందని ప్రముఖ హాస్యనటుడు ఆలీ చెప్పారు.

## అధికార లాంఛనాలపై ఎటిఎఫ్ అభ్యంతరం

### అమరులైన పోలీసులకు అవమానమే

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ప్రజాగాయకుడు గద్దర్‌కు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించడంపై యాంటి టెర్రరిజం ఫోరం (ఏటిఎఫ్) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తన పాటలతో అనేక మంది అమాయక యువతను తీవ్రవాదంవైపు మళ్లించిన ఘనత గద్దర్‌కే దక్కుతుందని, ఈ క్రమంలో నక్సలైట్లతో జరిపిన పోరులో వేలాది మంది పోలీసులు అమరులైనారని గద్దర్‌కు అధికార లాంఛనాలతో అంత్య క్రియలు జరిపితే అమరులైన పోలీసులను అగౌరవ పరచడమేనని, వారి ఆత్మలు కలత చెందుతున్నాయని ఏటిఎఫ్ కన్వీనర్ రావినూతల శశిధర్ వివరించారు. పోలీసులతో పాటు ఎంతో మంది సామాన్య పౌరులు కూడా నక్స లైట్ల ఘాతుకాలకు, గద్దర్ తన సాహిత్యం ద్వారా ప్రజాస్వామిక వ్యవస్థకు వ్యతిరేకంగా యువతను సాయుధ పోరాటం చేసేలా ప్రేరేపించారని, వారందరిని దేశ ద్రోహు లుగా మలిచారని ఆయన మండిపడ్డారు. నక్సలైట్లు జాతీయ వాదులపైనా దాడులకు పాల్పడి చట్టాలను ఉల్లంఘించారని, ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరిచారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో గద్దర్‌కు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరపడం సరైంది కాదని, ఈ విషయంలో ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలని ఆయన కోరారు. పోలీసు సంఘాల నాయకులు సైతం మౌనంగా వుండడం సరైంది కాదని, మావోయిస్టుల బావజాలానికి శాల్యూట్ చేయడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోలించాలని ఆయన కోరారు.

## మావోయిస్టు పార్టీ సంతాపం

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ప్రజాగాయకుడు గద్దర్ మృతిపై మావోయిస్టు పార్టీ తీవ్రసంతాపం వ్యక్తం చేసింది. ఈ మేరకు సోమవారం ఆ పార్టీ రాష్ట్ర కమిటీ లేఖ విడుదల చేసింది. నక్సల్బరీ, శ్రీకాకుళం పోరాట ప్రేరణతో తెలంగాణలో భూస్వామ్య వ్యతిరేక పోరాటం చేయడంలో గద్దర్‌ది ప్రత్యేక శైలిగా మావోయి స్టు పార్టీ పేర్కొంది. పాటలు, నాటికలు, బుర్ర కథలు, ఒగ్గు కథల ద్వారా పీడిత ప్రజలను గద్దర్ చైతన్య పరిచారని, జన నాట్య మండలి ఏర్పాటులో గద్దర్ కృషి వుందని ఆ పార్టీ తెలిపింది. మలిదశ తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర మరువలేనిదని, ప్రజాఫ్రంట్ అధ్యక్షుడిగా పనిచేశారని, దోపిడి పాలకులు ఎన్‌కౌంటర్‌లలో బూట కపు ఎన్‌కౌంటర్లలో మరణించిన విప్లవకారుల శవాలను తమ కుటుంబాలకు చేరకుండా చేసిన సందర్భాలలో శవాల స్వాధీనానికి గద్దర్ అనేకసార్లు నాయకత్వం వహిం చారని మావోయిస్టు పార్టీ వెల్లడించింది. నాలుగేళ్లు గద్దర్ అజ్ఞాతంలో వున్నారని, సాంస్కృతిక రంగం అవసరాన్ని పార్టీ గుర్తించి గద్దర్‌ను బయటకు పంపిందని, ఈ క్ర మంలోనే జన నాట్య మండలిని అభివృద్ధి చేసిందని మావోయిస్టు పార్టీ పేర్కొంది. 1997లో గద్దర్‌పై నల్లదండు ముఠా, పోలీసులు కలిపి కాల్పులు జరపగా తీవ్రంగా గాయపడ్డ గద్దర్ ప్రజల ఆశల కారణంగా ప్రాణాలతో బయట పడ్డారని ఆ పార్టీ తెలిపింది.

### ఢిల్లీలో చేనేత డిక్లరేషన్ రౌండ్‌టేబుల్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 7:** చేనేతపై విధించిన జిఎస్టీ పన్నును తొలగించాలని అఃల భారత పద్మశాలి సంఘం చేనేత విభాగం డిమాండ్ చేసింది. సోమవారం ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్‌లో అఖిల భారత పద్మశాలి సంఘం చేనేత విభాగం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం' సందర్భంగా చేనేత డిక్లరేషన్ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. చేనేత ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధించిన ఐదు శాతం జిఎస్టీని ఎత్తి వేయాలని కోరడంతో పాటు చేనేత రంగం ఎదుర్కొంటున్న ఇతర సమస్యలపై వక్తలు చర్చించారు. ఈ కాన్ఫరెన్సుకు కాంగ్రెస్ పార్టీ ఎంపీలు శశి థరూర్, కార్తీ చిదంబరం వివేక్ తన్ఖా, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,బిజూ జనతాదళ్ ఎంపీ అమర్ పట్నాయక్,బిఆర్‌ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావు, సీనియర్ పాత్రికేయులు ఎస్.వెంకట్‌నారాయణ హాజరయ్యారు.

## దేశంలో కరోనా తాజా కేసులు - 54

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 54 కేసులు నమోద య్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49, 96,034కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,542మంది కోలుకోగా 1574 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,918కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రక టించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,262కి చేరగా, 80,21,591మంది వరకు కోలుకున్నారు. 1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,131కి చేరింది.అందులో 68,34,179మంది కోలుకున్నారు. 71,946మంది మర ణించారు.

## స్టాఫ్‌నర్స్ పోస్టుల ప్రాథమిక 'కీ' విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 7:** స్టాఫ్ నర్స్ పోస్టుల భర్తీకి సంబంధించి ఈనెల 2న మూడు సెషన్లలో పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీని సోమవారం మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేసింది. ప్రాథమిక కీపై ఏవైనా అభ్యం తరాలు ఉంటే వెబ్‌సైట్‌లో ఆన్‌లైన విధానంలో నమోదు చేయాలని సూచించింది. 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఈ అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 5,204 స్టాఫ్‌నర్సుల భర్తీకి రాతపరీక్షలు నిర్వహించారు.

## నేడు అకౌంట్స్ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీకి టిఎస్‌పిఎస్‌సి పరీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 7:** మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో ఖాళీగా ఉన్న 78 అకౌంట్స్ ఆఫీసర్ ఉద్యోగాలకు మంగళవారం పరీక్ష జరనున్నది. పరీక్ష నిర్వహణకు సంబంధించి టిఎస్‌పీఎస్సీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహించనున్నారు. జిహెచ్‌ఎంసీ పరిధిలో కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సిబీఆర్‌టీ) పద్దతిలో పరీక్ష జరగనుంది.

# కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి రవాణా

### ఇద్దరు నిందితుల అరెస్ట్ : 34 కిలోలు స్వాధీనం

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 7, ప్రభాతవార్త :** రైల్వే సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, సికిందరాబాద్ షేక్ సలీమా ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రం మీదుగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చీ పోయే రైళ్లల్లో గట్టి నిఘా పెడుతూ రైళ్లలో గంజాయి రవాణా జరుగ కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసు కోవడం జరుగు తుందని తెలిపిన హైదరాబాద్ (నాంపల్లి) రైల్వే పోలీసు స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ఎ.శ్రీనివాస్, ఈ క్రమంలో నిన్న 6వ తేదీ ఆదివారం భువనేశ్వర్ నుండి ముంబయి వెళ్త న్న రైలునంబరు 11020 కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో తమ రైల్వే పోలీసు లింగంపల్లి రైల్వేస్టేషన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానా స్పదం గా ఉన్న ఇద్దరు వ్యక్తులు మహారాష్ట్ర అహ్మద్‌నగర్, శ్రీరాంపూర్ నివాసి రాహుల్-తండ్రి రామేశ్వర్; మహారాష్ట్ర జల్నా జిల్లా, బోరాగౌ గ్రామం నివాసి ఆకాష్ రావుసాహెబ్‌లను తనిఖీ చేయగా వాళ్ల బ్యాగులలో 34 కిలోల గంజాయిని పట్టుకుని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నిందితులిద్దరూ ఆంధ్రప్రదేశ్‌లోని సోంపేట నుండి మహారాష్ట్రలోని పూణేకు గంజాయిని తరలిస్తున్నట్లు, వెంటనే వారిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలిం చినట్లు తెలిపారు. ఈ తనిఖీలో గంజాయిని పట్టుకున్న సిఐబి ఇన్స్‌పెక్టర్ రవిబాబు, సిబ్బంది; ఆర్‌పిఎఫ్ సిబ్బంది; జీఆర్‌పి హెడ్‌కానిస్టేబుల్ నర్సింగ్ రాథోడ్‌లను రైల్వే ఎస్పీ ఎంతగానో అభినందించి రివార్డు ప్రకటించినట్లు ఎస్పీ ఎ.శ్రీనివాస్ తెలిపారు.



గంజాయి పట్టుకొని స్వాధీనం చేసుకున్న రైల్వే పోలీసులు

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
టెండరు నోటీసు
NIT No.21 to 22/PA to EE/NLG/2023-24, తేది: 31.07.2023
పనుల సంఖ్య: 2 పనులు, మొత్తం ఇ.సి.వి: రూ.79.09 లక్షలు, టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ మరియు బిడ్ డాక్యుమెంట్ దాఖలు: 05.08.2023న మ.3.30 గం.ల నుండి 14.08.2023న మ.3.30 గం.ల వరకు. సాంకేతిక బిడ్ ప్రారంభ తేది: 14.08.2023న సా.4.00 గం.లకు. ధర బిడ్ ప్రారంభ తేది: 15.08.2023న సా.5.00 గం.లకు. తేది: 05.08.2023 నుండి 14.08.2023 వరకు టెండర్ డాక్యుమెంట్లు అందుబాటులో ఉండును. వివరాలకు www.tender.telangana.gov.in లో చూడవచ్చు.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్ (ర&భ), జిల్లా కార్యాలయం, నల్లగొండ
DIPR.No.1229-DP/CL/Advt/1/2023-24, తేది: 07.08.2023

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు
టెండర్ నోటీస్ నం.ఇ-ప్రొక్యూర్‌మెంట్ నం.48/2023-24/CE/Civil/TS Transco/D.No.181/23, తేది: 01.08.2023 "SC యొక్క సొసైటీలు మరియు వ్యక్తులు అటువంటి కులాలకు చెందిన వారికి, మాత్రమే పాల్గొనడానికి అర్హత కలిగిన వారికి ప్రత్యేకించబడిన పనుల కొరకు ఆహ్వానం" పని పేరు: హైదరాబాద్ విద్యుత్ సౌధ A & B బ్లాక్‌లు (వార్షిక నిర్వహణ)లో గదుల పునర్నిర్మాణం. పని యొక్క సుమారు అంచనా విలువ: రూ.32,28,712.00, టెండర్ స్పెసిఫికేషన్ నం: 48/2023-24 చీఫ్ ఇంజనీర్ యొక్క/సివిల్/విద్యుత్ సౌధ హైదరాబాద్. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది (ఆన్‌లైన్): 03.08.2023 సా.05.00 గం. తర్వాత. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ముగింపు తేది (ఆన్‌లైన్): 10.08.2023 సా.03.30 గం. వద్ద. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ, సమయం (ఆన్‌లైన్): 10.08.2023 సా.04.00 గం. వరకు. ప్రైస్ బిడ్ తెరుచు తేదీ (ఫైనాన్షియల్ బిడ్ స్టేజ్): 10.08.2023 సా.04.30 గం. తర్వాత. టెండర్ ఆహ్వానించే అధికారి పేరు మరియు చిరునామా: చీఫ్ ఇంజనీర్ / సివిల్, TS ట్రాన్స్‌కో, విద్యుత్ సౌధ, రూమ్.నం.105, 'A' బ్లాక్, ఖైరతాబాద్, హైదరాబాద్, ఫోన్ నం.లు: 040-23396000, Ext Nos.3202, 3354, 3352, 3569. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ @ www.tender.telangana.gov.in పై చూడవచ్చును.
R.O.No.18/23 సం/- చీఫ్ ఇంజనీర్ / సివిల్

వార్త

ఏమి తెలియని అమాయకులకు మౌనమే సగం బలం. అయితే ఈ సూక్ష్మం తెలుసుకున్న వారిని అమాయకులని అనుకోలేము.

- సాధి

# ఆగిన 'ఉద్యమ గళం'

కదిలేదీ.. కదిలించేదీ, పెనునిద్దుర వదిలించేదిగా నాలుగు దశాబ్దాలపాటు తెలుగునాట నినదించిన 'ఉద్యమ గళం' నిలిచిపోయింది. గద్దర్ ఒకమాట కాదు.. కేవలం పాట కాదు.. విప్లవోద్యమబాట. ఆయన గజ్జెకట్టి గళమెత్తితే, గొంగడి కప్పుకొని పదం కదిపితే..అది జనాన్ని రెండు మూడు తరాలపాటు ఉర్రూతలూగించింది, కర్తవ్యోన్ముఖులను చేసింది. పెత్తందారీ వ్యవస్థలోని బూజును దులిపి, తాను చేతపట్టిన ఎర్రకర్రతో సమాజానికి పట్టిన చీడపీడలను వదిలించి ఒక కొత్త వ్యవస్థ నిర్మాణానికి ముందుకు కదిలినవాడాయన. మన చుట్టూ కనిపించే ఎన్నోరకాల సమస్యలను పాటల్లోకి ఎక్కించి, ప్రజల వేదనలను పల్లవులుగా మార్చి, జనం మధ్య నిలబడి ఆ జనం చేత జేజేలందుకున్న ప్రజాగాయకుడు. 1949లో అంటే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రెండేళ్లకు మెదక్ జిల్లా తూప్రాన్‌లో శేషయ్య, లక్ష్మమ్మ దంపతులకు జన్మించిన గుమ్మడి విఠల్‌రావు బ్యాంక్‌లో క్లర్కుగా ఉద్యోగ జీవితం ప్రారంభించినా అక్కడితో ఆగిపోలేదు. ఈ సమాజానికి,ఎన్నో బాధలుపడుతున్న తన చుట్టూ ఉన్న ప్రజా సమూహానికి ఎంతో కొంత సేవ చేయాలని భావించి ఉద్యోగాన్ని వదిలి ఉద్యమబాట పట్టారు. 1982లోఅంటే ఏడేళ్లపాటు బ్యాంక్ ఉద్యోగం సాగించిన అనంతరం రాజీనామా చేసి అప్పటికే ప్రజా చైతన్యానికి కృషి చేస్తున్న జననాట్యమండలిలో చేరి ఆ కళాకారులతో గొంతు కలిపారు. అది మొదలు ఎన్నో దశలు,ఎంతో ప్రస్థానం, ఇక వెనుదిరిగి చూడలేదు. జనచైతన్యమే తన జీవిత లక్ష్యంగా సాగారు. చెమట చుక్కలనే అమృత బిందువులుగా భావించి దుక్కిదున్నే రైతన్నలకు తోడుగా నిలబడ్డారు. వారికి జరుగుతున్న అన్యాయాలపై గళమెత్తారు. 1973 నుంచే పాటలు రాయడం ప్రారంభించినా, అనతి కాలంలోనే ఆయన విప్లవ గీతాలకు ఎనలేని ప్రచారం లభించడంతో అటు శ్రీకాకుళం నుంచి ఇటు చిత్తూరు దాకా, జగిత్యాల, వరంగల్, కరీంనగర్ మీదుగా ఆయన 'పదయాత్ర' నిరాఘాటంగా సాగిపోయింది. విప్లవోద్యమంలో వెన్నుచూపకపోవడమంటే కత్తిమీద సాము చేయడమే. అయినా వెరవకుండా, సామాజికంగా దోపిడీకి గురవుతున్న వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచారు. 'పోదమురో జనసేనతో కలిసి, పోదమురో ఎర్రసేనతో కలిసి' అంటూ గద్దర్ రాసి, పాడిన పాట 1970 దశకంలో యువతను ప్రజా ఉద్యమాలవైపు పరుగులు పెట్టించింది. అసంతృప్తితో విసిగివేసారిన యువతలో కొత్తరక్తం ఎక్కించి వారిని ఆశాజీవులుగా మార్చిన డాక్టర్‌గా అప్పట్లో ఎంతో పేరు సాధించిన గద్దర్ తరువాత తన'పదయాత్ర' వేగం పెంచారు. ఆయన విప్లవగీతాల పట్ల ఆకర్షితులైన కొందరు ఉన్నతాదర్శాలుగల నిర్మాతలు, దర్శకులు తమ సినిమాలలో కూడా ప్రవేశపెట్టి వాటికి మరింత ప్రచారం కల్పించారు. 1979 నాటి మా భూమి సినిమాలో గద్దర్ పాట 'బండెనక బండి కట్టి' మొత్తం ప్రజలందరిని కదిలించింది. అందరు ఆయన వెనుకే నడిచేట్లు చేసింది. ఆ పాటలోని 'బండెనుక బండికట్టి పదహారు బండ్లు కట్టి.. ఏ బండ్లపోతవు కొడుకో నైజాము సర్కరోడ..' చరణాలు అందరినోళ్లలో నర్తించాయి. ప్రజలను చైతన్యవంతులను చేయడానికి చాలా కాలం ఆయన ఒగ్గు,బుర్ర కథ ప్రదర్శనలు కూడా ఇచ్చారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పంజాబ్‌లో జరిగిన 'గదర్ పోరు'ను స్ఫూర్తిగా తీసుకొని తాను కూడా 'గద్దర్'గా వ్యవహారంలోకి వచ్చినప్పటి నుంచి ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమల్లో ఆయన పేరు మార్మోగిపోయింది. ఉత్తరాంధ్రలో అప్పటికే విప్లవగీతాలతో ప్రజాచైతన్యానికి కృషి చేస్తున్న వంగపండు ప్రసాదరావుతో కలిసి ఎన్నో ప్రదర్శనలు ఇచ్చిన గద్దర్ తరువాత మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా, బీహార్‌లో కూడా గణనీయమైన ప్రాచుర్యం పొందారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనే చురుకుగా పాల్గొన్న గద్దర్ తర్వాతి కాలంలో ఎన్నో ఉద్యమగీతాలతో ఆడి,పాడి మలిదశ ఉద్యమంలో కూడా ఎనలేని కృషి చేశారు. పీపుల్స్‌వార్, తర్వాత మావోయిస్టు పార్టీతో కలిసి అడుగులు వేసిన గద్దర్ 1997 ఏప్రిల్ 6న కాల్పులకు కూడా గురయ్యారు. ఆ తూటాలలో ఒకటి ఆయనను కడదాకా వెన్నాడింది. అయినా ఎప్పుడూ, దేనికీ జంకని ధీరత్వంతో తన లక్ష్యంవైపు ఆయన సాగిపోయారు. మావోయిస్టు సిద్ధాంతాలను కూడా పక్కనబెట్టి కొన్ని సందర్భాలలో ఆయన తనదైన మార్గంలో నడిచారు. ఎన్నికల్లో ఓటు వేయడం, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి మద్దతివ్వడం వంటి సొంత కార్యాచరణతో మావోయిస్టు మార్గానికి భిన్నంగానే ఆయన సాగినా, ప్రజలకు మాత్రం ఆయన మరింత చేరువవుతూ వచ్చారు. 'ప్రజాయుద్ధ నౌక'గా నిలిచారు. తన పాటలతో ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మిగిలారు. ప్రజల సమస్యలపై కలంపట్టినా, ఉద్యమం కోసం గళం కదిపినా ప్రతిపదంలోను తన ముద్ర కనిపించేలా గద్దర్ చాలా శ్రద్ధ తీసుకునేవారు. ఈ బాంచన్ బతుకులు వద్దురా, నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమ్మా, అమ్మా తెలంగాణమా, ఆకలికేకల గానమా, సిరిమల్లె చెట్టు కింద లచ్చుమమ్మో, పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా.. పోరు తెలంగాణమా వంటి ఎన్నెన్నో వందల గీతాలు గద్దర్‌ను తలచుకొంటే చాలు ప్రతి గుండెలోను ఎంతకాలమైనా ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి. అటు నక్సల్బరీ ఉద్యమం నుంచి ఇటు తెలంగాణ పోరుయాత్ర దాకా గద్దర్ జీవితం ఒక సుదీర్ఘ ప్రస్థానం. ఎన్నో ఒడిదుడుకులు, మరెన్నో ఆటుపోట్లు అయినా ఆగిపోని 'పదయాత్ర' గద్దర్ విప్లవ జీవితానికి అద్దంపడుతుంది. రాజకీయాలవైపు కూడా ఆయన ఆసక్తి చూపినా, ఎన్నికలలో పోటీ చేయాలని కూడా ఒక దశలో భావించినా, ఆధ్యాత్మిక మార్గం కూడా ఆకర్షించినా, గద్దర్ అంటే ఎప్పటికీ ఒక విప్లవ గీతమే, సామాజిక విప్లవమే.

సాధారణంగా ప్రతివారు 'నాకు' ముక్తి కావాలనుకుంటారు. ఇది సరికాదు. 'నాకు' అనే పదం నుండి ముక్తి కావాలి.



రమణ మహర్షి

మనిషి బుద్ధిని కోల్పోయి, ఉద్రేకానికి లొంగిపోయినప్పుడు తన మానవత్వాన్ని కోల్పోతాడు.



ఇలియట్

# ఉనికిని కోల్పోతున్న వామపక్షాలు!

*ఎన్నికల రాజకీయాలలో రోజురోజుకు ఈ పార్టీలు ఉమ్మడిగా కలిసి పోరాడి వామపక్ష భావజాలం అస్తిత్వం నిలుపుకోవడానికి ప్రయత్నించకుండా ఇంకెంత కాలం బూర్జువా పార్టీలకు మొదలైన వారికి ఎన్నికల సమయంలో అనుబంధ పార్టీలుగా పనిచేస్తారు? వారు వామపక్షాలను 'తోక' పార్టీలు' అంటూ విమర్శించినా ఈ సడించినా సరే ఎన్నికల సమయంలో పొత్తులకై వారిని ఆశ్రయిం చడం దేనికి? వామపక్షాలు మన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఒక రకంగా, దేశవ్యాప్తంగా రోజురోజుకు బలపడుతున్నాయా? బల హీనపడుతున్నాయా? సమీక్ష అవసరం లేదా? వామపక్షాలు ఉమ్మడిగా కలిసిపోయి ప్రజాసమస్యల కోసం ఐక్యంగా పోరాటం చేయకుండా వేరుకుంపట్లతో ఇంకెంతకాలం (తోకపార్టీలుగా) కొన సాగుతారు? వారికి అవసరం అయినప్పుడు ఎన్నికల సమయంలో పై వ్యక్తులు, పార్టీలు వామపక్షాల నాయకులను పిలిచి సహకారం కోరుతారు. అవసరం లేకపోతే వారు ఒంటరిగానే పోటీ చేస్తారు.*

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

ఈ రోజుల్లో వామపక్షాలు కూడా (సిపిఐ, సిపిఐయం, యం.ఎల్) గ్రూపులు కూడా ఐక్యత కోసం కృషి చేయకుండా దశాబ్దాలుగా విడిగానే ఉంటున్నారు. ప్రజా సమస్యలు ఒక్కటిగానే ఉన్నప్పుడు (లక్ష్యం) పరిష్కరించవలసిన మార్గం (ప్రజా ఉద్యమాలు) ఒక్కటిగానే ఉన్నప్పుడు వారు విడివిడిగా ఉండి పోరాటం చేయడం ఎందుకు? చేసి సాధించింది ఏమిటి? వామపక్ష భావజాలం ఉన్న వీరు శ్రేయోభిలాషులు ఎన్నిసార్లు వారు కలిసిపోవాలి, చిన్న చిన్న 'ఇగో' సమస్యలు పరిష్కరించుకోవాలని ఎన్ని విజ్ఞప్తులు చేసినా వారు ఎందుకు పట్టించుకోవడం లేదు? ఇంకా ఎంతకాలం విడివిడిగా పోరాటాలు చేస్తారు? ఎన్నికల రాజకీయాలలో రోజురోజుకు ఈ పార్టీలు ఉమ్మడిగా కలిసి పోరాడి వామపక్ష భావజాలం అస్తిత్వం నిలుపుకోవడానికి ప్రయత్నించకుండా ఇంకెంత కాలం బూర్జువా పార్టీలకు మొదలైన వారికి ఎన్నికల సమయంలో అనుబంధ పార్టీలుగా పనిచేస్తారు? వారు వామపక్షాలను 'తోక' పార్టీలు' అంటూ విమర్శించినా ఈ సడించినా సరే ఎన్నికల సమయంలో పొత్తులకై వారిని ఆశ్రయించడం దేనికి? వామపక్షాలు మన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఒక రకంగా, దేశవ్యాప్తంగా రోజురోజుకు బలపడుతున్నాయా? బల హీనపడుతున్నాయా? సమీక్ష అవసరం లేదా? వామపక్షాలు ఉమ్మడిగా కలిసిపోయి ప్రజాసమస్యల కోసం ఐక్యంగా పోరాటం చేయకుండా వేరుకుంపట్లతో ఇంకెంతకాలం (తోకపార్టీలుగా) కొన సాగుతారు? వారికి అవసరం అయినప్పుడు ఎన్నికల సమయంలో పై వ్యక్తులు, పార్టీలు వామపక్షాల నాయకులను పిలిచి సహకారం కోరుతారు. అవసరం లేకపోతే వారు ఒంటరిగానే పోటీ చేస్తారు. వారు వామపక్షాల ఓట్లతో, సహకారంతో గెలిచి అధికారంలోకి వచ్చి వారి పార్టీ సొంత విధానాలనే అనుసరిస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వామపక్షాల సహకారం పొందిన టిఆర్‌యస్ గెలిచాక ఈ తొమ్మిదేళ్లలో వామపక్షాల చిరకాల డిమాండ్‌లను ఏమైనా నెరవేర్చిందా? టిఆర్‌యస్ పేదలకు మూడు ఎకరాల భూమి పంచుతామన్న వాగ్దానం నెరవేర్చిందా? పేదలకు ఇడ్లు (కట్టినవే తక్కువ, కట్టినవి కూడా నాసిరకంగానే కట్టారు) పంపకాలలో వామపక్షాలను సంప్రదించిందా? రైతులకు సంకెళ్లు వేయడంలో కానీ, నక్సలైట్ల ఏరివేతలో కానీ, ప్రజా ఉద్యమాలు లేకుండా కేసులు పెట్టడంలో కానీ, పోలీసులను ఉపయోగించుకుని నిజమైన తెలంగాణ ఉద్యమకారులను నిర్బంధించడం, కనీసం సభలు పెట్టుకొనే స్థలాన్ని కూడా ఇవ్వకపోవడం, సభలు, సమావేశాలకు పర్మిషన్లు, ఇవ్వకుండా పోలీసులచే ఉద్యమాలను అణచివేయడంలో ఈ ప్రభుత్వం ఎన్నడూ వెనకకు తగ్గలేదు. నిజమైన తెలంగాణ ఉద్యమ నేతలను, ఉద్యమకారులను కెసిఆర్ కావాల్సినంత దూరం పెట్టాడు. పౌరహక్కులను కాలరాసారు. వారిపై అనేక అక్రమ కేసులు పెట్టి, నిర్బంధించాడు. అయినా బిజెపి బూచిని చూపించి ఈ వామపక్షాలు కెసిఆర్ పంచనే ఎందుకు చేరుతాయి? నిజానికి కెసిఆర్ అనేక విషయాల్లో బిజెపి ప్రజా వ్యతిరేక పథకాలకు, విధానాలకు వంతపాడినవారే. అనేక సందర్భాల్లో బిజెపిని పార్లమెంట్‌లో, రాష్ట్ర శాసనసభలో సమర్థించిన



వారే. ఇటీవల ఏదో కొంత బిజెపితో (కవిత విషయంలో వ్యక్తిగత వ్యవహారంలో) కొంత చెడింది. బిజెపి ఉద్దేశ్యపూర్వకంగా తెలంగాణ ప్రగతిని అడ్డుకుంటుంది. రాష్ట్ర విభజన హామీలు నెరవేర్చలేదు. నిధులు సరిగా ఇవ్వడం లేదు. గవర్నర్ ద్వారా రాష్ట్ర బిల్లులు పెండింగులో పడ్డాయి. అయినా బిజెపి, బిఆర్‌యస్ తగాదా కొనసాగుతుందా? అది భవిష్యత్తులో కూడా మరింత విషమిస్తుందా! చెప్పలేం. కెసిఆర్ వ్యూహాలు, ఎత్తుగడలు, మాటలు, చేతలు ఎప్పుడూ ఎలా మారుతాయో ఊహించలేం. అయినా వామపక్షాలు కెసిఆర్‌తో రాబోయే ఎన్నికల్లో పొత్తులకై ప్రయత్నించడం సరైనదేనా? వామపక్షాలు మరోసారి సమీక్షించుకోవాలి. ఇక ఈ మధ్యకాలంలో సిపిఐ, సిపిఐయం పార్టీలో కొత్తగా యువకుల నుండి చేరికలు లేవు. కేడర్ బలపడటంలేదు. విద్యార్థి ఉద్యమాలు బలహీనపడ్డాయి. ఈ వామపక్ష పార్టీలలో ఉన్నత పదవులలో అగ్రవర్ణాల /కుల నాయకత్వమే దశాబ్దాలుగా కొనసాగుతుంది.బిసి, యస్సీ,ఎస్టీలకు ప్రాధాన్యత లేదు. మహిళా రిజర్వేషన్లు పార్టీ పదవుల్లో ఇవ్వరు. వామపక్షనేత సీతక్క తెలుగు దేశంలో, ఇప్పుడు కాంగ్రెస్‌నేతగా కొనసాగుతుంది. మొత్తం మీద వామపక్షాలు, వామపక్షాల భావజాలం ఆచరణలో అనేక విధాలుగా వెనుకపడుతుంది. వామపక్ష నేతల తీరులో మార్పులు రావటం లేదు. కెసిఆర్ బిజెపి 'బి' టీంగా కొందరు చెబుతున్నారు. తెలంగాణలో వామపక్షాలు మాత్రం కెసిఆర్‌తో అంటకాగుతున్నాయి. కెసిఆర్‌ను బలపరుస్తాం అంటున్నాయి. బిఆర్‌యస్ నుండి ఇప్పటివరకు వామపక్షాలతో పొత్తులు ఉంటాయని ప్రకటించలేదు. నిజానికి నరేంద్రమోడీకి, కెసిఆర్‌కు పెద్ద తేడా ఏమీ సామాన్యులకు కనపడటం లేదు. ఇద్దరూ మతంలో గాఢంగా నమ్మకం ఉన్నవారే. స్వామిజీ భక్తులే. ఇద్దరూ మాటలు నేర్చినవారే. తమ ఉపన్యాసాలతో ప్రజలను బురిడీ కొట్టించడంలో సిద్ధహస్తులే. మాటలు ఘనం, చేతలు శూన్యం. ఇద్దరూ నియంతృత్వ పోకడలు ఉన్నవారే ఈ నేపథ్యంలో చూసినప్పుడు వామపక్షాలు కెసిఆర్‌ను ప్రత్యేకంగా బలపరచడానికి సహేతుక కారణం ఏమి కనపడటం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో వామపక్షాల పాత్ర నామమాత్రం. తెలంగాణలో ఉన్న బలంతో పోలిస్తే బిజెపికి అక్కడ ఏమాత్రం ఉనికి కూడా లేదు. అయినా అక్కడ బిజెపి విధానాలను ఎదిరించే నాయకుడే లేడు. నిజానికి దేశంలో బిజెపికి తిరుగులేని మద్దతు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నంతగా మరో రాష్ట్రంలోలేదు. బిజెపి ఆంధ్రప్రదేశ్‌కు అనేక వాగ్దానాలు చేసింది. విభజన హామీలు ఏమీ నెరవేర్చలేదు. రైల్వేజోన్ హామీ ఆచరణలో కనిపించడం లేదు. రాజధాని ఉనికిలేదు. పోలవరానికి సరిపడా నిధులు ఇవ్వలేదు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కారుచౌకగా అమ్మకానికి సిద్ధంగా ఉంది. పోర్టులు అదానీ హస్తగతం అయింది. రుణభారంతో రాష్ట్రం అల్లాడుతుంది. కేంద్రం సహకరించదు. అయినా రాష్ట్రంలో బలమైన మూడు పార్టీల ముగ్గురు నేతలు జగన్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కేంద్రంలో బిజెపిని అన్ని విషయాల్లో బలపరిచేవాళ్లే. మణిపూర్ దురాగతాలపై బిజెపిని ఈ ముగ్గురునేతలు కనీసం విమర్శించరు. అయినా ఆంధ్రప్రదేశ్‌లో వామపక్షాలు పుంజుకోలేదు. ఉద్యమాలు ఊపందుకోలేదు.మొత్తానికి దేశంలో మన తెలుగురాష్ట్రాల్లో వామపక్షాలు చాలా బలహీనంగా దిగదుడుపుగానే ఉన్నాయి అనేది మాత్రం కొట్టవచ్చినట్లు కనిపించే వాస్తవం. ఇకనైనా వామపక్షాలు ఐక్యతకై ప్రయత్నించాలి.ప్రజాసంక్షేమమే ఎజెండా కృషి చేయాలి. లోపాలు సవరించుకుంటే కనీసం గత వైభవాన్ని సాధించగలుగుతారు. మరోసారి చారిత్రక తప్పిదాలు చేయవని ఆశిద్దాం. ●

# పాలకుల్లారా! పాలన చేయండి!



రావులపాటి సీతారాంరావు

మనదేశంలోని ప్రభుత్వాలు పాలించటం మానేసాయా? ప్రభుత్వంలోని వారు, అధికారపక్షంలోని రాజకీయ నాయకులూ, విపక్షాలూ, అందరూ ప్రజలేగా! ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ప్రజలను శాశ్వతంగా విభజించడానికి లేక సమష్టి అభివృద్ధిని సాధించడానికా? అధికార యంత్రాంగం, అధికారపక్షం కొమ్ముకాయడానికా? శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల బాగోగులు చూడటానికా? ఏమీ అర్థం కాని పరిస్థితి. విషయాలు అవగాహన చేసుకున్నవారు మాట్లాడరు! కేవలం పార్టీల కోసం పనిచేయడం కోసమే అన్నట్లు అన్ని పార్టీల కార్యకర్తలు వీరంగం ప్రతి చిన్న విషయానికి వేయడానికా? నిన్నగాక మొన్న ఒక హైకోర్టు కీలకమైన వ్యాఖ్యచేసింది. ప్రభుత్వాలు ప్రజల కోసం ఎందుకు దృష్టి పెట్టడం లేదని! భూసేకరణ కేసులో ప్రభుత్వ చర్యను తప్పుపడుతూ అన్న మాటలు! మణిపూర్ విషయంలో గానీ, రాహుల్ గాంధీ కేసులోగానీ సుప్రీంకోర్టు చట్టాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవహరిస్తుండటం హర్షణీయమేకానీ ప్రభుత్వాలు ఎందుకు చట్టాలను చుట్టాలుగా మార్చుకొనే ప్రయత్నాలు చేస్తూ ప్రజల బాగోగులను ఎందుకు విస్మరిస్తున్నాయి.ఎన్నో ఎవరికీ అంతుచిక్కని ప్రశ్నలు! మణిపూర్‌లో అల్లర్లు సద్దుమణగకమునుపే హర్యానాలో మతకల్లోలాలు, గొడవలు ఢిల్లీకి దగ్గరగా ఉన్నాయి. రాష్ట్రంలో జరిగిన గొడవల్లో నలుగురు పౌరులు, ఇద్దరు హోంగార్డులు మృతి చెందడటంతో పాటు డెబ్బైమంది గాయాలపాలయ్యారు. గురుగావ్, సోహనా, నుహూ ప్రాంతాల్లో కోట్ల కొలది ఆస్తులు ధ్వంసమయ్యాయి. వందల కొద్ది జనం పనిచేస్తున్న ప్రాంతాల నుంచి పరుగులు తీశారు. దీనికి కారణం జులై 31నాడు కొందరు నుహూ ప్రాంతంలోని ముస్లింలు,హిందువులు తీసిన ఊరేగింపు మీద రాళ్లు వేయడం. ఈ ఊరేగింపు కార్యక్రమాలు ముస్లింలు ఎక్కువగా ఉన్నరెండు దేవాయాల మధ్య ఎన్నాళ్ల నుంచో జరుగుతున్నవే. అప్పుడేమీ గొడవల్లేవు. ఈ మధ్యనే రాజకీయ కార్యక్రమంగా ఈ ఊరేగింపును రూపుదిద్దటం వల్ల ఈ సంఘటనలకు మూల కారణంగా చెప్పకతప్పదు. విశ్వహిందూ పరిషత్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ నుంచి ఊరేగింపు కోసం జనసమీకరణ కావాలని చేయడంతో ఇది సంభవించిందని కొందరి ఆరోపణ. ఈ సంవత్సరం ఈ ఊరేగింపులో కొందరు నినాదాలు ఇవ్వడం, ఆయుధాలు కర్రలు ధరించడం ఉద్రేకాలకు దారితీసిందని మరొక ఆరోపణ. గొడవలు జరుగుతాయేమోనని కొందరు ఊరేగింపు మధ్యలో నుంచే మరో గుడికి చేరుకోకమునుపే వచ్చి పోలీసు బలగాలు పక్క జిల్లాల నుంచి వచ్చేదాకా రక్షణ ఉంటుందని ఆగటం విశేషం. మరెందుకనో ప్రభుత్వం ముందుగానే సరైన చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిచ్చింది. ఒక భజరంగ్‌దళ్ మెంబర్, గోసంరక్షణ కోసం తనంతటతానే పాటుపడ్తున్నట్లు విడియోలను వైరల్ చేయడమే కాకుండా ఈ ఊరేగింపులో తనూ, సహచరులు పాల్గొంటున్నామన్న వార్త అంతటా ప్రాకటంతో భయాందోళనలు ఎక్కువయ్యాయని సంఘటనల తర్వాత తెలిశాయి. ఒక కిడ్నాప్ కేసులోనూ, ఇద్దరు ముస్లిం సోదరుల హత్యలోనూ ముద్దాయి అయిన రాజస్థాన్‌లోని భరత్ పూర్‌వాసి ఈ ఊరేగింపునకు వస్తున్నాడన్నవార్త ముస్లిం మతస్తులకు ఆగ్రహాన్ని తెప్పిస్తున్నదన్న విషయం అధికార యంత్రాంగానికి కొందరు తెలిపినా పట్టించుకున్న దాఖలాలు లేవు. మరొక విడియో మేం వస్తున్నాం జాగ్రత్తఅన్న ధోరణిలో వైరల్‌కావడంతో పతాకస్థాయికి ఆందోళన చేరింది. మరొక భజరంగ్‌దళ్ కార్యకర్త అన్నమాటలు హింసాకార్యక్రమం ఇవ్వన్నీ హింసకుకారణం! గురుగావ్ లాంటి ప్రదేశాలకు హింసా కార్యక్రమం పాకినమాట, పరిపాలనా యంత్రాంగంలోని డొల్లతనం వేలెత్తి చూపుతున్నది. ఢిల్లీ దగ్గర్లోని ప్రదేశాల్లో అదుపుతప్పిన హింసాకాండతో ఈ సమస్యల వెనుక ఎన్నికలు సమీపిస్తున్నవేళ ఏమైనా కుట్రకోణం దాగివుందా అన్నఆలోచన కూడా కొందరు దూరదృష్టి ఉన్నవారు చేస్తున్నారు.చినికిచినికి గాలివాన గామారే సమస్యలనుపట్టించుకోని ప్రభుత్వాలు కేవలం ఎన్నికల నిర్వహణ కోసం,ఓట్లుదండుకోవడం కోసంమళ్లీ ఎన్నికల కోసం అయిదేళ్ల నిరీక్షణకోసమేనా? అన్న సందేహాలతో సామాన్యుడు జుట్టు పీక్కుంటున్నాడు. పైవర్గం ప్రజలకు ఈ సమస్యలు పట్టవు. మధ్యతరగతి వారికి లౌక్యమేశరణ్యం! పేదతరగతి వారికి ఉన్న ఒకేసమస్య కడుపు నింపుకోవడం. ఇలాంటి పరిస్థి తుల్లో ప్రభుత్వాలు ఎవరినైనా ఎందుకు పట్టించుకోవాలి అని సరిపెట్టుకోవడం మంచిది. ●

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ మనుగడ సాధ్యమేనా?


ఘనపురం అంజయ్య

ఆనాడు దేశ స్వాతంత్ర్యం కోసం పరాయిపాలన నుండి భరతమాత దాస్యశృంఖలాలను తుంచడానికి జాతీయోద్యమంలో పాల్గొని త్యాగాలు చేసి దేశవిముక్తి గావించడంలోనూ శక్తివంచన లేకుండా కృషి చేసినది భారతీయ జాతీయకాంగ్రెస్. వలస పాలకుల పాలన తర్వాత భారతదేశం అనేక విభిన్న రాజ్యాలుగా వడిపోయి భిన్నభాషలు, భిన్న వేషధారణ, భిన్న వాతావరణం, భిన్న ఆచార వ్యవహారాలతో ఉన్నది. అందువల్ల భిన్నత్వంలో ఏకత్వం అనుసూత్రంపై ఏకతాటిపైకి తెచ్చి ప్రజల సంక్షేమం కోసం కనీస వసతులైన కూడు, గూడు గుడ్డ అందించడానికి సోషలిజం తేవాలని భారత మొదటి ప్రధాని జవహర్ లాల్‌నెహ్రూ కలలు కని ఆ దిశగా పలు పథకాలు ప్రవేశపెట్టారు. భారతదేశం వంటి వ్యవసాయక సమాజంలో వ్యవసాయ అభివృద్ధి జరగనిది ఏ అభివృద్ధి జరగదని మొదటి పంచవర్షప్రణాళికలో వ్యవసాయరంగానికి ప్రాధాన్యతని ఇచ్చారు. 1960 దశకంలో తీవ్ర కరవు కాటకాలు సంభవించినప్పుడు నాటి ప్రధాని భారతదేశంలో హరిత విప్లవానికి పునాదులు వేసి ప్రధాన పంటల ఉత్పత్తిలో పరుగులు తీయించారు. రెండవ పంచవర్ష ప్రణాళికలో భారీ పరిశ్రమలైన బుర్కెలా దుర్గాపూర్ భిలాయి ఉక్కు కర్మాగారాలను జర్మనీ, బ్రిటన్ రష్యా దేశాల సహాయంతో ఏర్పాటు చేశారు. 1948, 1956 పారిశ్రామిక విధానాలను తీసుకువచ్చి దేశ అభివృద్ధి నిచ్చెనలు వేశారు. రెండవ పారిశ్రామిక తీర్మానాన్ని భారత ఆర్థిక రాజ్యాంగం అన్ని అంటారు. 1960లో ప్రజాపంపిణీ వ్యవస్థ, 1969లో 14 బ్యాంకుల జాతీయం 1971లో గ్రామీణ ఉపాధి పథకం, 1974లో గరీబి హఠావో, 1975లో 20 సూత్రాల పథకం అంత్యోదయ పథకం, 1983లో భూమిలేని వారికి గ్రామీణ ఉపాధి హామీ పథకం, 1985లో ఇందిరా ఆవాస్ యోజన, 1989లో జవహర్ రోజ్‌గార్ యోజన, 2004లో జాతీయ పనికి ఆహార కార్యక్రమం, 2005లో రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుదీకరణ యోజన, 2006లో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీపథకం, రాజీవ్ గృహకల్ప, రాజీవ్‌స్వగృహ లను తీసుకువచ్చి సామాన్యుల సంక్షేమం గురించి ఆలోచించిన ఏకైక పార్టీ. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పేదరిక నిర్మూలన చర్యలు, రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ వంటి విప్లవాత్మక చర్యలు చేపట్టింది. విజ్ఞాన సాంకేతిక అభివృద్ధికి కృషి చేయడం జరిగింది. చివరి రక్తపు బొట్టు చిందించే వరకు సేవలో నిమగ్నమై పేదల అభివృద్ధికి తమ ప్రాణాలను సైతం అర్పించిన త్యాగశీలురు. దేశంలో ఆర్థిక మాంద్యం వచ్చి కొట్టుమిట్టాడుతున్న విపత్కర కాలంలో బంగారు నిల్వలు కరిగిపోతుంటే అపరచాణిక్యుడు పివి నరసింహారావు సంస్కరణలు అమలు చేసి అభివృద్ధికి బంగారు బాటలు వేశారు. తర్వాత యుపిఏ1, యుపిఏ2 కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వాలు సైతందేశంలోని యువతకు ఉద్యోగాల కల్పన గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పించడం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ప్రారంభించి ప్రజలకు పని కల్పించడం జరిగింది. దేశ రాజకీయ వ్యవస్థలో




కాస్తోకూస్తో ప్రజాస్వామ్య సూత్రాలు అమలు చేసి సామాజిక ఆర్థిక సమానత్వం సాధించడానికి ప్రాంతీయ అసమానతలు తగ్గించడానికి కృషి సలిపిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ. ప్రస్తుత పాలక పార్టీ పరిపాలనా కాలంలో పేద ప్రజల అభివృద్ధికి ఈసమంతా అయినా చర్యలు చేపట్టలేదు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, కరోనా కాలంలో మూడు రైతు వ్యతిరేక చట్టాలు తీసుకురావడంతో రైతుల ఒరాహోరీగా పోరాడి 750 మంది రైతుల మరణంతో పోరాటం తీవ్రరూపం దాల్చడంతో తట్టుకోలేని పరిస్థితుల్లో గత్యంతరం లేక వెనక్కి తీసుకోవడం జరిగింది. నల్లధనాన్ని వెలికి తీస్తామని, పేద ప్రజల ఖాతాలో లక్షలాది రూపాయలు వేస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి రాత్రికిరాత్రే ఎటువంటి అవగాహన కల్పించకుండా పెద్దనోట్లు రద్దు, కరోనా సమయంలో సరైన భద్రతా చర్యలు తీసుకోలేదు. లాక్‌డౌన్ విధించడంతో ప్రజలు అనేకరకాలుగా ముఖ్యంగా సామాన్యులు ఉపాధి కోల్పోయి తిండి లేక, పని లేక ఆకలితో అలమటిస్తూ తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు. ముఖ్యంగా వలస కార్మికులు తమ సొంత గ్రామాలకు వెళ్లడానికి వందలాది కిలోమీటర్లు నడుస్తూ జాతీయరహదారులపై రక్తం చిందించారు. ఆకలి కేకలతో ఆర్తనాదాలు, అమానవీయమరణాలు వైరస్ సోకిన వారికి చికిత్సలు అందించడంలో పూర్తిగా విఫలమై ప్రజారోగ్యాన్ని పాతర వేసి కార్పొరేట్ హాస్పిటల్‌లను, ఫార్మసీ రంగాన్ని బలోపేతం చేసే దిశగా చర్యలు ఉండటం చవిచూసిందే. నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టే ప్రయత్నాలు చేస్తుండడం అణగారిన వర్గాల వారికి విద్యను దూరం చేసే కుట్రలో భాగమే. ఉపాధి కల్పించకపోవడం, ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడం, రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇవ్వకపోవడంతో నిరుద్యోగం వెల్లివిరుస్తుంది. యువత పెడదారి పట్టి మాదకద్రవ్యాల మద్యపానీయాల మత్తులో జోగుతున్నారు. దేశఅభివృద్ధికి యువత కీలకమని యువతే మా సంపాదనని విదేశాలలో చాటి చెబుతున్న పాలకులు యువత సంక్షేమం గురించి వారి అభివృద్ధి గురించి పట్టించుకోకపోవడం దేశ ప్రగతికి ప్రమాదకరం. పాలకవర్గ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు సైతం మహిళలపై వికృత దాడులకు పాల్పడటం అమానవీయం. అటువంటి వారిని కేసుల నుండి విడిపించడం జైలుశిక్ష తగ్గించి స్వాగతించడం విచారకరం. మతాల మధ్యజాతుల మధ్య ఆచార వ్యవహారాలలోనూ ఆహారపు అలవాట్ల విషయంలోనూ అల్లర్లను రేకెత్తించి ప్రజలలో ద్వేషభావాన్ని రచించి మెజార్టీ వర్గాన్ని ప్రోత్సహించి మైనార్టీలపై దాడులు చేస్తున్న విషయం మణిపూర్ హర్యానాలలో ఆరని మంటలకు సంకేతం. ఎన్నికలవేళ ఏదో ఒక భావోద్వేగాన్ని ప్రచారం చేసి దేశభక్తి పేరుతో లబ్ధిపొందడం 2019 ఎన్నికల ద్వారా తెలిసిందే. వచ్చే సార్వత్రిక ఎన్నికలలోకూడా ఏదో ఒక విధంగా అధికారం అందుకునేలా ప్రయత్నాలు కొనసాగించడం మొదలైంది. సంపన్నుల కోసం పనిచేస్తూ సామాన్యులపై భారం మోపుతూ సామాన్యుల జీవనానికి అభివృద్ధికి ఒక్కటంటే ఒక్క పని చేయకుండా కార్పొరేట్ కాసాత్, కార్పొరేట్‌కా వికాస్ అంటూ ముందుకు వెళుతున్న విషయం తెలిసిందే.కనుక విజ్ఞులైన ప్రజలు గత ప్రభుత్వం పాలక ప్రభుత్వాల పనితీరును ఆలకించి వచ్చే ఎన్నికలలో ప్రజాస్వామ్య ఆయుధాన్ని సక్రమంగా ఉపయోగించుకొని సామాన్యుల సంక్షేమం, అభివృద్ధిని కాంక్షించే జాతీయ పార్టీకి అవకాశం కల్పిస్తేనే ప్రపంచ దేశాలలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా పరిఢవిల్లుతుంది. లేకపోతే సామాన్యుల జీవితాలు ఆదివాసి తెగల బతుకులు పూర్తిగా అధ్వాన్నంగా తయారై దేశంలో అశాంతి అలజడులకు మతకల్లోలాలకు నిలయంగా మారనున్నది. ●

# ప్రజావాక్కు



## అతి స్పీడు, స్పీచు అనర్థం

రాహుల్ గాంధీకి పరువు నష్టం కేసులో ఊరట లభించింది. మళ్లీ ఆయనపార్లమెంట్‌లోకి అడుగుపెట్టే అవకాశం దొరికింది. భవిష్యత్‌లో పోటీ చేయడానికి కూడా అవరోధం లేదు. ఇవన్నీ కొత్తగా వింటే, ఆయన ఏదో చాలాపెద్ద నేరం చేసి ఉండొచ్చని అనుకుంటారు.కాదు ఈకేసు విషయంలో అంతా'అతి' జరిగింది. దాన్ని అత్యున్నత న్యాయస్థానం నేడు తాత్కాలికంగా సరిద్దింది.రాహుల్ గాంధీని పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగడానికి అనర్హుడిగా నిర్ణయించిన కేసులో ఎన్నో అతి సంఘటనలున్నాయి. మొదటిది ఆయన అతి ప్రసంగం, మోడీ ఇంటి పేరున్న వాళ్లతోనే తప్పులు జరుగుతున్నట్లు ప్రధాని దృష్టిలో పెట్టుకుని చురకవేశాడు. అయితే అది బెడిసికొట్టిన హాస్యం. అలా అనడంలో ఆ ఇంటి పేరున్న వాళ్లు రియాక్ట్ అయ్యారు. కోర్టుకి వెళ్లారు. ఇక కేసు చూసిన సూరత్ కోర్టు రాహుల్‌కి ఏకంగా అత్యధిక శిక్ష విధించింది. ఆ కామెంట్స్ తప్పే అయినా రెండేళ్ల పాటు జైలుశిక్ష విధించింది.తద్వారా ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నలోక్‌సభకు అనర్హుడు అవుతాడని ,నియోజకవర్గంలోని ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఆలోచించలేదు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## భారీ వర్షాలకు అతలాకుతలమైన రాష్ట్రాలు

ఇటీవల కురిసిన భారీ వర్షాలు రెండు తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేశాయి. వర్షాలకారణంగా జనజీవనం బాగా ఇబ్బందులకు గురికావడం జరిగింది. ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్‌లో చాలాపంటలు నష్టాల పాలుకావడం జరిగింది. చాలా ఇళ్లలోకి వరద నీరు రావడంతో బురదమయంగా మారాయి. భారీ వర్షాలకు రహదారులు బాగా దెబ్బతిన్నాయి. భారీ వర్షాలకు జరిగిననష్టాన్ని గుర్తించి ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయిలో ఆదుకోవాలి. ప్రజలను అన్నివిధాలుగా ప్రభుత్వం యంత్రాంగం ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## ప్రచార ఆర్భాటాలు

ఎన్నికల్లో గెలిచినా, గెలవకపోయినా అధికారంలోకి వచ్చినా రాకపోయినా వివిధ పార్టీలకు చెందిన నాయకులు రాష్ట్రాల్లో పర్యటిస్తూ ప్రచారం చేసుకుంటారు. అయితే రాష్ట్ర నాయకులు కొందరు వీరి పర్యటనలను విమర్శి స్తున్నారు. జాతీయ నేతలు రాష్ట్రంలో అడుగు పెట్టకూడదన్న ట్టుగా మట్లాడుతున్నారు. కెసిఆర్ మహారాష్ట్రకు వెళుతూ బిఆర్ ఎస్‌కు ప్రచారం చేసుకుంటున్నట్టుగానే వివిధ పార్టీలకు చెంది న ఇక్కడ ప్రచారం చేసుకుంటున్నారు. ఇది తప్పు కాదుకదా!

-పి.రాములు, హైదరాబాద్

## నిరాశపరిచిన జనవిశ్వాస్ బిల్లు

ఎంతోకాలంగా ఔషధపరిశ్రమవారుప్రజారోగ్యరంగ కార్యకర్తలు, దేశ ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూసిన జనవిశ్వాస్ బిల్లు పార్లమెంటులో ఎటువంటి చర్చ లేకుండానే ఆమోదం పొందింది. కాగా ఈబిల్లు మొత్తం మీద నిరాశనే మిగిల్చిందని చెప్పాలి. గత కొన్నేళ్లుగా 1094 నాటి డ్రగ్స్ అండ్ ఫార్మసీ చట్టంలోని అనేక లొసుగుల కారణంగా దేశంలో కల్తీ మందులు, నాసిరకం ఔషధాల తయారీకి దారి తీస్తోంది. మన మందులు విదేశాలలో వికటించి అనేక మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు అనేకం జరిగాయి. ఈ నేపథ్యంలో అటువంటి ప్రవృత్తికి అడ్డుకట్ట వేస్తుందనుకున్న సదరు బిల్లుమొత్తంమీద నిరుత్సాహపరచింది. ఔషధ తయారీ సంస్థలకు ఈ బిల్లు కల్పవృక్షంగా రోగుల కోణం నుండి చూస్తేఇది నిస్సందేహంగా నిరుత్సాహపరచింది. గత చట్టంలో ఉన్న అనేక నేరాలకు జైలు శిక్ష ఈసారి జరిమానాలతో సరిపెట్టేస్తారు. కల్తీ మందుల వలన రోగులు చనిపోతే గరిష్ట జరిమానాను నాలుగు లక్షల నుండి ఐదు లక్షలకు పెంచారు.అనుమతులు లేని ఫార్మసీసంస్థలపై కఠినశిక్షల ఊసే లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఎమర్జెన్సీ ముగిసిపోయిన అధ్యాయం

ఇందిరాగాంధీ అమలు చేసిన ఎమర్జెన్సీని ప్రజలు మరిచిపోయినా ప్రధాని మోడీ ఇంకా మరిచిపోయినట్టు లేరు. ఎమర్జెన్సీ రోజులని ఇప్పటికీ గుర్తు చేసుకుంటూనే ఉన్నారు. ప్రతి యేడాది ప్రజలకు గుర్తు చేస్తూనే ఉన్నారు. ఎన్నికల సమయంలో కూడా తప్పనిసరిగా ఎమర్జెన్సీ ప్రస్తావన తెస్తుంటారు. ఎప్పుడో 50 ఏళ్ల క్రితం నాటి ఎమర్జెన్సీ రోజులని ఇందిరా గాంధీ పథకాలను విమర్శిస్తుంటారు. కుటుంబ పాలన, కాంగ్రెస్ అవినీతిఅంటూ ప్రసంగాలు చేస్తుంటారు.అయితే ఇలాంటి ప్రసంగాలతో ప్రజలను ఇక మభ్యపెట్టలేరు. వినివిని వారు విసిగిపోయారు. దేశంలో ఉన్న ప్రధాన సమస్యల నుంచి తమ దృష్టి మరల్చడానికేనని కూడా వారు గ్రహించారు.

-మిథునం, హైదరాబాద్

## అప్పల వివాదాలు తీరేదెలా?

ప్రతి గ్రామంలో అప్పుల వివాదాలు పోలీసుస్టేషన్ చుట్టూ తిరుగుతూ ఉన్నాయి. ఆపద సమయంలో తీసుకొని బాండ్‌పేపర్ రాసుకొనిడబ్బులు అడిగితే వివాదాలు జరుగుతున్నాయి. తగిన సమయంలో వడ్డీ అసలు ఇచ్చే విధంగా పోలీసు స్టేషన్లలోనే వివాదాలను ఎస్‌ఐ సమక్షంలో పరిష్కరించాలి. కోర్టుల చుట్టూ తిరగడం వలన సమయం వృథా అవుతుంది.

-ఆర్.రవీందర్, జనగాం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## నలభై యేళ్లుగా కాంగ్రెస్‌కు అర్థంకాని పంచాయతీరాజ్ వ్యవస్థ: ప్రధాని మోదీ



**ఫరీదాబాద్, ఆగస్టు 7:** గ్రామాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థను అమలు చేయడం ఎంత ముఖ్యమో కాంగ్రెస్ పార్టీ తెలుసుకోలేకపోయిందని ప్రధాని మోదీ విమర్శించారు. రెండు రోజుల పాటు జరుగుతున్న బిజెపి విడియో కాన్ఫరెన్సును ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ ప్రసంగిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. గ్రామాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థను అమలు చేయడం ఎంతో ముఖ్యమని మోదీ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాలుగు దశాబ్దాల కాంగ్రెస్‌కు ఈ విషయం అర్థం కాలేదని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ హయాంలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఎలాంటి ప్రయత్నాలు జరగలేదని ఆరోపించారు. జిల్లా పంచాయతీ వ్యవస్థను కూడా కాంగ్రెస్ పట్టించుకోకుండా గాలికొదిలేసిందని దుయ్యబట్టారు. ప్రస్తుతం భారత్ లక్ష్యాలను,' అమృత్ కాల్' తీర్మానాలను నెలవేర్చడానికి దేశం ఐక్యంగా ముందుకు సాగుతోందని అన్నారు. ఈ అమృత్‌కాల్‌లోని 25 యేళ్ల ప్రయాణంలో గత దశాబ్దాల అనుభవాలను గుర్తుచేసుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేశాభివృద్ధి పథంలో టియర్-2, టియర్-3 నగరాలతో పాటు గ్రామాలు కూడా ఉన్నాయన్నారు. ఫరీదాబాద్‌లోని సూరజ్‌కుండ్‌లో జరిగిన ఈ కార్యక్రమం లో హరియానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, బిజెపి జాతీయాధ్యక్షుడు జెపి నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు ఒపి ధన్‌ఖడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూహ్ అల్లర్ల కేసు.. రోహింగ్యాల అరెస్టు..కర్ఫ్యూ సడలింపు



**గురుగావ్, ఆగస్టు 7:** హర్యానాలోని నూహ్‌లో కొద్ది రోజుల క్రితం చోటు చేసుకున్న అల్లర్లకు సంబంధించి పోలీసులు పలువురు రోహింగ్యా వలసదారులను అరెస్టు చేశారు. జులై 31న నూహ్‌లో ఓ మతపరమైన ఊరేగింపుపై రాళ్లదాడి ఘటనలో రోహింగ్యాలు పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు.' మేం సేకరించిన ఆధారాల ద్వారా రాళ్లదాడి ఘటనలో పాల్గొన్నవారిని గుర్తించాం. వాటి ఆధారంగా నిందితులను అరెస్టు చేస్తున్నాం' అని నూహ్ జిల్లా పోలీసు అధికారి నరేంద్ర బిజార్నియా తెలిపారు. మరోవైపు నూహ్‌లో కూల్చివేతలు కొనసాగుతున్నాయి. హర్యానా పట్టణాభివృద్ధి శాఖ భూములను కొందరు శరణార్థులు ఆక్రమించి కట్టడాలు నిర్మించినట్లు అధికారులు తెలిపారు. వీరంతా ఇటీవల రాళ్లదాడుల్లో పాల్గొన్నట్లు ఆధారాలు లభించడంతో ఇక్కడి అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వీటిలో రోహింగ్యా శరణార్థులకు చెందిన 50కిపైగా నిర్మాణాలను నేలమట్టం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పరిస్థితులు అదుపులో ఉండడంతో సోమవారం కూడా నాలుగు గంటల పాటు కర్ఫ్యూ సడలించినట్లు నూహ్ డిప్యూటీ కమిషనర్ ధీరేంద్ర ఖడ్గతా తెలిపారు. బ్యాంకులు, ఏటిఎం కేంద్రాలను కొంత సమయంపాటు తెరిచే ఉంచుతామని అధికారులు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు బ్యాంకులు, ఎటిఎం సెంటర్లు మధ్యాహ్నం మూడు గంటల వరకు తెరిచి ఉంటాయని తెలిపారు. ఇప్పటి వరకూ ఈ అల్లర్లకు సంబంధించి 56 ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా, 147 మందిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## సరిహద్దుల్లో కొన్ని చోట్ల ఇప్పటికీ ఉద్రిక్తతే: జైశంకర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** చైనాతో గత మూడేళ్లుగా నిరంతరం చర్చలు జరిపి వాస్తవాధీన రేఖ వెంబడి చాలా చోట్ల పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకురావడంతో పురోగతి సాధించామని భారత విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. కానీ ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని, వీటి పరిష్కారానికి కూడా ముమ్మరంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. తూర్పు లద్దాఖ్‌లో 2020లో 'గల్వాన్ ఘర్షణ' కారణంగా ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. చైనాతో సరిహద్దు వివాదం విషయంలో ప్రభుత్వం వైఖరిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కేంద్రమంత్రి జైశంకర్ ఖండించారు. ఈ వివాదంలో సంక్లిష్ట అంశాలు ఉన్నాయని, వాటికి పరిష్కార మార్గాలను కనుగొనేందుకు ఇరుపక్షాలు పనిచేస్తున్నాయని మీడియాతో చెప్పారు.' చైనాతో సరిహద్దు వివాదం విషయంలో భారత్ ఏమీ చేయలేదని, చర్చలు విజయవంతం కావన్న విమర్శలు వినిపించాయి. కానీ మూడేళ్లలో కొన్ని చోట్ల వివాద పరిష్కారాలు జరిగాయి. అయితే ఇప్పటికీ అయిదారు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ కూడా పురోగతి సాధిస్తున్నాం' అని జైశంకర్ తెలిపారు. సరిహద్దు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధిని ప్రస్తావిస్తూ, బలగాలను త్వరితగతిన మోహరించేందుకు, చైనా కదలికలను సమర్థంగా ఎదుర్కొనేందుకు సైన్యానికి ఇప్పుడు అవకాశాలు మెరుగుపడ్డాయని చెప్పారు. సరిహద్దు ప్రాంతాల్లో అభివృద్ధిని వేగవంతం చేయడంతో అక్కడ సాయుధ బలగాలతోపాటు ప్రజారవాణా కూడా గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. మరోవైపు బంగ్లాదేశ్,నేపాల్, భూటాన్‌లతో అనుసంధానతను పెంచుతున్నట్లు తెలిపారు. భూటాన్-అస్సాంల మధ్య రైలు సేవల కోసం చర్చలు జరుపుతున్నట్లు జైశంకర్ చెప్పారు.

## ఎయిమ్స్‌లో అగ్నిప్రమాదం..



**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లోని ఎమర్జెన్సీ వార్డులో సోమవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం జరిగింది. 12 గంటల సమయంలో ఎయిమ్స్ నాలుగో అంతస్తుల నుంచి మంటలు చెలరేగాయి. ఈ అంతస్తులోని ఎండోస్కోపిక్ ఎమర్జెన్సీ వార్డులో మొదటగా మంటలు వచ్చాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నాయి. ఘటన జరిగిన గంట తర్వాత మంటలు అదుపులోకి వచ్చినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. ప్రధాన భవనంలోని రెండో అంతస్తులో ఈ ఘటన జరిగినట్లు పేర్కొంది. ఇది ఎండోస్కోపీ గదిలో జరిగింది. రోగులందరినీ ఖాళీ చేయించారని నివేదికలు చెబుతున్నాయి. ఎయిమ్స్ ఎమర్జెన్సీ వార్డు నుంచి ఉదయం 115.54 గంటలకు అగ్నిమాపక కాల్ వచ్చిందని, మంటలను ఆర్పేందుకు మొత్తం 8 ఫైర్ టెండర్లు నిమగ్నమై ఉన్నాయని ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ అతుల్ గార్గ్ తెలిపారు. ఆరు ఫైరింజర్లతో మంటలు అదుపులోకి తెచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతం మంటలు అదుపులో ఉన్నాయని, సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని డిఎఫ్ఎస్ తెలిపింది. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో రోగులు పరుగులు తీశారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని ఎయిమ్స్ అధికారులు తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు వచ్చాయని ప్రాథమికంగా అంచనా వేశారు.

## ఇమ్రాన్‌ను వేరే జైలుకు మార్చండి, హైకోర్టులో పిటిఐ పిటిషన్




**ఇస్లామాబాద్, ఆగస్టు7:** తోషఖానా కేసులో జైలు పాలైన పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను వేరే కారాగారానికి తరలించాలని పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ డిమాండ్ చేసింది. ఆయన్ను పంజాబ్ ప్రావిన్స్‌లోని అట్టోక్ జైలు నుంచి రావల్పిండిలోని అడియాలా జైలుకు తరలించాలని కోరుతూ ఇస్లామాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆయన గత నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అత్యున్నత సదుపాయాలు కలిగిన ఆడియాలా కారాగారానికి మార్చాలని విజ్ఞప్తి చేసింది. అంతేకాకుండా కుటుంబ సభ్యులు, న్యాయవాదులు, వ్యక్తిగత వైద్యుడు డా.ఫైజల్ సుల్తాన్ తరచూ ఇమ్రాన్‌ను కలిసేందుకు అనుమతించాలని కోరింది. పార్టీ అధ్యక్షుడిగా న్యాయవాదులు, కుటుంబసభ్యులతో సంప్రదింపులు జరిపే హక్కు ఆయనకు ఉంటుందని పేర్కొంది. ఇమ్రాన్‌ఖాన్ సంపన్న కుటుంబంలో పుట్టినవారని, విదేశాల్లో ఉన్నత చదువులు చదివారని, అంతేకాకుండా పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా బాధ్యతలు వహించి దేశానికి పేరు తీసుకొచ్చారని పిటిఐ తన పిటిషన్‌లో గుర్తు చేసింది. ఆయన సామాజిక, రాజకీయ స్థాయిని దృష్టిలో పెట్టుకుని జైల్లో సదుపాయాలు కల్పించాలని కోరింది. తోషఖానా కేసులో ఇస్లామాబాద్ హైకోర్టును ఆశ్రయించింది. పాక్ ప్రముఖులు ఎవరైనా ఉన్నత పదవుల్లో ఉండి విదేశాల నుంచి బహుమతులు అందుకుంటే పదవి నుంచి వైదొలగిన తర్వాత వాటిని తోషఖానాలో జమచేయాల్సి ఉంటుంది. లేదంటే నిబంధనల ప్రకారం నిర్దేశించి ధర చెల్లించి వాటిని సొంతం చేసుకోవచ్చు. కానీ ఇమ్రాన్‌ఖాన్ మాత్రం చాలా తక్కువ ధర చెల్లించి వాటిని తన వద్దే ఉంచుకున్నారని, మరికొన్నింటిని తోషఖానాకు తెలియకుండా విదేశాల్లోనే అమ్మేశారని ఆరోపణలు ఉన్నాయి. మొత్తంగా దాదాపు 11.9 కోట్ల పాకిస్తాన్ రూపాయల విలువైన బహుమతులను చాలా తక్కువ మొత్తంలో చెల్లించి తీసుకున్నారన్నది ఆరోపణ. దీని పైనే కోర్టు తీర్పు వెలువరించింది.

## 50యేళ్లలో చంద్రుడిపైకి తొలి ల్యాండర్.. ఖాళీ కానున్న రష్యా గ్రామం!



**మాస్కో, జులై 7:** దాదాపు 50 యేళ్ల తర్వాత చంద్రుడిపైకి మళ్లీ ల్యాండర్‌ను పంపించేందుకు రష్యా సిద్ధమైంది. ఆగస్టు 11న ఆ దేశ అంతరిక్ష పరిశోధనా సంస్థ రోస్‌కాస్మోస్ ఈ ప్రయోగం చేపట్టనుంది. అయితే ఇందుకోసం రష్యా ఓ గ్రామాన్ని ఖాళీ చేయించనున్నట్లు తెలుస్తోంది. మాస్కోకు తూర్పున 3,450 మైళ్ల దూరంలోని వోస్టోక్నీ కాస్మోడ్రోమ్ ప్రాంతంలో ఈప్రయోగం జరగనుంది. సోయుజ్-2 ఫ్రిగేట్ బూస్టర్‌ను మోసుకుని లూనా-25 నింగిలోకి దూసుకెళ్లనుంది. అయితే ఈప్రయోగంలో రాకెట్ బూస్టర్లు, ల్యాండర్ నుంచి విడిపోయిన తర్వాత అవి భూమిపైకి పడనున్నాయి. ఇవి ఉమల్టా, ఉస్టా మఖ్, రేపికన, తస్టాఖ్, సగ్నార్ నదులు, బుకేయా నదిలోని షెల్ఫ్ క్రాసింగ్ ప్రాంతాల్లో పడే అవకాశం ఉన్నట్లు అంచనా వేశారు. దీంతో ముందు జాగ్రత్త చర్యగా ప్రయోగ వేదికకు ఆగ్నేయం వైపునున్న షక్తిన్‌స్కీ గ్రామంలో ప్రజలను ఖాళీ చేయిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఆగస్టు 11వ తేదీ తెల్లవారుజామునే ఆ ప్రాంత ప్రజలను ఖాళీ చేయించనున్నట్లు తెలుస్తోంది. 1976 తర్వాత రష్యా చేపడుతున్న తొలి లూనార్ ప్రయోగం ఇది. తొలిసారి జాబిల్లిపై దక్షిణ ధ్రువంలో దీన్ని ల్యాండ్ చేసేలా రూపొందించారు. చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ టెక్నాలజీస్ అభివృద్ధి, జాబిల్లి ఉపరితలంపై పరిశోధనలు, అక్కడి వనరుల జాడను గుర్తించేందుకు ఈ ప్రయోగం చేపడుతున్నట్లు రోస్‌కాస్మోస్ వెల్లడించింది. లూనా-25 కేవలం ల్యాండర్ మిషన్ మాత్రమే. కేవలం 30 కేజీల పేలోడ్‌ను మోసుకెళ్తోంది. ఇందులో చంద్రుడిపై మట్టి ఆనవాళ్లను సేకరించేందుకు అవసర మయ్యే రోబోటిక్ చేతులు, డ్రిల్లింగ్ హార్డ్‌వేర్‌తో పాటు ఇతర శాస్త్రీయ పరికరాలను దీంతోపాటు పంపించనున్నారు. ఇది సురక్షితంగా చంద్రుడి ఉపరితలంపై ల్యాండ్ అయితే యేడాది పాటు అక్కడ విధులు నిర్వర్తించనుంది.

## కార్చిచ్చును ఆర్పేందుకు వెళ్లి.. ఢీకొన్న హెలికాప్టర్లు



**కాలిఫోర్నియా, జులై 7:** కాలిఫోర్నియాలో హెలికాప్టర్ ప్రమాదం చోటు చేసుకుంది. అడవిలో కార్చిచ్చును ఆర్పేందుకు వెళ్లిన రెండు హెలికాప్టర్లు పరస్పరం ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందినట్లు తెలిసింది. కాలిఫోర్నియాలోని కాబాజోన్ ప్రాంతంలో ఆదివారం కార్చిచ్చు వ్యాపించింది. దాన్ని ఆర్పేందుకు కాలిఫోర్నియా అటవీ, అగ్నిమాపక సంరక్షణ విభాగం రెండు హెలికాప్టర్లను రంగంలోకి దింపింది. మంటలను అదుపు చేసే క్రమంలో దట్టమైన పొగ కారణంగా హెలికాప్టర్లు ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నట్లు కాలిఫోర్నియా అటవీ, అగ్నిమాపక సంరక్షణ విభాగం ప్రతినిధి రిచర్డ్ కోర్డోవా తెలిపారు.' మంటలను ఆర్పే క్రమంలో రెండు హెలికాప్టర్లు పరస్పరం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించాం. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఎయిర్ ఎమర్జెన్సీ సహాయక బృందాలు ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. ఈ ఘటనలో ఎంతమంది మృతి చెందారనే దానిపై స్పష్టమైన సమాచారం లేదు. ప్రమాద సమయంలో హెలికాప్టర్లలో ఉన్న సిబ్బంది వివరాలు సేకరిస్తున్నాం' అని రిచర్డ్ వెల్లడించారు.

## అదో 'బోగస్' పిటిషన్: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** ప్రభుత్వ పథకాలలో వేల కోట్ల అవినీతి జరిగిందని తమిళనాడు మంత్రి పళనివేల్ త్యాగరాజన్ గొంతు మాదిరిగా ఉన్న ఓ ఆడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన విషయం విదితమే. ఇప్పటికే దీనిపై విపక్ష పార్టీలు మండిపడుతుండగా, ఇదే ఇప్పుడు సుప్రీంకోర్టుకు చేరింది. అయితే ఈ ఆడియో క్లిప్పుల వ్యవహారంపై న్యాయ విచారణ జరపాలని దాఖలైన పిటిషన్‌ను భారత సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఆ పిటిషన్‌ను' బోగస్'గా పేర్కొన్న సుప్రీం ధర్మాసనం, న్యాయస్థానాన్ని రాజకీయ వేదికగా మార్చలేమని స్పష్టంచేసింది. తమిళనాడు మంత్రి పళనివేల్ త్యాగరాజన్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పరిశీలించింది.' ఇది కచ్చితంగా బోగస్ పిటిషన్. ముఖ్యమంత్రి కుటుంబాన్ని ఉద్దేశిస్తూ తమిళనాడు ఆర్థికశాఖ మాజీ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తున్నారు. ఇందుకు ఆధారాలేవీ లేవు. ఇది కేవలం వినికిడి సాక్ష్యం మాత్రమే' అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ పేర్కొన్నారు. ఆడియో క్లిప్‌ల కారణంగానే మంత్రి త్యాగరాజన్ శాఖను మార్చారని పిటిషనర్ ప్రనేష్ రాజమాణిక్కం సుప్రీం ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఒకవేళ అది ఆయన గొంతు కాకుంటే ఎందుకు ఆయన మంత్రిత్వశాఖను మార్చారు? అనే ప్రశ్నను లేవనెత్తారు. తాను తమిళనాడు ఓటరునని, ఆ నిర్ణయాలకు గత కారణాలను తెలుసుకోవడంతోపాటు న్యాయ విచారణను కోరే స్వేచ్ఛ ఉందన్నారు. దీనిపై స్పందించిన సుప్రీం ధర్మాసనం, మంత్రిత్వశాఖల మార్పు అంశాల జోలికి న్యాయస్థానం వెళ్లదని స్పష్టం చేసింది.' మీ దగ్గర ఏం ఆధారాలున్నాయి? కేవలం కొన్ని ఆడియో క్లిప్పుల ఆధారంగా న్యాయవిచారణ జరగాలని అడుగుతున్నారు? దీన్ని రాజకీయ వేదికగా ఉపయోగించుకోలేం. పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నాం' అని సిజెఐ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. అనంతరం ఆ ఆడియో క్లిప్పులను సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు పంపించేలా ఆదేశించాలని కోరినప్పటికీ అందుకు కూడా సుప్రీంకోర్టు నిరాకరించింది.

# తుపాను ముప్పుతో మూడేళ్లలో 300 మంది మృతి

## అగ్రస్థానంలో బెంగాల్, తర్వాతి స్థానాల్లో గుజరాత్, మహారాష్ట్ర



**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** భారత్‌లో గడచిన మూడేళ్లుగా వచ్చిన తుపానుల వల్ల సుమారుగా 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. తూర్పువైపు నున్న పశ్చిమబెంగాల్ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉంటే ఆ తర్వాతస్థానాలు గుజరాత్; మహారాష్ట్రలు నమోదయ్యాయి. వివిధ అధ్యయనాలను చూస్తే భారత్ తరచూ వస్తున్న ప్రకృతి వైపరీత్యాలకు నిలయంగా మారుతోంది. 2020 జనవరి నుంచి 2023 జూన్ వరకూ మొత్తం 13 తుపానులు భారత కోస్తాతీరాన్ని చుట్టుముట్టాయి. వీటిలో తొమ్మిది తుపానులు బంగాళాఖాతంలోని తూర్పుప్రాంతంనుంచే వచ్చాయి. మిగిలినవి అరేబియా సముద్రంలోని పశ్చిమబేసిన్ నుంచి వచ్చాయి. 1819నుంచి2019 వరకూ చరిత్రాత్మక వైపరీత్యాల అధ్యయనాలనుంచి చూస్తే ఉత్తర హిందూ మహాసముద్రంలో కూడా తుపానులు ఎక్కువ సంభవించాయి. ప్రత్యేకించి భారత్‌లోని దక్షిణాదిలో ఉన్న ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తూర్పువైపున ఉన్న పశ్చిమబెంగాల్, ఉత్తరకోస్తాలోని ఒడిశారాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి కూడా ఎక్కువ తుపానులకు లోనవుతున్నాయి. ఇతర కోస్తా రాష్ట్రాలకంటే ఈ రాష్ట్రాలకే ప్రకృతి వైపరీత్యాల ముప్పు ఎక్కువ యిందని అధ్యయనాల్లో తేలింది. 2020లో సూపర్‌తుపాను అంఫన్ తూర్పుకోస్తాను కుదిపేసింది. మరో మూడు అతితీవ్ర తుపానులు కూడా సంభవించాయి. ఎన్‌డిఎంప్లాన్‌ప్రకారం 7516 కిలోమీటర్ల నిడివి ఉన్న కోస్తా భారత్‌లో తరచూ ఈ ఉపద్రవాలు సంభవిస్తున్నాయి. వాతావరణశాఖ ఇందుకు సంబంధించి అధ్యయనాలు నిర్వహించింది. మొత్తం 96 జిల్లాలకు తుపాను ముప్పు ఎక్కువ ఉంటుందని తేల్చింది. 72 జిల్లాలో కోస్తా తీరం వెంబడి జిల్లాలుంటే మరో 24 జిల్లాలు కోస్తాకిందకు రాకపోయినా తరచూ ముప్పునకు గురవుతున్నాయి. కోస్తాకు వందకిలోమీటర్ల నిడివి ఉన్న ప్రాంతాలన్నింటినీ తుపాను పీడిత ప్రాంతాలుగా అభివర్ణించారు. 2020 నుంచి 2022 వరకూ 299 మంది మరణించారు. 2020లో 119మంది, 2021లో 174, 2022లో ఆరుగురు మరణించినట్లు తేలింది. మరణాల్లో బెంగాల్‌లో కుమ్మక్కవమందిచనిపోయారు. గుజరాత్‌లో 79, మహారాష్ట్రలో 56 మందిచనిపోయారు. ఇక తుపాన్లకారణంగా తమిళనాడులో 18, ఆంధ్రప్రదేశ్‌లో 16, కేరళలో తొమ్మిది, కర్ణాటకలో ఎనిమిది, తెలంగాణ, జార్ఖండ్‌లలో ముగ్గురుచొప్పున బీహార్, పుదుచ్చేరిలలో ఒక్కొక్కరుచొప్పున చనిపోయారు. తుపాను ముప్పుతో చనిపోతున్న వారి సంఖ్య గణనీయంగా తగ్గుతున్నదని కేంద్ర మంత్రి కిరెన్‌రిజిజు ఇటీవలే పార్లమెంటులో చెప్పారు. అంతేకాకుండా తుపాను ముప్పును ముందుగానే పసిగట్టి హెచ్చరించేందుకువీలుగా కేంద్రం జాతీయ తుపాను సమస్యల అతిక్రమణ ప్రాజెక్టు (ఎన్‌సిఆర్‌ఎంపి)ని ప్రారంభించినట్లు కూడా ఆయన తెలిపారు.

## ఆస్కార్ విజేతకు బొమ్మన్ దంపతుల లీగల్ నోటీస్





**చెన్నై, ఆగస్టు 7:** ఆస్కార్ విజేత ది ఎలిఫెంట్ విష్పరర్స్ దర్శకురాలు కార్తికి గోంజాల్వేస్‌కు బొమ్మన్ బెల్లీ దంపతులు రూ.2కోట్లలీగల్‌నోటీస్ పంపించారు. ప్రాజెక్టు చిత్రీకరించే సమయంలో అన్ని విధాలుగా సాయం చేస్తానంటూ కార్తీకి మాటిచిందని, అయితే ఇప్పటికీ వాటిని నెరవేర్చలేదని నోటీస్‌లో వారు వివరించారు. ఇల్లు, వాహనం, బెల్లి మనవరాలు చదువుకు కావాల్సిన సాయంతోపాటు సినిమాలో నటించినందుకుగాను వసూళ్ల నుంచి కొత్తమొత్తాన్ని ఇస్తానని కార్తికి తమకు చెప్పారని అయితే ఆమె ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. ఆస్కార్ వచ్చిన తర్వాత దేశప్రధాని, తమిళనాడు ముఖ్యమంత్రినుంచి ఆమె పురస్కారాలు అందుకున్నారని తమకు మాత్రం మొండిచేయి చూపించారంటూ లీగల్‌నోటీసులో పేర్కొన్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా ఈ విషయమై స్పందించమంటూ ఓ మీడియా సంస్థ బొమ్మన్‌ను సంప్రదించగా కోర్టులో కేసు ఉన్నందువల్ల తాను మాట్లాడకూడదని, అవసరం అయితే తమ న్యాయవాదిని సంప్రదించమని తెలిపారు. తమిళనాడులోని మధుమలై రిజర్వు ఫారెస్ట్‌లో మావటిగా పనిచేస్తున్న బెల్లీ, బొమ్మన్ దంపతుల వాస్తవ జీవనం ఆధారంగా ది ఎలిఫెంట్ విష్పరర్స్ అనే లఘుచిత్రం రూపొందించారు. రఘు, అమ్ము అనే రెండు అనాథ ఏనుగుపిల్లలు వాటిని ఆదరించిన ఈ దంపతులే పాత్రధారులుగా ఈకథ రూపుదిద్దుకుంది. దర్శకురాలి కార్తికి గోంజాల్వేస్ ఈకథను తెరకెక్కించారు. గునీత్ మోగ్నాని నిర్మాతగా ఉనానరు. 42 నిమిషాల నిడివి ఉన్న ఈ చిత్రం ఆస్కార్ 2023లో ఉత్తమ లఘుచిత్రంగా అవార్డుసాధించింది. అవార్డు అనంతరం కార్తికి తమను పట్టించుకోవడంలేదని బొమ్మన్, బెలీల్లలు తీవ్ర ఆరోపణలు చేసారు. తమవల్లనే ఆస్కార్ వచ్చినప్పటికీ సన్మానసభల్లో ఆ అవార్డును పట్టుకోనివ్వలేదన్నారు. ఈ డాక్యుమెంటరీ తర్వాత ప్రశాంతత కోల్పోయా మంటూ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో కూడా వారు ఆవేదన వ్యక్తంచేసారు. వీరి ఆరోపణలపై నిర్మాణసంస్థ స్పందించింది. ఈ దంపతుల మాటల్లో ఎలాంటి నిజంలేదని వివరించింది. ఈనేపథ్యంలోనే వీళ్లు చిత్రదర్శకురాలికి లీగల్ నోటీసులు పంపించినట్లు తెలుస్తోంది.

# తొమ్మిదేళ్లలో 14.56 లక్షలకోట్ల రానిబాకీల రద్దు

**పార్లమెంటులో సభ్యుల ప్రశ్నలకు ఆర్థిక మంత్రి లిఖితపూర్వక జవాబు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** బ్యాంకులు 2014-15 ఆర్థిక సంవత్సరంనుంచి సుమారు 14.56 లక్షల కోట్ల మొండి బకాయిలు అలాగే రానిబాకీలను రద్దుచేసినట్లు పార్లమెంటుకు ఆర్థికశాఖ నివేదిక ఇచ్చింది. మొత్తం 14,56,226 కోట్లలో ఎక్కువశాతం భారీ పరిశ్రమలు, సేవలరంగాలకే ఉన్నాయి. ఈ మొత్తం 7,40,968 కోట్లవరకూ ఉన్నాయి. వాణిజ్య బ్యాంకులు గరిష్టంగా 2,04,668 కోట్లు ఈ రద్దు చేసిన రుణాలనుంచి రికవరీ చేసాయి. వాటిలో కార్పొరేట్‌రుణాలుకూడా ఉన్నాయని కేంద్రం ప్రకటించింది. కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి భగవత్‌కరద్‌మాట్లాడుతూ 2014 ఏప్రిల్‌నుంచి 2023 మార్చివరకూ ఈరుణాల రద్దుకొనసాగిందన్నారు. ప్రైవేటురంగ బ్యాంకుల్లో రుణాలు, అడ్వాన్సులు 1.25శాతంగా రద్దయ్యాయని, 2018లో నుంచి 2022-23కు సంబంధించి 1.57శాతంగా ఉందని అన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల పరంగా చూస్తే రెండుశాతం, 1.12శాతంగా ఉందని ఆర్థిక మంత్రి వివరించారు. నిరర్థక ఆస్తులను గణనీయంగా తగ్గించేందుకు రికవరీలను ఆర్బీఐ కట్టుదిట్టం చేసిందని చెప్పారు. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో స్థూల నిరర్థక ఆస్తులు 2018 మార్చి నాటికి 8.96 లక్షలకోట్లవరకూ ఉన్న ఎన్పీయేలు 2023 మార్చినాటికి 4.28 లక్షలకోట్లకు తగ్గినట్లు తెలి పారు. అలాగే డెట్ రికవరీ ట్రిబ్యునళ్ల పరిధిని కూడా పదిలక్షల నుంచి 20 లక్షలకు పెంచామని, డిఆర్‌టిలు అత్యధిక విలువలున్న కేసులపై ఎక్కువ ఫోకస్ పెంచాలని సూచించామని, బ్యాంకులు, ఆర్థికసంస్థల పరంగా రికవరీలకు ఎక్కువ ఉండాలని ఆదేశాలిచ్చినట్లు తెలిపారు.

జాతీయ స్థిరాస్తి పునర్వ్యవస్థీకరణ కంపెనీ లిమిటెడ్‌ను ఇందుకోసం ఏర్పాటు చేసామని, సమస్యాత్మక ఆస్తులు 500 కోట్లకు పైగా ఉన్న వాటిని ఈ సంస్థ పరిష్కరిస్తుందని ఆర్థిక మంత్రి వివరించారు. అలాగే ఈసంస్థ జారీచేసిన బ్యాంకు సెక్యూరిటీ పత్రాలకు కేంద్రం 30,600 కోట్ల గ్యారంటీ ఇచ్చేవిధంగా ఆమోదం తెలిపిందన్నారు. భారతీయ స్టేట్‌బ్యాంకు బేసెల్3 ఆధారిత మొదటి అదను శ్రేణి బాండ్లను 20 వేల కోట్లమేరకు జారీచేస్తోందని, రెండోశ్రేణిరకం బాండ్లను 10వేల కోట్లు, మౌలికవనరుల బాండ్లు మరో 20 కట్లోరూపాయలవరకూ బ్యాంకు ఈ ఆర్థికసంవత్సరంలోనే జారీచేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే బ్యాంకులు నగదురిజర్వు రేషియో, చట్టబద్ధతకలిగిన ద్రవ్యనిష్పత్తినుంచి మినహాయింపు పొందాయని, మౌలికవనరుల రంగాలకు సంబంధించి జారీచేసే దీర్ఘకాలిక బాండ్లపరంగా కూడా మినహాయింపులిచ్చినట్లు తెలిపారు. ప్రధానమంత్రిమ ఉద్రాయోజనను 2015 ఏప్రిల్ ఎనిమిదవ తేదీ ప్రారంభించామని, దేశవ్యాప్తంగా అమలుచేసినట్లు తెలిపారు.

2023 జూన్ చివరినాటికి 42.20 కోట్లరుణాలు ఇచ్చామని, వీటి విలువ 24.34 లక్షలకోట్లను మంజూరు చేయగలిగినట్లు ఆర్థికశాఖ సహాయ మంత్రి వివరించారు.

## ట్రాఫిక్‌సమస్యలతో ఏటా రూ.19,725 కోట్లనష్టం: బెంగళూరు నగరంపై నిపుణుల కమిటీ సర్వే

**బెంగళూరు, ఆగస్టు 7:** దేశ ఐటి రాజధానిగా ఉన్న బెంగళూరులోట్రాఫిక్‌ను దాటుకుని గమ్యస్థానాలు చేరాలంటే కొన్ని గంటలు పడుతోంది. ఈపరిస్థితిపై నెటిజన్లే తాము ఎదుర్కొన్న అనుభవాలు సోషల్ మీడియాలో పంచుకుంటుండటంచూస్తున్నాం. ట్రాఫిక్ అంతరాయాలు, సిగ్నళ్లవద్ద వేచి ఉండటం వంటి వాటివల్ల సమయం, ఇంధనం వృధాకావడంతో బెంగళూరునగరానికి ఏటా 19,725 కోట్లునష్టం వస్తోంది. ట్రాఫిక్ నిపుణుడు ఎంఎన్‌శ్రీహరి ఆయన బృందం నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడి అయింది. రోడ్లప్రణాళిక, ఫ్లై ఓవర్‌ట్రాఫిక్‌మేనేజ్‌మెంట్; మౌలిక సదుపాయాల లోటు వంటి అంశాలను పరిశీలించిన మీదట ఈ విషయం వెల్లడించింది. దాదాపు పూర్తిస్థాయిలోపనిచేసే 60 ఫ్లై ఓవర్లు ఉన్నప్పటికీ బెంగళూరు నగరం ఏటా దాదాపు రూ.20వేల కోట్ల రూపాయలు భారీనష్టం చవిచూస్తోందని ఆ బృందం వెల్లడించింది.కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ఇటీవల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసారు. బెంగళూరు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ ఇక్కట్ల గురించి వివరించారు.

## డేటా పరిరక్షణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** దేశ పౌరుల హక్కులను బలోపేతంచేయడంతోపాటు వ్యక్తిగత సమాచార దుర్వినియోగానికి పాల్పడే కంపెనీలపై కొరడా ఝుళిపించేందుకు వీలుగా తీసుకువచ్చిన డిజిటల్‌పర్సనల్ డేటా పరిరక్షణ బిల్లు 2023కి లోక్‌సభ ఆమోదం తెలిపింది. గతవారం ఈ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టగా సోమవారం చర్చనుచేపట్టారు. బిల్లుకు వ్యతిరేకంగా విపక్షాలు ఆందోళనచేసాయి. వారి నిరసనల మధ్యనే మూజువాణి పద్ధతిలో ఓటింగ్‌చేపట్టి బిల్లును ఆమోదించారు. భద్రతా కారణాలరీత్యా పౌరుల డేటాను వినియోగించుకునే అధికారం కేంద్రసంస్థలకు ఉంటుంది. వ్యక్తిగత సమాచార గోప్యతను ప్రాథమిక హక్కుగా గుర్తించాలని ఆన్‌లైన్ వేదికలు పౌరుల డేటాను అనుమతిలేకుండా వినియోగించుకోడాన్ని నిషేధించేలా చట్టంచేయాలని 2017లో సుప్రీంకోర్టు ఆదేశించింది. అది ఇప్పటికీ కార్యరూపంలోకి వచ్చింది. ఈ బిల్లుప్రకారం డిజిటల్‌యూజర్ల డేటా గోప్యతను కాపాడలేకపోయినా సమాచారదుర్వినియోగానికి పాల్పడినా సదరు కంపెనీలపై కనిష్టంగా రూ.50 కోట్లనుంచి గరిష్టంగా రూ.250 కోట్లవరకూ జరిమానా విధించే నిబంధనను పొందుపరిచారు.

## రాహుల్‌కు అదే ఇంటిని కేటాయించాలని కాంగ్రెస్ లేఖ



**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై అనర్హత వేటు తొలగిపోవడంతో ఆయన లోక్‌సభకు తిరిగివచ్చారు. ఎంపిగా ఆయన సభ్యత్వం పునరుద్ధరించిన నేపథ్యంలో గతంలో ఆయన ఖాళీచేసిన ఇంటిని తిరిగి ఆయనకు ఇస్తారా లేదా అనేదినిపై సందిగ్ధత నెలకొంది. రాహుల్‌పై అనర్హత వేటును ఎత్తివేస్తూ లోక్‌సభ సచివాలయం నోటిఫికేషన్ జారీచేసిన నేపథ్యంలో తుగ్లక్ రోడ్డులో గతంలో ఉన్ననివసించిన ఇంటిని తిరిగి కేటాయించాల్సిందిగా రాహుల్ తరపున పార్టీ సీనియర్‌నాయకుడు అధిర్‌రంజన్‌చౌదరి పార్లమెంట్‌హౌసింగ్ కమిటీకి లేఖరాసారు. కానీ నిబంధనల ప్రకారం రాహుల్ స్వయంగా లేఖరాస్తే ఇంటిని కేటాయించే అంశాన్ని పరిశీలిస్తామని కమిటీ పేర్కొంది. ఎంపిగా అనర్హత వేటు పొందిన తర్వాత ఆయన అధికారిక నివాసం ఖాళీచేసి 10 జనపథ్‌రోడ్డులోని సోనియా గాంధీ ఇంట్లో ఉంటున్నారు. మరోవైపు రాహుల్ ఆ ఇంటిని ఖాళీచేసిన తర్వాత ఆ ఇంటిని ఎవరికీ కేటాయించలేదు. తిరిగి రాహుల్‌కే ఆ ఇంటిని ఇస్తారని పార్టీ నేతలు చెపుతున్నారు. కానీ ఈ విషయంలో ప్రభుత్వ వర్గాలనుంచి ఎలాంటి స్పష్టతలేదు.



ప్రసంగిస్తున్న ఆల్ ఇండియా హోంగార్డు వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ పూర్వ చైర్మన్, జెఎసి చైర్మన్ సకినాల నారాయణ

## 14వేల మంది హోంగార్డులను పర్మినెంట్ చేయాలి: సకినాల

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న 14వేల మంది హోంగార్డులను పర్మినెంట్ చేయాలని ఆల్ ఇండియా హోంగార్డ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర పూర్వ చైర్మన్, జేఏసీ చైర్మన్ సకినాల నారాయణ డిమాండ్ చేశారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సకినాల నారాయణ మాట్లాడుతూ గతంలో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఆ దిశలో చర్యలు తీసుకోవాలని, చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అన్యాయంగా విధుల నుంచి తొలగించిన వారికి కోర్టు ద్వారా ఉత్తర్వులు తెచ్చుకున్నవారికి ఎలాంటి షరతులు లేకుండా విధుల్లోకి తీసుకోవాలని, రిటైర్‌మెంట్ అయిన వారికి డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను ఇవ్వాలని, గుడ్‌సర్వీస్ కింద రూ.10లక్షల రివార్డు ఇస్తూ రిటైర్‌మెంట్ చేయాలని, రిటైర్‌మెంట్ వయోపరిమితి 65 సంవత్సరాలకు పెంచాలని, మా న్యాయమైన సమస్యల విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి నష్టం లేదని, కాని రాష్ట్రంలోని హోంగార్డుల కుటుంబాలు రోడెక్కే పరిస్థితిని కొంత మంది నాయకులు, అధికారులు కుట్రలు చేస్తున్నారని, సిఎం కెసిఆర్ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ కార్యదర్శి రాజశేఖర్, నాయకులు చంద్రశేఖర్, సత్యనారాయణ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# దోషరహిత ఓటరు జాబితాను తయారుచేయాలి

● జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** దోష రహిత ఓటరు జాబితాను తయారీకి ఆర్ఓ, ఇఆర్ఓ, బిఎల్ఓలు చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ కమిషనర్ రోనాల్డ్‌రోస్ అధికారులకు సూచించారు. సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, ఆర్ఓలతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ సిఇఓ సర్వరాజ్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో ఓటింగ్ 100శాతం పెరగాలని నగర వ్యాప్తంగా పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించడానికి బిఎల్ఓలు, ఇఆర్ఓ, ఆర్ఓలు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు చేర్పులపై నియోజకవర్గాల వారీగా బిఎల్ఓలు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల సహకారంతో చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో కొత్త ఓటరు నమోదు, మరణించినవారు, చిరునామా మార్పు, ఫారం.6, ఫారం.7, ఫారం.8ల ద్వారా చర్యలు తీసుకునేందుకు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సహకరించాలన్నారు. ఇందుకుగాను ప్రతి కాలనీ, గేటెడ్ కమ్యూనిటీలలో ఒక ప్రత్యేకమైన రోజును ఓటు నమోదు కోసం కేటాయించి బిఎల్ఓలు ఆ కాలనీలలో నేరుగా ఆన్‌లైన్ ద్వారా నమోదుచేసేటి సంబంధిత రశీదు రిఫరెన్స్‌ల దరఖాస్తుదారులకు అందిస్తారన్నారు.ఓటరు నమోదుకు తప్పనిసరిగా మొబైల్‌నెంబరు, ఆధార్ నెంబర్లకు అనుసంధానం చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్ల వారీగా ఇంటినెంబర్ల డ్రాఫ్ట్‌ను ప్రచురణ చేస్తామన్నారు. ఓటర్లు ఓటర్ హెల్ప్‌లైన్, ఈకో వెబ్‌సైట్, ఎలక్షన్ కమిషనర్ టోల్ ఫ్రీ నెంబరు 1950 ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చునని తెలిపారు. ఫైనల్ ఓటరు జాబితాను ప్రతి పోలింగ్ స్టేషన్‌లో బిఎల్ఓ వద్ద వార్డు ఆఫీసు వద్ద అందుబాటులో ఉంచుతున్నామన్నారు. పోలింగ్ రోజు ఓటరు తమ పేరును ఓటరు జాబితాలో ఉండి భారత ప్రభుత్వం సూచించిన 12 గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి కలిగి ఉండాలన్నారు. ఓటర్లు తమ ఓటరు గుర్తింపు కార్డును నేరుగా ఆన్‌లైన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. ఓటరు జాబితాలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా ప్రత్యేకంగా క్యాంపేన్‌లతో పాటు రద్దీ ఉన్న ప్రదేశాలలో బస్‌డిపో, రైల్వే స్టేషన్లు, ప్రార్థన మందిరాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అసిస్టెంట్ జాయింట్ సిఈఓ సర్వరాజ్ అహ్మద్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటరు జాబితాను రూపొందించి ఓటర్లకు అందించాలన్నారు. ఓటరు జాబితాలో సాధారణంగా జరుగుతున్న ఏడు తప్పిదాలను ప్రత్యేక క్యాంపెన్ ద్వారా సరిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓటరు నివాసం ఉంటున్న పోలింగ్ బూత్ పరిధిలనే తమ ఓటును సరిచేయడం, లింగ మార్పు, అడ్రస్, వంటి తప్పిదాలను మార్పులు, చేర్పుల కోసం ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇఆర్ఓలు నిర్ణీత తేదీ, సమయాలలో నగర వ్యాప్తంగా ఉన్న కాలనీలు గేటెడ్ కమ్యూనిటీలలో ఓటరు నమోదుకు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల ద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యానర్లు, మొబైల్ వ్యాన్లు, స్వచ్ఛ ఆటోల ద్వారా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ ఆర్ఓ ఎన్నికల అధికారి శంకరయ్య, జాయింట్ కమిషనర్ మంగతాయారు, ఆర్ఓ, ఇఆర్ఓలు పాల్గొన్నారు.

# బిజెపి నిరంకుశ పాలనకు చెంపపెట్టు

రాహుల్‌గాంధీ ఎంపి సభ్యత్వ పునరుద్ధరణ ప్రజాస్వామ్య విజయం

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** 'రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరణ ప్రజాస్వామ్య విజయం, న్యాయం ఎప్పటికైనా గెలిచితీరుతుంది. బిజెపి నిరంకుశ వైఖరికి ఇది చెంపపెట్టు' అని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం పునరుద్దరించడం ప్రజాస్వామ్య విజయంగా రాష్ట్రం కాంగ్రెస్ నేతలు అభివర్ణించారు.

రాహుల్‌ను తిరిగి పార్లమెంట్‌కు సాదరంగా ఆహ్వానించామని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలిపారు. నాలుగు నెలల తరువాత పార్లమెంట్‌లో అడుగుపెట్టిన రాహుల్‌గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారని అనంతరం ఆయన హాల్‌లోకి రాగానే విపక్ష నేతలు ఆహ్వానించారని రేవంత్ వివరించారు. కాంగ్రెస్ నేతలు రాహుల్ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరించడంతో దేశవ్యాప్తంగా టపాకాయలు కాల్చి సంబురాలు చేసుకున్నారు.

10 జన్‌పథ్ వద్ద కాంగ్రెస్ శ్రేణులకు మిఠాయి పంపిణీ చేసిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే హర్షం వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీకి శిక్ష విధిస్తూ కింది కోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించడంతో లోక్‌సభ సెక్రటేరియట్ ఆయన సస్పెన్షన్ ఎత్తివేసి సభ్యత్వాన్ని పునరుద్ధరించడం శుభపరిణామని కాంగ్రెస్ నేతలు మల్లు రవి, జి.నిరంజన్, వి.హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, మహేష్‌కుమార్‌గౌడ్, మధుయాష్కీగౌడ్, కోదండరెడ్డి తదితరులు హర్షం తెలిపారు.

## ఇప్పట్లో వర్షాలు లేనట్టే

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** తెలంగాణలో ఇప్పట్లో వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. మరో వారం రోజుల పాటు వర్షాలు ఉండబోవని స్పష్టం చేసింది. రుతుపవనాలు నెమ్మదించినా ఈ నెల 15వ తేదీ వరకూ రాష్ట్రంలో భారీ వర్షాలు పడే అవకాశం లేనట్లు వెల్లడించింది. అయితే తెలంగాణలో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే వీలుందని, కానీ ఇది సాధారణం కంటే తక్కువగానే కురిసే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేసింది. కాగా మరోపక్క రాష్ట్రంలో చల్లటి వాతావరణం నెలకొంది. ఇటీవల ఉరుములతో కూడిన వర్షం కారణంగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. చాలా చోట్ల సాధారణ ఉష్ణోగ్రతల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో వారం రోజుల పాటు ఉదయం సమయాల్లో వాతావరణం ఇలాగే ఉండే వీలుందని వాతావరణ కేంద్రం చెబుతోంది.

## రికార్డు సృష్టించిన ఎస్‌బిఐ లాభాలు

తొలి త్రైమాసికంలో నికర లాభం రూ.16,884 కోట్లు

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లాభాలను సాధించడంలో రికార్డు సృష్టించింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో జూన్ నెలతో ముగిసిన మొదటి త్రైమాసికానికిగాను 16,884 కోట్ల రూపాయల నికర లాభంతో సరికొత్త రికార్డు నెలకొల్పింది. గత ఆర్థిక సంవత్సరం 2022-23లో ఇదే కాలానికి 6,068 కోట్ల రూపాయల మేర నికర లాభం రాగా, దాంతో పోలిస్తే ఈ ఏడాది దాని కంటే రెండింతలకు పైగా 178 శాతం చొప్పున నికర లాభంలో వృద్ధి కనపరచింది. గత నెలతో ముగిసిన మూడు నెలల కాలానికిగాను బ్యాంక్ ఏకీకృత నికర లాభం 18,537 కోట్ల రూపాయలు కాగా, ఆదాయం 1,32,333 కోట్ల రూపాయలుగా నమోదైంది. ఈ ఏడాది ఏప్రిల్ నుండి జూన్ నెల వరకూ బ్యాంక్ మొత్తం ఆదాయం 1,08,039 కోట్ల రూపాయలకు పెరిగింది. గత ఏడాది ఇదే కాలానికి గడించిన రాబడి 74,989 కోట్ల రూపాయలుగా నమోదైంది. ఇక బ్యాంక్ స్థూల వడ్డీ ఆదాయం 95,075 కోట్ల రూపాయలకు చేరింది. గత ఏడాది ఇదే కాలానికి 72,676 కోట్ల రూపాయలుగా ఉంది. నికర వడ్డీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 24.7 శాతం వృద్ధితో 38,905 కోట్ల రూపాయలుగా, నికర వడ్డీ మార్జిన్ 0.24 శాతం పెరుగుదలతో 3.47 శాతానికి ఎగబాకింది. కాగా, ప్రధానంగా మొండి బాకాయిలు తగ్గడంతో పాటు, వడ్డీ ఆదాయం పుంజుకోవడం ద్వారా నికర లాభం భారీగా పెరుగుదలకు దోహదపడిందని బ్యాంక్ వర్గాలు వెల్లడించాయి.

## సమ్మె విరమిస్తాం.. సమస్యలు పరిష్కరించండి

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో పంచాయతీల ఉద్యోగ, సిబ్బంది జెఎసి ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీల సిబ్బంది సమ్మె ఒక కొలిక్కి వచ్చింది. మా సమస్యలు పరిష్కరించండి...సమ్మె విరమిస్తామని అంటూ మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి నేతృత్వంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఏసి ఆధ్వర్యంలో పలువురు ప్రతినిధులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కోరారు. సోమవారం మంత్రుల నివాసంలో కలిసి మంత్రితో మాట్లాడారు. ఈసందర్భంగా వారు తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ముందుగా సమ్మె విరమించిన తరువాత విధుల్లో చేరాలని, ఆ తరువాత సమస్యల గురించి చర్చిద్దామని తెలిపారు. అయితే ముందుగా సాధారణ డిమాండ్‌లను పరిశీలించి పరిష్కరిస్తానని, ఆర్థిక పరమైన అంశాలను సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకుని వెళ్లనున్నట్లు తెలిపారు.

# ధరణితో దళారిగా అవతరించిన ప్రభుత్వం

● లోపాలపై నోరు మెదపని కెసిఆర్

● ఇటువంటి దుర్మార్గపు సిఎంను చూడలేదు

● కాంగ్రెస్ సభ్యుల పట్ల మంత్రి కెటిఆర్ వైఖరి గర్హనీయం

● కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ధరణి వ్యవస్థతో ప్రభుత్వం, అధికార యంత్రాంగం దళారీగా మారిందని కిసాస్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి ఆరోపించారు. గాంధీభవన్‌లో సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ ధరణి బాధ్యతలు ఒక డిఫాల్ట్ అయిన కంపెనీకి ఇచ్చారని ఆయన విమర్శించారు. ధరణిలోని లోపాలవల్లే అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో ఎమ్మార్వో, రైతు సజీవ దహనం అయ్యారని ఇంత జరిగినా ధరణి లోపాలపై కేసిఆర్ నోరు మెదపలేదని నిందించారు. భూములు సర్వేచేయాలి టైటిల్ గ్యారంటీ చట్టం చేయాలని కేంద్రం చెబుతున్నది కాని అవి చేయకుండా కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దళారి వ్యవస్థ వస్తుందని కెసిఆర్ వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇందిరాగాంధీ ఇచ్చిన డి పట్టా భూములు అమ్ముకోవద్దని చట్టం వుంటే దానిని పేదలు కొంటే క్రమబద్ధీకరణ చేయడానికి వెసులుబాటు కల్పించింది మీరు కాదా అని ఆయన ప్రశ్నించారు.



గాంధీభవన్‌లో సోమవారం మీడియాతో మాట్లాడుతున్న కిసాస్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

హైదరాబాద్‌లో పేదల వద్ద భూమి గుంజుకొని 300 గజాలు వారికి ఇచ్చి మిగితా ఎకరం భూమిని వంద కోట్లకు విక్రయిచే కెసిఆర్‌లాంటి దుర్మార్గపు ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడు చూడలేదని ఆయన ఆక్షేపించారు. కేశవపల్లిలో 2వేల ఎకరాల భూమిని వ్యాపార సంస్థకు విక్రయించి అందులో బిఆర్ఎస్ నాయకులు వాటా తీసుకున్నారని ఆయన ఆరోపించారు. పంట నష్టపరిహారం ఇవ్వాలని వినతిపత్రం ఇచ్చామని క్యాబినెట్ లో ప్రస్తావించలేదని ఆయన అన్నారు. పంటల నష్టంపై కెసిఆర్ కానీ ఎవరుహామీ ఇవ్వలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని ఎత్తివేస్తారని చేస్తున్న ప్రచారం ప్రజలను తప్పుదారి పట్టించడమే. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడం ఎన్నికల ఎత్తుగడగా ఆయన అభివర్ణించారు. మునిసిపల్ పరిపాలన ఐటీ మంత్రి తారకరామారావు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను అవమానపరచడం అప్రజాస్వామికమని ఆయన అన్నారు.

## భూపాపల్లిలో లారీ బీభత్సం

వాహనాలు, వ్యక్తిపైకి దూసుకెళ్లిన వైనం

ఒకరి మృతి.. 8 ద్విచక్రవాహనాలు ధ్వంసం



**భూపాలపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** లారీ బీభత్సం సృష్టించింది. అతివేగంగా వెళ్లి ఓ వ్యక్తిని, అలాగే 8 ద్విచక్రవాహాలను, రెండు కార్లపైకి దూసుకెళ్లింది. ఈ ఘటన సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌సెంటర్‌లో మధ్యాహ్న సమయంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కాళేశ్వరం వైపు నుంచి భూపాలపల్లి మీదుగా పరకాల వైపునకు వెళ్తున్న ఏపీ24-4447 అనే నెంబర్ గల లారీ టైర్ పగిలిపోయి ఒక్కసారిగా రోడ్డు పక్కన గల వాహనాలపైకి దూసుకెళ్లింది. ఇదే సమయంలో అక్కడే ఉన్న భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని వెలిశెట్టి రంజిత్ (32) అనే వ్యక్తిని కూడా ఢీకొట్టగా బైకుకు, లారీకి మద్యలో సదరు వ్యక్తి ఇరుక్కుపోయి తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడకు చేరుకొని లారీ కింద ఇరుక్కున్న వ్యక్తిని తీసేందుకు క్రేన్‌ను తీసుకొచ్చి సహాయ చర్యలు చేపట్టారు. సుమారు రెండు గంటల పాటు అతన్ని బయటకు తీసేందుకు శ్రమించారు. ఆ తదుపరి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.యి మృతి చెందాడు తొలుత జిల్లా కేంద్రంలో చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు పంపించారు. రంజిత్ చికిత్స పొందుతూ మృతి చెందాడు కాగా, మృతుడు రంజిత్ కేటీపీపీలో ఆర్టిజన్ కార్మికుడుగా పని చేస్తున్నాడు. గత ఆరు నెలల క్రితం ఆయనకు వివాహమైంది. ఇదిలా ఉంటే.. ఈ ప్రమాదానికి కారణంగా లారీ డ్రైవరేనని, మద్యం మత్తులో ఉండటం మూలంగానే ఈ ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు చర్చించుకున్నారు.ఘటన స్థలాన్ని డీఎస్పీ రాములు, సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్సై శ్రావణ్‌కుమార్‌లు పరిశీలించారు. సీఐ, ఎస్సైలు దగ్గరుండి సహాయక చర్యలు చేపట్టి.. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూశారు.

## టీచర్ల బదలీలు, పదోన్నతుల కేసు మళ్లీ వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 7:** టీచర్ల బదలీలు, ప్రమోషన్లకు సంబంధించిన కేసు సోమవారానికి కొలిక్కి వస్తుందని భావించిన టీచర్లు నిరాశకు గురయ్యారు. ఈ కేసు మళ్లీ వాయిదా పడటంతో ఉపాధ్యాయ వర్గం తీవ్ర అసంతృప్తితో ఉంది. స్టే వెకేట్ అయి టీచర్ల బదిలీలు,పదోన్నతులకు ఇక లైన్ క్లీయర్ అవుతుందని అనుకున్నారు. కోర్టు స్టే పొడిగిస్తూ మరో వారం రోజుల పాటు కేసును హైకోర్టు వాయిదా వేయడంతో టీచర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు ఈ కేసు వాయిదా పడుతూ వస్తోంది. ఈలోపు ఎన్నికల కోడ్ వస్తే ఎలా? అని టీచర్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ జీవో నెం.5ను విడుదల చేసి టీచర్ల బదిలీలు, పదోన్నతులకు ప్రక్రియ గతంలోనే మొదలు పెట్టిన విషయం తెలిసిందే. అయితే ఈ జీవోకు చట్టబద్ధత లేదని,స్పౌజ్ పాయింట్లపై,టీచర్ సంఘాల ప్రతినిధులకు ఇచ్చిన స్పెషల్ పాయింట్లు తదితర అంశాలపైన కొంత మంది ఉపాధ్యాయులు హైకోర్టులో వేర్వేరుగా పిటీషన్లు దాఖలు చేశారు. వాటిపై విచారణను హైకోర్టు గత నాలుగైదు నెలలుగా చేపడుతోంది. కాగా, అసెంబ్లీ ఆమోదం పొందని, చట్టబద్ధతలేని జీవో నెం.5 ద్వారా ఏ విధంగా ప్రమోషన్లు, బదిలీలు చేపడతారని పిటీషనర్లు వాదిస్తూ వచ్చారు. ఈ జీవోకు చట్టబద్ధత కల్పించాలని భావించిన ప్రభుత్వం ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో జీవో నె.5కు చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీ ఆమోదించింది.

## త్వరలో హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ బస్సులు

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో త్వరలో ఆర్టీసీకి సంబంధించి మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. మొత్తంగా హైదరాబాద్‌లో 1,300 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. ఇందులో 25 ఎసి బస్సులను త్వరలో రోడ్ల మీదకు తీసుకురావాలని భావిస్తోంది. వీటికి సంబంధించి సోమవారం హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ ఎసి బస్సుల నమూనాలను సంస్థ ఎండి సజ్జనర్ పరిశీలించారు. కాగా ఓజీఎల్ కంపెనీకి చెందిన 550 బస్సులకు సంస్థ ఆర్డర్ ఇచ్చింది. వీటిలో 500 బస్సులను హైదరాబాద్ సిటీలోను, 50 బస్సులను విజయవాడ మార్గంలో నడపాలని నిర్ణయించారు. ఇప్పటికే విజయవాడ రూట్‌లో 10 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి.

## 14 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల బదలీ

**హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం 14 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు సోమవారం జారీ చేసింది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు వుండటంతో ఎన్నికల ప్రక్రియలో కీలకస్థానాలో వుండి పనిచేసే అధికారులను బదిలీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో ఈ ప్రక్రియ కొనసాగుతోన్నది. జులై 31లోగా బదిలీలు చేయాలని కోరారు. అందులో భాగంగా సర్దుబాటు చేయడం కోసం రెవెన్యూశాఖ 14మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేసింది. రెవెన్యూతో పాటు పోలీసు అధికారులు ఎవరైతే మూడేళ్ళ ఒకే చోట పనిచేశారో వారందరిని బదిలీ చేశారు. రెండున్నర ఏళ్ళు ఒకే చోట పనిచేసి వున్నవారిని కూడా బదిలీ చేసి ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడానికి మార్గం సుగమం చేశారు,

## నోటరీ స్థలాల క్రమబద్ధీకరణపై దరఖాస్తులు స్వీకరించాలి

కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 7:** నోటరీ స్థలాల క్రమబద్ధీకరణ అంశంపై ప్రజలను చైతన్య పరచాలని, వెంటనే దరఖాస్తులు స్వీకరించాలని కలెక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. వివిధ సంక్షేమ పథకాల అమలు పురోగతిపై సచివాలయం నుంచి సిఎస్.... అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ ద్వారా సమీక్ష నిర్వహించారు. హరితహారం, దశాబ్ది సంపద వనాలు, స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా కోటీ మొక్కలు నాటడం,గొర్రెల పంపిణీ,బీసీ, మైనారిటీలకు రూ.లక్ష ఆర్థిక సాయం,గృహలక్ష్మీ,దళితబంధు,భూపట్టాల పంపిణీ, కారుణ్య నియామకాలు,నోటరీ భూముల క్రమబద్ధీకరణ,విఆర్ఏల క్రమబద్ధీకరణ తదితర అంశాలపై సమీక్షించారు. హరితహారం కింద ఈ ఏడాదికి నిర్ధారించిన లక్ష్యాన్ని నెలన్నరలోగా పూర్తి చేయాలని సిఎస్ ఆదేశించారు. నాటిన ప్రతి మొక్కకు జీయో ట్యాగింగ్ చేయడంతో పాటు దాదాపు 85 శాతం మొక్కలు మనుగడ సాధించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. దశాబ్ది సంపద వనాల లక్ష్యాలను పూర్తిగా చేయడంతో పాటు వనాలకు ఫెన్సింగ్ చేపట్టి బోర్డులు ఏర్పాటు చేయాలని శాంతికుమారి వెల్లడించారు. ప్రహారీ గోడల నిర్మాణానికి అవసరమైతే హరితనిధి నుంచి నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల సందర్భంగా కోటీ మొక్కలు ఒకే రోజు నాటాలని ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయించారన్నారు. కోటీ మొక్కలు నాటే తేదిని త్వరలోనే ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. వివిధ జిల్లాల్లో ఉన్న 1266 మందికి కారుణ్య నియామకాలను రెండు వారాల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు. ఎంతోకాలంగా ప్రజలు కోరుతున్న నోటరీ స్థలా క్రమబద్ధీకరణ కోసం 84వ జీవోను విడుదల చేసినట్లు ప్రధాన కార్యదర్శి చెప్పారు. 125 చదరపు అడుగుల విస్తీర్ణంలో భూమిని ఉచితంగా క్రమబద్ధీకరించనున్నట్లు చెప్పారు. అంతకుపైగా విస్తీర్ణంలో ఉండే స్థలాలను స్టాంపు డ్యూటీ మొత్తంతో పాటు,చదరపు అడుగుకు కేవలం ఐదు రూపాయలు అదనంగా చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. పథకాన్ని విస్తృత స్థాయిలో వినియోగించుకునేలా ప్రజలను చైతన్య పర్చి వెంటనే దరఖాస్తులు స్వీకరించాలని కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు.



## రుణ మాఫీకి రూ.18 వేల కోట్ల విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** నెల రోజుల్లో తెలంగాణలోని వ్యవసాయ రుణాలను పూర్తి స్థాయిలో మాఫీ చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇందుకు అనుగుణంగా నిధులు విడుదల చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఆర్థిక శాఖ 18,241.94 కోట్ల రూపాయల మేర బడ్జెట్ రిలీజ్ ఆర్డర్‌ను జారీ చేసింది. అయితే ఈ ఏడాది శాసనసభ ఎన్నికలు రాబోతున్న తరుణంలో వ్యవసాయ రుణాల మాఫీపై రాష్ట్ర సర్కార్ దృష్టిసారించింది. పూర్తి స్థాయిలో రైతుల వ్యవసాయ రుణాలు లక్ష రూపాయల వరకూ పూర్తి స్థాయిలో మాఫీ చేసేందుకు ఏర్పాట్లు చేసింది. వాస్తవానికి 2023-24 రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో వ్యవసాయ రుణాల మాఫీకి 6,385.20 కోట్ల రూపాయలను కేటాయించింది. కాని ప్రభుత్వ పూర్తి స్థాయిలో పంట రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో బడ్జెట్‌లో కేటాయించిన నిధుల కన్నా అదనంగా విడుదల చేసింది. మొత్తంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పంట రుణాల మాఫీ నిమిత్తం 18,933.80 కోట్ల రూపాయలను ఖర్చు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాంగా పెట్టుకోగా 18,241.94 కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఇంకా 691.85 కోట్ల రూపాయలను విడుదల చేయాల్సి ఉంటుందని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు.

## మా నాన్న రాజకీయ వారసత్వం ప్రజలే నిర్ణయిస్తారు

ఢిల్లీలో సోనియాగాంధీతో డిఎస్ కుమారుడు సంజయ్ భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త :** కాంగ్రెస్ నాయకులు ధర్మపురి సంజయ్ సోమవారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి నాయకులు సోనియా గాంధీ కలిశారు. ఈ సందర్భంగా ధర్మపురి సంజయ్ మాట్లాడుతూ మా నాన్న వారసత్వం ఎవరిదనేది ప్రజలు నిర్ణయిస్తారని ఆయన వ్యాఖానించారు. కడుపున పుట్టినంత మాత్రాన రాజకీయ వారసత్వం రాదని ప్రజలే నిర్ణయిస్తారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ లో మా నాన్న డిఎస్ చేరినపుడు ఓ అనుచరుడుగా మా నాన్నతో కలిసి వెళ్లానని, ఏరోజు బిఆర్ఎస్‌లో క్రియాశీలంగా పనిచేయలేదని ఆయన గుర్తు చేశారు. నేను పార్టీ సభ్యత్వం కూడా తీసుకోలేదని ఆయన వెల్లండించారు. అయితే కాంగ్రెస్ పార్టీ నన్ను కూడా సస్పెండ్ చేసిందని నేనెప్పుడు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేయలేదని ఆయన స్పష్టం చేశారు. ఏడేళ్ల తరువాత సోనియాగాంధీని కలిసి ఆశీర్వదించాలని కోరానని, ఆమె తనకు ఆశీస్సులు తెలిపారని వ్యాఖానించారు. ఎన్నికల్లో పోటీ చేసేఅంశం నాయకత్వం నిర్ణయిస్తుందని ఇంకా మంగళవారం,బుధవారం పలువురు సీనియర్ నాయకులను కలుస్తానని ఆయన చెప్పారు.

# మద్యం మత్తులో యువతిని వివస్త్రను చేసిన కీచకుడు

బాధితురాలికి కవర్లు కప్పి రక్షణ కల్పించిన స్థానికులు

**హైదరాబాద్ (జవహర్‌నగర్), ఆగస్టు 7, ప్రభాతవార్త :** మణిపూర్ దురాగతాలు మరవకముందే హైదరాబాద్ నగరంలో మరో దారుణ సంఘటన వెలుగులోకి వచ్చింది. మద్యం మత్తులో ఉన్న ఓ యువకుడు నడి రోడ్డుపై ఓ యువతిని వివస్త్రను చేశాడు. అక్కడే ఉన్న మరో మహిళ అడ్డుకోవడానికి ప్రయత్నించగా ఆమెపై దాడి చేసేందుకు యత్నించాడు. ఈ సంఘటన ఆదివారం రాత్రి జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... బాలాజీనగర్‌కు చెందిన పెద్ద మారయ్య (30) దినసరి కూలీగా పనిచేస్తుంటాడు. ఆదివారం రాత్రి మద్యం మత్తులో ఉన్న మారయ్య తన తల్లితో కలిసి బాలాజీనగర్ బస్టాండ్ నుంచి ఇంటికి వెళుతున్నాడు. అదే సమయంలో రోడ్డుపై వెళ్తున్న యువతిని అడ్డగించి ఆమెపై చేతులు వేశాడు. దీంతో ఒకసారిగా ఖంగుతిన్న యువతి మారయ్యపై చేయి చేసుకుంది. దీంతో విచక్షణ కోల్పోయిన మారయ్య యువతపై దాడి చేసి ఆమె దుస్తులను బలవంతంగా చింపి వేసి వివస్త్రను చేశాడు. పక్కనే ఉన్న మారయ్య తల్లి అడ్డుకునే ప్రయత్నం చేయకుండా యువతినే తిట్టసాగింది. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ మహిళ గమనించి అడ్డుకునే ప్రయత్నం చేయగా ఆమెపై కూడా మారయ్య దాడికి యత్నించి అక్కడినుంచి పారిపోయాడు. నడిరోడ్డుపై యువతిపై జరుగుతున్న దాడిని స్థానికులు పట్టించుకోకపోవడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానికులు కవర్లు కప్పి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు యువతికి రక్షణ కల్పించి మారయ్యను అదుపులోకి తీసుకున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న కుషాయిగూడ ఏసిపి మాట్లాడుతూ నిందితుడు మారయ్యను అరెస్టు చేశామని, ఘటనకు సంబంధించిన అన్ని సెక్షన్లు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. కాగా యువతిపై దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాలు, వివిధ పార్టీల నాయకులు సోమవారం ఉదయం పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు.

# భార్య మెడపై కత్తితో దాడి చేసిన భర్త

### హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న భార్య

### నిందితుడు సురేందర్‌రావు అరెస్ట్

**శామీర్‌పేట, ఆగస్టు 7, ప్రభాతవార్త:** శామీర్‌పేట గ్రామంలో భార్య భర్తల మధ్య మనస్పర్ధలు ఏర్పడి భార్య మెడపై కూరగాయల కత్తితో భర్త దాడి చేసి హత్యాయత్నం చేసిన సంఘటన చోటుచేసుకుంది. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం శామీర్‌పేట గ్రామానికి చెందిన వేరిచెర్ల సురేందర్‌రావు (34) గత ఎనిమిది సంవత్సరాల క్రితం నందుతో వివాహం జరిగినట్లు తెలిపారు. వీరికి ముగ్గురు సంతానం కాగా వీరిలో ఇద్దరు మగపిల్లలు, ఒక పాప ఉన్నట్లు తెలిపారు. అయితే వివాహం జరిగిన రెండు సంవత్సరాల నుంచే వీరిద్దరి మధ్య మనస్పర్ధలు వచ్చినట్లు వివరించారు. అయితే గొడవ జరిగినపుడు వాళ్ల అన్న అయిన మనోజ్ నివాసం ఉండే పెద్దమ్మకాలనీకి ఆమె వెళ్లేదన్నారు. అయితే వాళ్ల పెద్దలు నచ్చచెప్పి తిరిగి ఇంటికి పంపేవారని అన్నారు. అయితే ఈనెల 4న తన భార్య ఎవరితో ఫోన్లో మాట్లాడుతుందనే అనే అనుమానంతో సురేందర్‌రావు తన భార్యను కొట్టడంతో వాళ్ల అన్న ఇంటికి వెళ్లినట్లు తెలిపారు. దాంతో సురేందర్‌రావు తన భార్యపై అనుమానం ఎక్కువై ఎలాగైనా చంపాలని తన అల్లుడు అయిన అవినాశ్‌తో కలిసి ఈ నెల 6న రాత్రి సుమారు 12గంటల సమయంలో పెద్దమ్మకాలనీకి వెళ్లి తన భార్యతో గొడవ పెట్టుకుని తన వెంట తెచ్చుకున్న కూరగాయల కత్తితో తన భార్య మెడను కోసినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం నందు పరిస్థితి నిలకడగా ఉందని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు డాక్టర్లు తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## థాకరే నివాసంలోకి విషపూరిత కోబ్రా

**ముంబయి, ఆగస్టు 7:** శివసేన చీఫ్ మహారాష్ట్రమాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్‌థాక్రే నివాసంలో కి వచ్చిన ఒక పాము అలజడి సృష్టించింది. ముంబయిలోని తూర్పు బాంద్రా కాలానగర్‌లో ఉన్న థాక్రే ఇంట్లోకి ఆదివారం ఓపాము దూరింది. విషయం గమనించి స్నేక్‌క్యాచర్‌కు ఫోన్‌చేసారు. ఘటనా స్థలానికి వచ్చిన స్నేక్‌క్యాచర్ బృందాలు పామును పట్టుకున్నారు. కోబ్రా జాతికి చెందిన విషపూరిత పామునా గుర్తించారు. దాదాపు నాలుగుఅడుగుల పొడవు ఉన్నపామును చూసేందుకు థాక్రే ఇంటిబయటకు వచ్చారు. పామును పట్టుకున్న స్నేక్ క్యాచర్‌బృందాలు ఆ పామును సమీప అడవిలో వదిలేసారు. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటిప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌అవుతోంది.అత్యంత రద్దీగాఉండే థాకరే నివాస ప్రాంగణం లోనికి విషపూరిత ప్రాణి ఎలా వచ్చిందనేది అందరికీ అంతుబట్టకుండా ఉంది.

## చైనాలో భారీ వరదలు, కమ్ము కొస్తున్న ఆహార కొరత భయాలు!

**బీజింగ్, ఆగస్టు 7:** చైనాలో కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఆహార సంక్షోభానికి బీజాలు వేస్తున్నాయి. దేశంలోని ఈశాన్య ప్రాంతం వరదల్లో మునిగి పోవడంతో చాలా వరకు ఆహార ధాన్యాల సాగు దెబ్బతింది. ఇప్పటికిపుడు పొలాల్లో భారీగా నీరు చేరి నిలిచిపోయింది. ఇక్కడ టైఫూన్ డోక్సూరి దెబ్బకు జులై నుంచి భారీగా వర్షపాతం నమోదైంది. బీజింగ్ హెబెప్రావిన్స్‌లో దాదాపు 30 మంది మరణించారు. జిలిన్ ప్రావిన్స్‌లోని షులాన్ నగరంలో ఒక్క ఆదివారమే దాదాపు 14 మంది మరణించారు. మరణించినవారిలో నగర డిప్యూటీ మేయర్ సహా ముగ్గురు అధికారులు కూడా ఉన్నారు. సహాయక చర్యలు సమయంలో వీరంతా వరద నీటిలో కొట్టుకుపోయారు. మరో అధికారి జాడ గల్లంతయింది. ఈ నగరం నుంచి దాదాపు 18,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు ప్రభుత్వ మీడియా వర్గాలు వెల్లడించాయి. జులిన్ చైనా నీటివనరుల శాఖ లెవల్ 3 ప్రమాద హెచ్చరికను జారీ చేసింది. ఉత్తర చైనాలోని హెలాంగ్జియాంగ్ ప్రావిన్స్‌లో నదులు పొంగి పొర్లుతున్నాయి. వరి పంటకు పేరున్న ఈ ప్రాంతంలో పొలాలు మొత్తం నీటమునిగాయి. దీనికి తోడు కూరగాయలు పండించే గ్రీన్‌హౌస్‌లు చాలా చోట్ల ధ్వంసమైపోయాయి.ఇక షాంగ్జీలో 42వేల హెక్టార్లలో పంట నష్టం వాటిల్లింది. దేశంలోని కీలకమైన సాగుభూములు వరదనీటిలో మునిగిపోవడంతో ఈసారి చైనాలో ఆహార కొరత ఏర్పడవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చైనాలో పచ్చదనానికి మారుపేరైన మూడు ఈశాన్య ప్రావిన్స్‌లు కలిపి మొత్తం దేశంలోని మొత్తం ఆహారంలో 20 శాతం ధాన్యాలను ఉత్పత్తి చేస్తున్నాయి. ఇక్కడి నల్లరేగడి భూముల్లో సోయాబిన్, మొక్కజొన్న, వరి పండిస్తున్నారు. గత వారం చైనా వ్యవసాయశాఖ భారీ వర్షాలపై హెచ్చరికలు జారీచేసింది. దేశ వ్యవసాయోత్పత్తిపై భారీగా ప్రతికూల ప్రభావంపడనుందని హెచ్చరించింది. ఇప్పటికే దేశంలోని భారీగా ఆహార ధాన్యాలను పండించే హెనాన్ ప్రావిన్స్‌లో మే నెలలో పడిన వర్షాలు భారీగా పంటను దెబ్బతీశాయి. చైనాలో మొత్తంలో పండే వరిలో మూడో వంతు ఇక్కడే ఉత్పత్తి అవుతుంది. దీంతో పాటు చైనాలో గోధుమ ఉత్పత్తి కూడా 0.9శాతంతగ్గే అవకాశంఉందని నేషనల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ వెల్లడించింది.

## న్యూస్‌క్లిక్ దుమారం, కాంగ్రెస్‌పై బిజెపి విమర్శలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్ న్యూస్‌క్లిక్ విషయంలో కాంగ్రెస్ పార్టీపై బిజెపి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్, చైనా, న్యూస్‌క్లిక్ ఒకేజాతికి చెందినవని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఘాటు విమర్శలు చేశారు. హస్తం పార్టీ నేత రాహుల్ గాంధీ నకిలీ ప్రేమ దుకాణాల్లో చైనా వస్తువులు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. చైనా పట్ల ఆయనుకున్న ప్రేమ కనిపి స్తోంద న్నారు. ఆ పార్టీ వ్యక్తులు భారత వ్యతిరేక అజెండాను నడుపుతున్నారని మండిప డ్డారు. ఆ న్యూస్ పోర్టల్‌కు చైనా నుంచి నిధులు అందుతున్నాయన్న ఆరోపణలతో వెలువడిన కథనాన్ని ప్రస్తావిస్తూ ఠాకూర్ ఈ మేరకు స్పందించారు. నెవిల్లే రాయ్ సింగం, ఆయనకు చెందిన న్యూస్‌క్లిక్, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ చైనాకు చెందిన ప్రమాకరమైన సాధనాలని న్యూయార్క్ టైమ్స్ వంటి పత్రికలు పేర్కొ న్నాయి. చైనా అజెండాను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేసేందుకు ఈ వెబ్‌సైట్ నడుపు తున్నారు అని ఠాకూర్ ఆరోపించారు. బిజెపి సోమవారం ఈ అంశాన్ని పార్లమెం ట్‌లో ప్రస్తావించింది. బిజెపి ఎంపి నిషికాంత్ దూబె మాట్లాడుతూ న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి నిధులు అందుతున్నాయి. ఆ నిధులతో ప్రభుత్వ వ్యతిరేక వాతావ రణాన్ని సృష్టిస్తున్నారు. దేశ వ్యతిరేక విధానాలు అనుసరిస్తోన్న కాంగ్రెస్‌పై ఎన్నికల సంఘం దర్యాప్తు జరిపించాలి అంటూ ఆయన వ్యాఖ్యలు చేశారు. ఇందుకు సంబంధించి క్లిప్‌ను సామాజిక మాధ్యమాల్లో దూబే షేర్ చేశారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ మాటలను వెంటనే రికార్డుల నుంచి తొలగించాలని స్పీకర్ ఓం బిర్లాకు రాసిన లేఖలో డిమాండ్ చేసింది. ఆన్ ది రికార్డు అలాంటి వ్యాఖ్యలు చేయడానికి ఎలా అనుమతి లభించిందో విచారణ జరపాలని కోరింది.

## చెన్నైలో వేంకటేశ్వరస్వామి ఆలయం

### *అభివృద్ధికి దాతలు భారీ విరాళం రూ.5.11కోట్లు*

**తిరుమల,ఆగస్టు 7ప్రభాతవార్తప్రతినిధి:** తమిళనాడురాష్ట్రం చెన్నైనగరంలో టి.నగర్‌లోని వెంకటనారాయణరోడ్డులో ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధికోసం స్థలం కొనుగోలుకు పలువురు దాతలు 5.11కోట్ల రూపాయలు డిడిలను అందజేశారు. చెన్నైస్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి నేతృత్వంలో తొమ్మిదిమంది దాతలు కలసి టిటిడికి 5.11కోట్ల రూపాయలు విరాళాలను సోమవారం అన్నమయ్యభవన్‌లో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డిలను కలసి అందజేశారు. చెన్నైలో ప్రస్తుతం ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయం విస్తరణకోసం స్థలం కొనుగోగులకు ఈ మొత్తాన్ని అందించారు. ఆలయానికి ఆనుకుని 35కోట్ల రూపాయలు విలువైన 5.5గ్రౌండ్ల స్థలాన్ని చెన్నై స్థానిక సలహామండలి గుర్తించింది. ఈస్థలం కొనుగోలుకు ఇప్పటికే కొందరు దాతలు 8.15కోట్ల రూపాయలు విరాళంగా అందించారు. తాజాగా సోమవారం 5.11కోట్ల రూపాయలు విరాళాలను ర్యాపిడ్‌కేర్‌గ్రూప్ 1.50కోట్ల రూపాయలు, కోయంబత్తూరుకు చెందిన వెంకటసుబ్రమణ్యం, నాగరాజన్, సిఆర్ కన్‌స్ట్రక్షన్స్‌సంస్థ ఒక్కొక్కరు కోటి రూపా యలు, శ్రీచరణ్, శెంబగమూర్తి ఒక్కొక్కరు 20లక్షలు, నరేష్‌సుబ్రమణ్యం, బలహాకెమికల్స్‌ప్రైవేట్ లిమిటెడ్ ఒక్కొక్కరు 10లక్షలు,నీలాద్రి ప్యాకింగ్స్ 1లక్ష రూపాయలు విరాళాలను అందించారు.



# స్పష్టత లేని విద్యుత్ లెక్కలు

### ఆదాయ అంచనాలు భేష్
### అయినా తప్పని నష్టాలు
### రూ.45 వేల కోట్లకు పైగా లాస్‌లో డిస్కంలు

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ సంస్థల లెక్కలు స్పష్టత లేకుండా గందరగోళంగా తయారయ్యాయి. ఆదాయం అంచనాలు భారీగా ఉన్నా రాష్ట్రంలోని విద్యుత్ పంపిణీ సంస్థలు భారీగా నష్టాల్లోకి రావడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కరెంట్ బిల్లుల ద్వారా 43,221 కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తుందని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు అంచనా వేశాయి. 2023-24 సంవత్సరంలో డిస్కంలకు 54,060 కోట్ల రూపాయల మేర ఆదాయం అవసరమవుతుందని అంచనా వేశాయి. ఇందులో ఎస్పీడీసీఎల్‌కు 36,963 కోట్ల రూపాయలు, ఎన్పీడీసీఎల్‌కు 17,095కోట్ల రూపాయలు రెవెన్యూ అవసరం ఉంటుందని లెక్కకట్టాయి. ఇక ఖర్చు విషయానికి వస్తే ఈ రెండు డిస్కంలకు 43,525 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని అంచనా వేశాయి. మొత్తంగా రెండు పంపిణీ సంస్థలు 10,535కోట్ల రెవెన్యూ లోటులో ఉంటాయని ఈ నివేదికలో వెల్లడించాయి. సబ్సిడీ విషయానికి వస్తే రాష్ట్ర ప్రభుత్వం నుండి 10,535 కోట్ల రూపాయల మేర వస్తాయని అంచనా వేశాయి. ఈ మేరకు దీనికి సంబంధించి తెలంగాణలో విద్యుత్ అవసరాలు, ఆదాయం, వ్యయం తదితర అంచనాల వివరాలను మార్చి నెలలో రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్‌కు డిస్కంలు సమర్పించిన నివేదికలో ఈ విషయాన్ని స్పష్టం చేశాయి. ఇదే సమయంలో ప్రభుత్వం నుండి రావాల్సి బకాయిలు కూడా భారీగానే పెరుగుతున్నాయి. 2014 నాటికి విద్యుత్ పంపిణీ సంస్థలకు ప్రభుత్వ బకాయిలు 1,200 కోట్ల రూపాయలు ఉండగా, ఇప్పుడవి 43 వేల కోట్లకు పైగా పేరుకుపోయినట్లు ట్రాన్స్‌కో వర్గాలు అంగీకరిస్తున్నాయి. అయితే విద్యుత్ పంపిణీ సంస్థలు ఒక్క ఏడాదికి సంబంధించి రాష్ట్రప్రభుత్వం ఎంత సొమ్ము బకాయిలు పడిందనే అంశాన్ని విద్యుత్ నియంత్రణ కమిషన్‌కు సమర్పిస్తున్న వార్షిక నివేదికలో చూపిస్తున్నా, మొత్తంగా పాత బకాయిలు ఎంత అనే వివరాలను మాత్రం పేర్కొనడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోపక్క వ్యవసాయ ఉచిత విద్యుత్ నిమిత్తం ఏటా 12 వేల కోట్ల రూపాయలను వ్యవసాయ సబ్సిడీ కింద ప్రభుత్వం చెల్లిస్తోంది.

ఇదే సమయంలో రాష్ట్రంలో 27.49 లక్ష వ్యవసాయ విద్యుత్ బోర్లకు ఎంత కరెంట్ ఖర్చవుతుందనే దానిపై కచ్చితమైన లెక్కలు మాత్రం సంస్థల వద్ద లేకుండా అంచనాలకే పరిమితమయ్యాయని అంటున్నారు. తెలంగాణలో దక్షిణ విద్యుత్ తెలంగాణ పంపిణీ సంస్థ, ఉత్తర విద్యుత్ తెలంగాణ పంపిణీ సంస్థలు ఇప్పటి వరకూ వ్యవసాయానికి ఇస్తున్న విద్యుత్‌పై అంచనాల లెక్కలే చెబుతున్నాయని తప్ప స్పష్టమైన, కచ్చితమైన వివరాలను మాత్రం వెల్లడించడం లేదు. ఈ అంచనాల ఆధారంగానే మొత్తం విద్యుత్‌లో అంటే వ్యవసాయ, వ్యవసాయేతర, పరిశ్రమలు, గృహ అవసరాలు అన్నింటినీ పరిగణలోకి తీసుకుని ఇందులో సగటున 36 శాతం మేర వ్యవసాయానికి ఇస్తున్నట్లు లెక్కకడుతున్నాయి. ఆమేరకు ప్రభుత్వం నుండి సబ్సిడీలు పొందుతున్నాయి. వాస్తవంగా వ్యవసాయానికి ఎంత కరెంట్ ఖర్చవుతుందో కచ్చితమైన లెక్కలు ఉన్నట్లయితే ఆ మేరకు సబ్సిడీ కింద ప్రభుత్వం నుండి నిర్దిష్ట మొత్తాన్ని వసూలు చేయాల్సి ఉంటుంది. కానీ ఇది జరగడం లేదని, అందుకే ఈ లెక్కలు తెలుసుకునేందుకు వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్ వద్ద స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ రాష్ట్ర విద్యుత్ డిస్కంలను పలు మార్లు ఆదేశించినా వాటిని అవి పట్టించుకోవడం లేదనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి.

# సరిహద్దులు దాటిన దళిత బంధు

### భౌగోళిక పరిమితులు లేనందునే సాధ్యం

### ఇతర రాష్ట్రాల్లో దళితబంధు యూనిట్ల నిర్వహణ

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సర్కార్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళిత బంధు పథకం సరిహద్దులు దాటుతోంది. తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలకు చెందిన వారు తెలంగాణలో నివసిస్తుండగా, ప్రభుత్వం ఆటువంటి వారికి కూడా దళిత బంధు పథకాన్ని మంజూరు చేస్తోంది. యూనిట్ల ఏర్పాటులో భౌగోళిక పరిమితులు లేకపోవడంతో ఇది సాధ్యమైంది. దీంతో ఇక్కడ నివసిస్తున్న ఇతర రాష్ట్రాల ప్రజలు ఈ దళిత బంధు పథకం ద్వారా లబ్ధిపొందుతున్నారు. ఇదే సమయంలో తెలంగాణ సరిహద్దులు దాటి దళిత బంధు ప్రయోజనాలను పొందిన వారు మరికొందరు ఉండటం విశేషం. రాష్ట్రంలోని ఖమ్మంలో తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఒక దళిత కుటుంబం ఈ దళిత బంధు పథకం మంజూరై వాటి ఫలాలను అనుభవిస్తోంది. ఈ పథకం కింద 10 లక్షల రూపాయల మూలధన సహాయం తమిళనాడుకు చెందిన చింతకాని మండల కేంద్రంలో నివసిస్తున్న కుటుంబానికి అందించింది. దీంతో వంట మనిషిగా పనిచేస్తున్న ఆ కుటుంబంలోని మహిళ సరోజినికి తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన దళిత బంధు పథకం పుణ్యమా అని ఇప్పుడు మొబైల్ టిఫిన్‌సెంటర్‌ను నిర్వహిస్తూ మంచి ఆదాయాన్ని పొందుతోంది. ఈ పథకం వల్ల రోజుకు 2వేల రూపాయలనుంచి 3వేల రూపాయల వరకు సంపాదిస్తున్నట్లు చెబుతోంది. తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లా తిరుత్తణికి చెందిన ఈ కుటుంబం నాలుగు దశాబ్దాల క్రితం తెలంగాణకు వలసవచ్చి చింతకానిలో స్థిరపడింది. చింతకాని పరిధిలో, ముట్టుపక్కల మండలాల్లో వివాహాలు, ఇతర వేడుకల కోసం క్యాటరింగ్ పనులు చేస్తున్నారు. అదేవిధంగా పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో 50దళితబంధు యూనిట్లు పనిచేస్తుండగా, ఒక లబ్ధిదారుడు తన యూనిట్‌ను కర్నాటకలో నిర్వహిస్తున్నారు. తెలంగాణలో దళిత బంధుపథకంలో టాక్సీలు తీసుకున్న పలువురు ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో వీటిని నడుపుతున్నారు. అదేవిధంగా అదే రాష్ట్రంలోని కృష్ణాజిల్లా వత్సవాయి, నెమలి, జగ్గయ్యపేట్, పెనుగంచిప్రోలు, కడప తదితర ప్రాంతాల్లో కిరాణా, ఇతరయూనిట్లను ఏర్పాటు చేశారు. సీతంపేటకు చెందిన నాగేశ్వరావు దళిత బంధు పథకంలో ఎర్త్‌మోవర్ తీసుకుని దాన్ని కర్నాటకలో నిర్వహిస్తున్నారు. ఇలాగే నాగికొండకు చెందిన బాలశౌరి, చింతకాని మండలానికి చెందిన క్యాంసుందరరావు, శ్రీనివాసరావు, ప్రతాప్ తదితరులు ఆంధ్రప్రదేశ్‌లో ట్రాన్స్‌పోర్టు యూనిట్లు నిర్వహిస్తున్నారని ఎస్సీ కార్పొరేషన్ అధికారులు తెలిపారు.

# పశువులకు మేత కరవు!

### వర్షాలు, వరదలతో దొరకని గ్రాసం

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** కుండపోత వర్షాలు, భారీ వరదలతో జీవాలకు మేత కరువైంది. వరద సమస్యలతో పాడి పశువులు, గొర్రెలు, బర్రెలు, మేకలు తదితర జీవాలను సాకేందుకు వాటి యజమానులు నానా పాట్లు పడుతున్నారు. వరద ప్రాంతాల్లో మిగిలిన కొద్ది పాటి పశువులకు గ్రాసం కొరత పట్టిపీడిస్తోంది. జల దిగ్బంధంలో చిక్కుకున్న పలు గ్రామాల్లో వరదలు, వర్షాలు పోయినా పశువులకు మాత్రం గ్రాసం దొరకక అలమట్టి స్తున్నాయి. పంటలు, ఇళ్లు సైతం వరద నీటితో నిండిపోవడంతో దాని ప్రభావం పశు గ్రాసంపై పడుతోంది. మేత కరువై మూగ జీవాల పరిస్థితి ఘోరంగా తయారయింది. ఉవ్వెత్తు వచ్చిన గోదావరి పరీవాహక ప్రాంతాలతో పాటు, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలతో జంతు జాలానికి బతకడం కష్టమైంది. గేదెలు, ఎద్దులు, ఆవులు, గొర్రెలు, బర్రెలు, మేకలు తదితర జీవాలకు నిలువ నీడ లేకుండా పోయింది. వరద నీటిలో వందలాది జీవాలు కొట్టుకుపోయాయి. మరికొన్ని పిడుగులు తదితర వాటితో మృత్యువాత పడ్డాయి. మిగిలిన వాటికి మేత సైతం దొరకని పరిస్థితి ఏర్పడింది. గడ్డి అంతా వరద ముంపునకు గురై గుల్లిపోగా, మరికొన్ని చోట్ల వరద నీటిలో కొట్టుకుపోయింది. ఇప్పుడు ఎవరూ గడ్డిని ఇచ్చేందుకు ముందుకు రావడం లేదు. దీంతో వరద ప్రాంతాల్లో మూగ జీవాలు ఆకలితో అలమటిస్తున్నాయి. కుటుంబాలన్నీ నిరాశ్రవులు అయి, ఇంట్లలోని సామానంతా కొట్టుకుపోయి, దెబ్బతిని అర్ధాకలితో ఇప్పుడిప్పుడే కొలుకుంటుండగా, ఇక పశువులు, గొర్రెలు, మేకలను, వాటి మేతను గుర్చి పట్టించుకునే నాధుడే కరువయ్యారు. మేత కోసం డొక్కలెండుతున్న పశువులను చూసి రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. అక్కడక్కడా గడ్డి లభ్యం అవుతున్నా వాటి ధరల ఆకాశాన్నంటి కొనలేదని పరిస్థితులు నెలకొన్నాయి. ముంపు ప్రాంతాల్లో వరద ప్రారంభం కాగానే ముందుగా పశువులు, మేకలు, గొర్రెలు వంటి జీవాలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రయత్నం చేసినా తమను తాము రక్షించుకునేందుకు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. కొందరు రైతులు అయితే మెరక గ్రామాల రైతులను ఆశ్రయించి కొంత గడ్డిని తెచ్చుకున్నా అది జీవాలకు ఏ మూలకూ సరిపోవడం లేదు. వరంగల్, భువనగిరి, భూపాలపల్లి, ఖమ్మం, ములుగు, కొత్తగూడెం, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్, మహబూబాబాద్, భూపాలపల్లి, కరీంనగర్, సిరిసిల్లా తదితరజిల్లాల్లో జీవాలకు పశుగ్రాసం సమస్య అధికంగా ఉందని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. వరద తగ్గుముఖం పట్టినా పశువులకు దాణా లేక వాటి యజమానులు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు. ఇప్పటికీ కొన్నిప్రాంతాల్లో వరద నీరుతీసినా బుదర, ఇసుక మేటలు వేయడంతో మేత లేకుండా పోయింది.

వరద ప్రభావం లేని ప్రాంతాల్లో గడ్డి ట్రాక్టర్ లోడు 6 వేల రూపాయలకు పైగా, ఎడ్లబండి గడ్డి 4 వేల రూపాయలు చొప్పున ధర పలుకుతోంది. సమీకృత దాణా సరఫరా చేయడంలో పశు సంవర్థక శాఖ అసలు పట్టించుకోవడం లేదని పలువురు జీవాల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరదల కారణంగా పశువులు, గొర్రెలు, బర్రెలు, మేకలు వంటి వాటికి దాణా అందించాలనే ఆలోచన చేయకపోవడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం అవుతోంది. వరద ముంపునకు గురైన పశువులు ఎన్ని, గ్రామాల వారీగా మేత ఎంత అవసరం, ఎన్ని రోజులు కొరత ఏర్పడుతుందని, అందుకు తీసుకోవాల్సిన ప్రత్యమ్నాయ చర్యలు గుర్చి అధికారులు అసలు పట్టించుకోలేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


# త్వరలోనే పోలవరం ప్యాకేజి

### కేంద్రం ఆమోదిస్తుందన్న ఎపి సిఎం జగన్, వరద బాధితులకు పూర్తి సాయం

### లీడార్ సర్వేతో మొదటి కాంటూరులో 48 గ్రామాలు, కూనవరం వరదబాధితుల పరామర్శ సభలో ముఖ్యమంత్రి

**చింతూరు/కూనవరం ఆగస్టు 7 ప్రభాతవార్త:** పోలవరం పునరావాస ప్యాకేజికి త్వరలోనే కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపుతుందని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.సోమవారం వరదబాధితులను పరమర్శించే టందుకు కూనవరం వచ్చిన ఆయన వరద బాధి తులను ఉద్దేశించి మాట్లాడుతూ,గోదావరి వరద ఉధృతికి దాదాపు 16లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని,దాంతో అనేక గ్రామాలు నీటమునిగి ప్రజలు ఇబ్బంది పడ్డారని అందుకే వరద బాధితులకు సహాయం మాటల్లో కాదని, అది చేతల్లో చేసి చూపించామని ఆయన అన్నారు. లీడార్‌సర్వేతో మొదటి కాంటూరులో 48 గ్రామాలు చేరినట్టు సిఎం ప్రకటించారు. మీలో ఎవరికైతె వరద సహాయం అందలేదో ధైర్యంగా ముందుకు వచ్చి చెప్పాలని ఇక్కడి అధికారులను అడుగుదా మని, వరద బాధితులందరికి సహాయం అందేలా చర్యలు తీసుకున్నామని,అధికారులు వారం రోజుల పాటు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు న్యాయం జరిగేలా చేశారని,వరదలు వచ్చినప్పుడు ఫోటోల కోసం తాను వెళ్లకుండా అధికారులకు అన్ని వనరులు సమకూర్చినట్టు ఆయన తెలిపారు.

గ్రామ సచివాలయం, వాలంటీర్లు, రెవెన్యూ, పోలీ సుతో పాటు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకున్నారని వారందరిని పేరు పేరునా అభినందిస్తున్నా నని ఆయన సభా వేధికమీద ప్రకటించారు. కలెక్టర్‌ను ఎంపవర్ చేసి వారిని యాక్టివ్ చేసి ఏ ఒక్కరు కూడా సహాయం అందలేదు అనకుండా చూడాలని ఆదేశించానని ఆయన అన్నారు.చుట్టూ వరద వచ్చి ఇండ్లలోకి వరద రాకున్నా నిత్యవసరాలు అందిచాలని, రేషన్ ఇవ్వాలని ఆదేశించా మని, ఈ ప్రభుత్వం జవాబుదారి ప్రభుత్వం అని అన్నారు.ముంపు ప్రాంతాలను లీడార్ సర్వే చేయించామని 41.15 కాంటూరు పాయింటులో తమ గ్రామాలను చేర్చి ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని,రహదారి సౌకర్యం కోల్పోతున్న గ్రామాలు సైతం ఆర్ అండ్ ఆర్ ఇస్తె ఇతర ప్రాంతాలకు తరలివెళ్లటానికి సిద్దంగా ఉన్నట్టు చెపుతున్నారని,అందుకోసమే లీడార్ సర్వే చేపట్టి మొత్తం 48 గ్రామాలను ఫస్ట్ ఫేజ్‌లో 41.15కాంటూరు పాయింట్‌లో చేర్చామని, ఇప్ప టికే నివేదికలు సిద్ధంచేసి పోలవరం ఆథా రిటికి, కేంద్రానికి,కేంద్ర జలశక్తికి నివేదిక అందజేశామని ఆయన అన్నారు.లీడార్ సర్వే అనేది సైంటిఫిక్‌గా చేసిన సర్వే అని, పోలవరం ప్రాజెక్టులో నీళ్లు నింపాలంటె మూడు దశల్లో నింపాలని,లేదంటె లీకేజిల కారణంగా డ్యాంకు నష్టం జరుగుతుందని, మొదటి దశలో 41.15మీటర్ల వరకు నీళ్లు నింపటానికి కేంద్రం అనుమతి ఇచ్చిందని,మొదటి కాంటూరు లెవల్‌కు ప్రతి నిర్వాశితుడికి ఆర్ అండ్ ఆర్ అందిస్తామని ముఖ్యమంత్రి హామి ఇచ్చారు.కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 6.8లక్షలకు తోడుగా రాష్ట్ర ప్రభుత్వం రూ॥3.2లక్షలు అదనంగా ఇస్తుందని,అది దఫ దఫలుగా ఇచ్చుకుంటూ పోతామని స్పష్టం



సోమవరాం కూనవరం సభలో మాట్లాడుతున్న సిఎం జగన్

చేశారు.ఎన్నికలకు వెళ్లేలోపు మంచి జరుగుతుందని,వచ్చే ఆరు ఏడు నెలల్లో అందరికి ప్యాకేజి అందేలా కృషి చేస్తానని ఆయన హామి ఇచ్చారు.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హాయంలో ఎకరాకు రూ॥1.5లక్షలు చెల్లించిన ప్రతి ఎకరానికి తాను అదనంగా మరో 3.5లక్షలు చెల్లిస్తానని ఆయన అన్నారు.ప్రతి ఏడాది వరదలు రావటం ,తాను రావటం దాదాపు రూ॥80కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుందని,అదే ఆర్ అండ్ ఆర్ ఇస్తె ఈ ఖర్చు కూడా తగ్గుతుందని ఆయన అన్నారు.నా ఆశయం పోలవరం నిర్వాశితులందరికి ప్యాకేజి అందాలి.అదే ప్రధాని బటన్ నొక్కి నేరుగా నిర్వశితుల బ్యాంకు ఖాతాల్లో వేసినా పర్వాలేదని,క్రెడిట్ తమకు అవసరం లేదని,ప్రజలకు న్యాయం జరిగితె చాలని ఆయన అన్నారు.పోలవరం ప్యాకేజి సైతం దశల వారిగా ఇచ్చి మొదటి,రెండవ,మూడవ దశలు పూర్తి చేస్తామని ఆయన అన్నారు.తన పర్యటనలో కూనవరం రాగానే తనకు వచ్చిన సమాచారం ప్రకారం జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్,కూనవరం యస్.ఐ.వెంకటేష్ ప్రజలకు సేవచేయటంలో ముందు వరసలో ఉన్నారని,వారందరిని వేదిక మీదనుండె అభినందిస్తున్నాని,వరదలో సేవలు అందించిన వారికి ఆగస్టు 15న రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే అవార్డుల జాబితాలో యస్.ఐ.వెంకటేష్ పేరు ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్‌కు సిఎం చూచించారు.అనంతరం ముంపు బాధితులతో మాట్లాడిన సిఎం వారివారి సమస్యలను,వరదలో జరిగిన నష్టం అధికారుల పనితీరు, ప్రభుత్వం సహాయంపై ఆరాతీశారు.దాదాపు 15మంది వరద భాధితులతో ముఖ్యమంత్రి మాట్లాడించారు. అనేక మంది ముఖ్యమంత్రికి వినతులు ఇవ్వటానికి సిద్దంగాఉండగా వినతి పత్రాలు తీసుకొని వేధిక వద్దకు రావాలని సూచించారు. అనేక మంది భాధితుల వద్ద వినతి పత్రాలు స్వీకరించిన సిఎం వాటిని పరిష్కరిస్తామని ప్రజలకు హామి ఇచ్చారు.ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర హోమ్‌శాఖ మంత్రి తానేటి వనిత,రంపచోడవరం యంయల్ఎ ధనలక్ష్మి,పాడేరు యంయల్ఎ భాగ్యలక్ష్మి,యంయల్‌సి అనంతబాబు,జిల్లా కలెక్టర్ సమిత్‌కుమార్,ఐటిడిఎ పివో సూరజ్‌గనోరె తదితరులు ఉన్నారు.



## 83యేళ్లవయసులోనూ క్రికెట్‌తో మమేకం

### స్కాట్లాండ్ మాజీ క్రికెటర్ అలెక్స్ స్టీల్

**లండన్:** క్రికెటర్లు సహజంగానే 35 నుంచి 40 ఏళ్లలోపే రిటైర్ అవుతుంటారు. ఫిట్‌గా ఉంటే మరో రెండుమూడేళ్లు ఆడతారు. తర్వాతవ్యాఖ్యాతగానో, విశ్లేషకుడిగానో సెకండ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తారు. కానీ ఓ క్రికెటర్ 83 ఏళ్ల వయసులోనూ క్రికెట్ ఆడేస్తున్నాడు. ఆతడు అనారోగ్యంతో బాధపడుతున్నా ఆటపై ఉన్న ఇష్టంతో మైదానంలో బ్యాట్‌పట్టుకుని బరిలోకి దిగుతున్నాడు. వికెట్‌కీపింగ్ కూడా చేస్తున్నాడు. ఇంతకీ ఆ క్రికెటర్ స్కాట్లాండ్ మాజీ క్రికెటర్ అలెక్స్ స్టీల్. 83 ఏళ్ల వయసులోనూ ఈయన క్లబ్‌క్రికెట్ ఆడుతున్నాడు. 2020 నుంచి స్టీల్ ఇడియోపతిక్ పల్మనరీ ఫైబ్రోసిస్ అనే ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నాడు. ఆతడు తనఅనారోగ్యాన్ని లెక్కచేయకుండా ఆక్సిజన్ సిలిండర్‌ధరించి క్రికెట్ మ్యాచ్‌లు ఆడుతున్నాడు. ఇందుకు సంబంధించి తాజాగా ఓ విడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. అలెక్స్‌స్టీల్ 1960ల్లో స్కాట్లాండ్ జట్టులో రెగ్యులర్ ఆటగాడిగా ఉన్నాడు.ఆతడు కెరీర్‌లో 14 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడి 621 పరుగులుసాధించాడు.వికెట్‌కీపర్‌గా 11క్యాచ్‌లు అందుకుని రెండు స్టంపింగ్‌లు చేసాడు.

# సామాన్యభక్తులకు తొలి దర్శనం సంతృప్తి

### విఐపి బ్రేక్ దర్శనాల సమయం మార్పు అందరికీ ఆమోదం

### నాలుగేళ్ల ఛైర్మన్ పాలనపై సుబ్బారెడ్డి పరవశం

**తిరుమల,ఆగస్టు 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి తొలిదర్శనం సామాన్యభక్తులకు కల్పించేలా తీసుకున్న నిర్ణయం తనకెంతో ఆత్మసంతృప్తినిచ్చిందని టిటిడి బోర్డు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఉద్ఘాటించారు. విఐపి బ్రేక్ దర్శనాల్లో అమలుచేసిన ఎల్ 1,ఎల్2,ఎల్3 టిక్కెట్లు రద్దుచేయడం, ఉదయం వేళ విఐపి బ్రేక్ దర్శన సమయం మార్పుచేస్తూ తీసుకున్న నిర్ణయం అందరినీ సంతృప్తి పరచగలి గామన్నారు. తిరుమల దర్శనానికి వచ్చే సామాన్యభక్తులకు వసతి, ఇతర సదుపాయాలు మెరుగుపరచడం కోసం అనేక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. అయితే సామాన్యభక్తులకు ఆమోదయోగ్యమైన రెండు నిర్ణయాలు మాత్రం ఎప్పటికీ మరువలేమన్నారు. 2019-2023 వరకు నాలుగుసంవత్సరాల పాటు అత్యంత ప్రతిష్టాత్మకమైన టిటిడి ఛైర్మన్‌గా పనిచేసే అదృష్టం ప్రసాదించిన వేంకటేశ్వరస్వామికి ,తనకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ,బోర్డు సభ్యులు, టిటిడి అధికారులు ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి చివరి సమావేశం సోమవారం తిరుమల అన్నమయ్యభవన్‌లో టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది. టిటిడి నూతన ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, బోర్డు సభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పోకల అశోక్‌కుమార్, బుర్రామధుసూదన్‌యాదవ్, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మూరంశెట్టి రాములు, ప్రసాద్, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తదితరులతో చివరి బోర్డు సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలను మీడియాప్రతినిధులకు వెల్లడించారు. తిరుమలతిరుపతిదేవస్థానం ధర్మకర్తలమండలి ఛైర్మన్‌గా వైవి సుబ్బారెడ్డి చివరిసమావేశంలో చర్చించి నిర్ణయించిన అంశాలు ఇలా ఉన్నాయి.తిరుపతి అలిపిరి నుండి తిరుమలకు చేరుకునే కాలిబాటమార్గంలో మొదటిఘాట్‌రోడ్డులో మోకాలిమెట్లు నుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు మిగిలి ఉన్న ప్రదేశంలో పుట్‌పాత్ షెల్టర్ల నిర్మాణానికి 4కోట్ల రూపాయలు అంచనాతో ఆమోదించారు.తిరుమల-తిరుపతి మధ్య నడుస్తున్న ఆర్టీసి 70వరకు విద్యుత్ బస్సులకోసం తిరుమలలోని ఔటర్‌రింగు రోడ్డులో 2.20కోట్ల రూపాయలతో ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు, 24కోట్ల రూపాయలతో రెండు ఘాట్‌రోడ్లలో రక్షణగోడల నిర్మాణం, తెలుగురాష్ట్రాల్లో శ్రీవాణి నిధులతో 26 ఆలయాల అభివృద్ధికి ఆమోదంతెలిపారు. అలాగే టిటిడి ఆస్థాన విద్వాంసడుగా గరిమెళ్ళ బాలకృష్ణప్రసాద్‌ను మరో మూడేళ్ళపాటు నియామకం కొనసాగిస్తూ ఆమోదించారు. దేశవ్యాప్తంగా టిటిడికి ఉన్న 69 భూముల పరిరక్షణకు కంచె ఏర్పాటుకు 1.25కోట్ల రూపాయలు వ్యయం చేయడానికి నిర్ణయించారు. 11కోట్ల రూపాయల అంచనాతో తిరుపతిలోని ఎస్వీసంగీత నృత్యకళాశాల,ఎస్వీ నాదస్వర పాఠశాలలో చదువుతున్న బాలురకు హాస్టల్ భవనం నిర్మాణం, తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో కైంకర్యాలకు వినియోగించేందుకు ఎస్వీగోసంరక్షణశాలలో 4.25కోట్లరూపాయలతో సంప్రదాయ పద్ధతిలో నెయ్యితయారీప్లాంట్ ఏర్పాటుకు నిర్ణయించారు. తిరుపతిలో యాత్రికులకోసం నిర్మాణమవుతున్న శ్రీనివాససేతు వారధికి చివరివిడతగా టిటిడి వాటా 118.83కోట్ల రూపాయలు పనులు పూర్తికాగానే చెల్లించడానికి బోర్డు ఆమోదించింది. తిరుపతిలో త్వరలో అందుబాటులోకి రానున్న పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రికి అవసరమైన స్పెషలిస్టు డాక్టర్లు, డ్యూటీ డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ఇతర పారామెడికల్ సిబ్బంది నియామకానికి అనుమతినిచ్చారు. అదేవిధంగా 75.86కోట్లరూపాయలతో అత్యాధునిక వైద్యపరికరాల కోనుగోలుకు ఆమోదం తెలిపారు. అంతకుముందు అన్నమయ్యభవన్‌లో గతనాలుగేళ్ళ సుబ్బారెడ్డి అధ్యక్షతన పాలకమండలి తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాలకు సంబంధించి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.



# 'భోళాశంకర్' నుంచి 'తీనుమారు'



మెగాస్టార్ తాజా చిత్రం భోళాశంకర్. మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆగస్టు 11న ఈచిత్రం థియేటర్ల లో విడుదల కానుంది.. ప్రమోషన్స్ దూకుడుగా సాగుతున్నాయి.. తాజాగా సోమవారం ఈచిత్రం నుంచి తీను మారు సాంగ్‌ను విడుదల చేశారు.. మహతి స్వర సాగర్ సంగీతం అందిస్తున్నారు.. ఈపాటను గ్రాండ్ కార్నివాల్ ఎనర్జిటిక్ నెంబర్‌గా స్కోర్‌చేశారు. రాహుల్ సిప్లిగంజ్ వాయిస్ మెస్మరైజ్ చేసింది.. కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. ఈపాట లో మెగా స్టార్ ఎనర్జిటిక్ గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్ కనుల పండువగా ఉన్నాయి. ఫ్లూట్‌తో చేసిన సిగ్నేచర్ స్టెప్ అవుట్‌స్టాండింగ్‌గా ఉంది.. ఈ పాటలో కీర్తిసురేష్ కూడ మెగాఎనర్జీని మ్యాచ్ చేశారు. చిత్ర తారాగణం అంతా కన్పించిన ఈపాట బిగ్ స్క్రీన్‌పై చూడటానికి మెగాట్రీట్‌లా ఉండబోతోంది. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. కిశోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# ఈనెల 9న 'ఖుషి' ట్రైలర్



విజయ్ దేవరకొండ, సమంత హీరో హీరో యిన్లుగా నటిస్తున్న చిత్రం ఖుషి. పాన్ ఇండియా స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ మూవీ ని దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఇటీవలే ఖుషి సినిమా షూటింగ్ పూర్తయింది.. సెప్టెంబర్ 1న ఈచిత్రం రిలీజ్ అయ్యేందుకు రెడీ అవుతోంది.. ఈ నేపథ్యంలో సినిమా ట్రైలర్‌ను ఈనెల 9న విడుదల చేస్తున్నారు. ఇప్పటి దాకా ఖుషి నుంచి రిలీజ్ చేసిన లిరికల్ పాటలకు సూపర్బ్ స్పందన వచ్చింది. ట్రైలర్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. సెప్టెంబర్ 1న ఈసినిమాను తెలుగుతోపాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఈసినిమాను విడుదలచేస్తున్నారు.

# 'వృషభ' టీంలో భాగస్వామిగా హాలీవుడ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్

మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్, రోషన్ మేక, శనయ కపూర్, జహ్రా ఖాన్‌లతో పాన్ ఇండియా వైడ్‌గా చేస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'వృషభ'. ఈ ప్రాజెక్టులోకి హాలీవుడ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ నిక్‌తుర్లో భాగస్వామి అయ్యారు. మూన్‌లైట్ (2016), త్రీ బిల్‌బోర్డ్స్ అవుట్ సైడ్ ఎబ్బింగ్, మిస్సోరి (2017) వంటి ఎన్నో హాలీవుడ్ చిత్రాలు నిక్ తుర్లో నిర్మించారు. సహ నిర్మాతగా వ్యవహరించారు. వృషభ టీంలోకి నిక్ తుర్లో రావటంతో ఈ సినిమా హాలీవుడ్ రేంజ్‌లో తెరకెక్కబోతోంది. ఈచిత్రానికి సంబంధించి వీడియోను రిలీజ్ చేశారు.. ఇందులో సినిమాలోని సెట్స్, ఎంత భారీగా తెరకెక్కించబోతున్నారనే విషయాన్ని చూపించారు. హాలీవుడ్ స్టైల్‌ను ఫాలో అవుతూ తీస్తున్న మొదటి సినిమాగా ఈచిత్రం రికార్డులకు ఎక్కింది. ఈసందర్భంగా నిక్ తుర్లో



మాట్లాడారు.. వృషభ అనేది నా మొదటి ఇండియన్ మూవీ అని అన్నారు. ఈసినిమాలో నేను భాగస్వామిని కావటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. హాలీవుడ్ కాకుండా ఇతర దేశాల్లో నేను పనిచేస్తున్న మొదటి సినిమా అన్నారు. అలానే నేను ఫస్ట్‌టైం ఓ బహుభాషా సినిమాకు పనిచేస్తున్నానని అన్నారు. నేను ప్రతి సినిమాను మొదటి సినిమాలానే ఫీల్ అవుతానని చెప్పారు.. ప్రతి సినిమా నుంచి ఏదో ఒకటి కొత్తవిషయాన్ని నేర్చుకుంటూ ఉంటానని అన్నారు. వృషభ సైతం అలాంటి ఓ అందమైన ప్రయాణం అవుతుందని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత విశాల్ గుర్నాని మాట్లాడుతూ, తండ్రీ కొడుకుల మధ్య వచ్చే హై ఆక్టేన్ ఎమోషన్ డ్రామాగా రాబోతోందన్నారు. కనెక్ట్ మీడియా, బాలాజీ టెలీఫిల్మ్స , ఏవీఎస్ స్టూడియోస్ సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నాయి. నంది కిశోర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఏకకాలంలో తెలుగు, మలయాళ భాషల్లో తెరకెక్కిస్తున్న ఈ మూవీని హిందీ, కన్నడ, తమిళ భాషల్లోనూ రిలీజ్ చేయబోతున్నారు.

# ఈనెలలోనే రాబోతున్న 'మృగం'

ఫోర్ ఎస్ ఫ్రేమ్స్ పతాకంపై ఆది పినిశెట్టి, పద్మప్రియ జంటగా సామి దర్శకత్వంలో కార్తీక్ జై నిర్మాణ సారథ్యంలో తెరకెక్కిన చిత్రం మృగం. తమిళంలో మిరుగం పేరుతో రిలీజై హిట్టయిన ఈసినిమా ఇపుడు తెలుగులోకి మృగం పేరుతో రీరిలీజ్‌కు సిద్ధమైంది.. ఇది ఒక యాక్షన్ రొమాంటిక్ ఎంటర్ టైనర్ .. ఈచిత్రానికి సామి దర్శ కత్వం వహించారు.. సంగీత దర్శకుడు నటేష్ మురళి స్వరాలు అందించారు. ఒక గ్రామంలో అచ్చోసిన ఆంబోతులా తిరుగుతూ ఎవరికీ లొంగ కుండా కన్పించిన ప్రతి అమ్మాయినీ అనుభవిస్తూ తిరిగే మొరటు యువకుని పాత్రలో హీరో ఆది నటించారు. అదే సమయంలో ఎవరికీ భయపడ కుండా మగ రాయుడిలా పెరిగిన పద్మప్రియ ఆ మొరటు యువకునిడి ఎదిరించటంలోకానీ, అతనితో పోటీపడటంలోగానీ, తనను తానే సాటి అనే విధంగా సినిమా అద్భుతంగా ఉంటుంది.. ఈచిత్రం ఈనెల 18న విడు దలకు సిద్ధమైంది.. ఈచిత్రం కాపీరైట్ హక్కుదారులు బి.గోపాల్.. నిర్మాత కార్తిక్ జై.



# 'వాల్తేరు వీరయ్య'కు మించి హిట్ అవుతుంది: చిరంజీవి

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళా శంకర్'.. స్టైలిష్‌మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రంలో తమన్నా భాటియా, కీర్తి సురేష్ , సుశాంత్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. రామబ్రహ్మం సుంకర ఈచిత్రతాన్ని భారీ బడ్జెట్‌తోనిర్మిస్తున్నారు.. ఈచిత్రం ఆగస్టు 11న విడుదల కానున్న నేపథ్యంలో యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించింది..మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, ప్రముఖ నిర్మాత టీజీ విశ్వప్రసాద్, ఎంఎం రత్నం, దర్శకుడు గోపీచంద్ మలినేని, బాబీ, వంశీ పైడిపల్లి, సంపత్ నంది, బుచ్చిబాబు సాన తదితరులు పాల్గొన్నారు. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, అమ్మ ప్రేమ ఏనాటికి పాతది కాదని, అలాగే అభిమానులు చూపించినప్రేమ కేరింతలుఎపుడూ విన్నా ఫ్రెష్‌గా ఉంటాయన్నారు.. ఎపుడు చెవిన పడ్డా హృదయాన్ని కదలిస్తుందన్నారు. భగవంతులు నాకు ఇలాంటి జన్మ నిచ్చినందుకు సర్వదా కృతజ్ఞుడినై ఉంటానని అన్నారు. అభిమానులు గర్వపడేలా ఉండాలని, అభిమానుల కోసం నా వ్యక్తిత్వాన్ని, నడవడికను మార్చుకుంటూ వచ్చానని అన్నారు. ఇంతమందికి స్ఫూర్తిదాయకంగా ఉన్న నేను ఆచితూచి అడుగులు వేయాలని ఎప్పటికపుడు నేర్చుకుంటూ మా అన్నయ్య అని మీరంతా గర్వంగా చెప్పుకునేలా ఈస్థాయికి వచ్చానని అన్నారు. ఖైదీనెంబ 150తో నాకు నచ్చితేనే చేస్తాను. నాకు నచ్చితేనే చూస్తాను..అనే డైలాగ్ ఉందని, భోళాశంకర్ నాకు నచ్చింది కాబట్టి చేశానని అన్నారు. నాకు నచ్చింది కాబట్టే చూశానని అన్నారు. అంతగా నచ్చిన సినిమా మీ అందరిచేత మార్కులు వేయించుకుంటుందనే ధైర్యంతోనే ఆగస్టు 11న సినిమా మీ ముందుకు రాబోతోందని అన్నారు. మంచి కంటెంట్ ఉన్నపుడు రీమేక్ చేయటంలో తప్పు లేదన్నారు.. వేదాళం మంచిసినిమా అన్నారు. అలాంటి కంటెంట్ ప్రేక్షకులను చూపించాలనే ఉద్దేశ్యంతోనే భోళాశంకర్ చేసినట్టు



తెలిపారు. షూటింగ్ చాలా ఉత్సాహంగా జరిగింద న్నారు. ఈసినిమా ఆల్‌రెడీ మా మనసుల్లో సూపర్‌హిట్ అయి పోయిందనే ఫీలింగ్ వచ్చేసిందన్నారు. మెహర్ రమేష్ దర్శకుడిగా మాత్రం తన స్వయంకృషితోనే ఎదగాలని కష్టపడ్డాడని అన్నారు. మొన్న బ్రో వేడుకలు పవన్‌కల్యాణ్ చెప్పినట్టు ఇండస్ట్రీ అనేది ఒకరిసొత్తు కాదని అన్నారు. ఇది అందరికీ అని అన్నారు. ప్రతిభను ప్రోత్సహించటానికి మా వంతు ప్రయత్నం చేస్తామ న్నారు. ప్రతిభను ప్రోత్సహించటం నా బాధ్యత అని అన్నారు. కొత్తరక్తం వస్తేనే కొత్త రక్తం వస్తుందన్నారు. ఇండస్ట్రీ అక్షయ పాత్ర వంటిదన్నారు. ఎంతమంది వచ్చినా సరే అన్నం పెడుతుందని చెప్పారు. ఈ ఇండస్ట్రీ నన్ను ఆదరించి ప్రోత్స హించిందనే కంటే నన్ను ప్రోత్సహించి భుజానకెత్తుకుంది ప్రేక్షకులు ఇది సత్యం అన్నారు. సినిమా విషయానికొస్తే ఇందులో తమన్నా మాస్ కామెడీ పాత్రచేసిందన్నారు. తన పాత్ర చాలా బాగుంటుందన్నారు. కీర్తి సురేష్ మహానటి అన్నారు. మా ఇంట్లో బిడ్డలా అన్పిసుతనందన్నారు. మహతి స్వరసాగర్ అద్భుతమైన సంగీతం అందించారని అన్నారు. నిర్మాత అనిల్ సుంకర గారి తండ్రి రామ్‌బ్రహ్మం సుంకర, ఆయన పేరు వేస్తే ఆయన ఆశీస్సులు ఉన్నట్టే అన్నారు. మీ అందరి ఆశీస్సులతో ఈచిత్రం తప్పకుండా హిట్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈచిత్రం వాల్తేరు వీరయ్య కు మించిన హిట్ అవుతుందని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. అల్లు అరవింద్, దర్శకుడు మెహర్ రమేష్, నిర్మాత అనిల్ సుంకర, కీర్తి సురేష్,సుశాంత్, దర్శకుడు బాబీ, గోపీచంద్ మలినేని, వంశీ పైడిపల్లి, బుచ్చిబాబు సాన, దర్శకుడు సంపత్ నంది, నిర్మాత విశ్వప్రసాద్, ఎంఎం రత్నం, శ్రీముఖి, హైపర్ ఆది,రామ్‌లక్ష్మణ్ మాస్టర్స్ ప్రసంగించారు.




# భట్టివిక్రమార్కచే 'సంహారం' టీజర్

శ్రీరాముల నాగరత్నం సమర్పణలో శ్రీరత్న మేఘన క్రియేషన్స్ ఆదిత్య శశాంక్, కవితమహతో హీరో ,హీరో యిన్లుగా , సాకేత్ సాయిరాం, స్నేహ శర్మ, రాథోడ్, రామ్ కుర్ణవల్లి, రామకృష్ణ, కోటయ్య నటీనటులుగా నటిస్తున్నారు.. సంహారం చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈచిత్రం టీజర్‌ను సిఎల్‌పి లీడర్ భట్టి విక్రమార్క విడుదల చేశారు.. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ, సమాజం లో మహిళల పాత్ర వారి స్థితిగతులు గురించి దర్శకుడు ధర్మ ఈచిత్రంలో చక్కగా చిత్రీకరణ చేశారన్నారు. ఈచిత్రం మంచి విజయం సాధిం చాలని కోరుకుంటున్నానని అన్నారు.





# 'జవాన్'లో మరోసారి లుంగీ డ్యాన్స్

బాలీవుడ్ బాద్షా షారూఖ్‌ఖాన్‌కు లుంగీతో ఉన్న అనుబంధం ఎంతో ప్రత్యేకమైంది.. గతంలో ఆయన హీరోగా నటించిన చెన్నై ఎక్స్‌ప్రెస్ చిత్రంలో లుంగీ డాన్స్ సాంగ్ ఎంత పాపులర్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పాల్సినపనిలేదు.. అపుడే కాదు రీసెంట్‌గా జవాన్ సినిమాలో దుమ్మురేపేలా .సాంగ్‌లోనూ లుంగీతో షారూఖ్‌కి ఉన్న అనుబంధం మరోసారి తేటతెల్లమైంది.. ఈ సాంగ్ మ్యూజిక్ చార్ట్స్‌లో ప్రపంచ వ్యాప్తంగా పాటకు తగ్గట్టే నిజంగా టాప్‌లో ఉండి దుమ్ము దులుపుతోంది.. యాదృచ్ఛికంగానే జరిగినా లుంగీ కట్టుకుని డాన్స్ చేయటం అనేది షారూఖ్‌కి లక్ అనే చెప్పాలి. ఆయన పవర్‌తో పాటు లుంగీ లుక్ కూడ తోడైందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. కేవలం ఆయన మాత్రమే కాదు. వెనుక ఉండే వెయ్యి మందికి పైగా బ్యాగ్రౌండ్ డ్యాన్సర్లు సైతం లుంగీ



కట్టుకుని డ్యాన్స్ చేయటం వల్ల పాటకు ఓ ప్రత్యేకమైన స్టైల్ క్రియేట్ అయ్యింది..మరో అనుకోకుండా కలిసి వచ్చిన మరో విషయం ఏంటంటే.. ఇందులోప్రియమణి కూడ ఉండటం .. చెన్నై ఎక్స్‌ప్రెస్‌లో ఆమె షారూఖ్‌తో కలిసి లుంగీ డాన్స్ చేసిన సంగతి తెలిసిందే.. ఇపుడు మరోసారి ఆమె కింగ్‌ఖాన్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది.. పాజిటివ్ ఎనర్జీతో ఈ పాట షారూఖ్‌కి మ్యూజిక్‌పై ఉన్న కనెక్షన్‌ను ఎలివేట్ చేస్తోంది. ఈపాటకు 24 గంటల్లోనే 46 మిలియన్ వ్యూస్ రావటం టాక్ ఆఫ్‌ది ఇండ్రస్టీగా మారింది.. జవాన్ చిత్రాన్ని రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానంర్‌పై అట్లీ దర్శకత్వంలో గౌరీఖాన్ నిర్మిస్తున్నారు. గౌరవ్ వర్మ ఈసినిమాకు సహనిర్మాత. సెప్టెంబర్ 7న జవాన్ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళభాషల్లో రిలీజ్ కానుంది.

# 'కథా కేళి'తో సతీష్‌వేగేశ్న కొత్త ప్రయత్నం

చింతా గోపాలకృష్ణారెడ్డి సమర్పణలో శతమానం భవతి ఆర్ట్స్ బ్యానర్‌పై సతీష్ వేగేశ్న దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం కథా కేళి..తాజాగా ఈచిత్రం టీజర్ లాంచ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. మూవీ లోగోను అగ్ర నిర్మాత దిల్ రాజు విడుదల చేశారు. టీజర్‌ను స్టార్ డైరెక్టర్ హరీశ్ శంకర్ విడుదల చేశారు. ఈసందర్భంగా ప్రముఖ నిర్మాత దిల్ రాజు మాట్లాడారు.. వినాయక్, హరీష్‌శంకర్ సతీష్ వేగేశ్న చాలా మంది మా గుడిలో ఉన్నపుడు శతమానం భవతి కథ గురించి మాట్లాడుతూ, టైటిల్ గురించి అడిగినపుడు వినాయక్, హరీష్ చాలా బావుందన్నారని, ఆ శతమానం భవతి సినిమా మా బ్యానర్‌లో జాతీయ అవార్డు గెలుచుకుందన్నారు. ఇపుడదే పేరుతో



సతీష్ బ్యానర్ పెట్టటం చాలా సంతోషంగా ఉందన్నారు. చాలా పాజిటివ్‌గా అన్పించిందన్నారు. సతీష్ సహా అందరికీ ఆల్‌ది బెస్ట్ అన్నారు. కొత్త, పాత నటీనటులు, సాంకేతిక నిపుణులతో సతీష్ చేసిన ప్రయత్నం పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. కథా కేళి టీజర్‌ను చూస్తుంటే సతీష్ కొత్త ప్రయత్నం చేసినట్టు అన్పించిందన్నారు. సినిమా విజయం సాధించి అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నానని అన్నారు. హరీష్ శంకర్ మాట్లాడుతూ, ఈ బ్యానర్‌కు నా సపోర్ట్, కోఆర్డినేషన్ ఎపుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో చిత్ర సమర్పకుడు చింతా గోపాల కృష్ణారెడ్డి, చిత్ర దర్శకుడు సతీష్ వేగేశ్న, సంగీత దర్శకుడు ఎస్‌కె బాలచంద్రన్, సినిమాటోగ్రాఫర్ దాము నర్రావుల, పూజితా పొన్నాడ, అజయ్, నందిని, నటుడు యశ్విన్, దినేష్ తేజ్, బాలాదిత్య తదితరులు మాట్లాడారు.

# 'ధీమహి' ఫస్ట్‌లుక్

కెప్టెన్ కుజ్ ఫిలిమ్స్ పాతకంపై 7.11 పిఎం చిత్రం ఫేం సాహస్ పగడాల హీరోగా నటించిన సినిమా ధీమహి.. విరాజ్ కపూర్, సాహస్ పగడాల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సాహస్ పగడాల , నవీన్ కంటె దర్శకులు.. ఇందులో నిఖిత చోప్రా హీరోయిన్‌గా నటిస్తోంది.. షారోన్ రవి సంగీతం అందిస్తున్నారు. షూటింగ్, నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫస్ట్‌కాపీతో విడుదలకు సిద్ధమైంది. చిత్రం మొదటి పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం యూనిట్ మాట్లాడింది.. ఈచిత్రం చాలా కొత్తగా ఉంటుందని తెలిపారు. సాహస్ పగడాల ఈచిత్రంలో నటిస్తూ స్వీయ దర్శకత్వం వహిస్తు న్నారు. ఇది ఒక థ్రిల్లర్ చిత్రం. త్వరలోనే పాటలను ట్రైలర్, చిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని మేకర్స్ వివరించారు.



# నూరేళ్ల బంధమా? వాణిజ్య ఒప్పందమా!

కర్ణాటక రాష్ట్రం కొదిగి జిల్లాలో ఒక వ్యక్తి ఇటీవల పంచాయతీ అధికారిని ఒక చిత్రమైన వినతి పత్రం ఇచ్చాడు. తాను కాంట్రాక్ట్స్ చేస్తూ నెలకు ఏభైవేల రూపాయలవరకు సంపాదిస్తానని, తనకి 27 ఏళ్ళ వయస్సు వచ్చిందని ఎవరూ పిల్లనివ్వడం లేదని, అందువల్ల ప్రభుత్వం తనలాంటి పెళ్లికాని యువకులకు 'కన్య యోగం' అనే పథకం ప్రవేశపెట్టి పెళ్లిళ్లు చేయాలనీ ఆ వినతిపత్రంలో కోరాడు. దక్షిణ భారత దేశంలో పెళ్లీడుకు వచ్చిన లేదా పెళ్లి వయస్సు దాటిన యువకులు పెళ్లిళ్లు ఆవక పడుతున్న అవస్థలకు ఈ ఉదంతం అద్దం పడుతుంది.

పెళ్లంటే నూరేళ్ల పంట అంటారు. ప్రతి వ్యక్తి జీవితంలో



పెళ్లి ఒక సుమధుర ఘటం. రెండు మనసులు ఒకటై జీవితాంతం ఒకరికొకరు తోడు నీడగా జీవించడానికి పడే తొలి అడుగు. ఇటీవల ఆడపిల్లల తల్లితండ్రులలో అనారోగ్యకరమైన మార్పు వచ్చింది. అబ్బాయి స్థిరాస్తి, ప్యాకేజీ, అతడు తనకు కన్నవారి బరువుబాధ్యతలు యోయాల్సిన అవసరం ఉందా లేదా వంటి లెక్కలకు ఇచ్చే ప్రాధాన్యం కుర్రాడు తమ బిడ్డకు యోగ్యుడా, ప్రేమించే హృదయం కలిగినవాడా, ఇద్దరూ జంట అయితే సుఖసంతోషాలతో జీవించగలరా అన్న అంశాలకు ఇవ్వడం లేదు. ఈ పైత్యం వల్ల చాలా మంది అబ్బాయిలు మంచి ఉద్యోగం, జీతం ఉన్నా, వయస్సు ముప్పై దాటినా పెళ్లికాని ప్రసాదులుగా మిగిలిపోతున్నారు.

**మధ్య తరగతికి తిప్పలు....** అమ్మాయిలలోను, అమ్మాయిల తల్లితండ్రులలోను పెరిగిన పేరాశవల్ల ఈ పరిస్థితులు ఏర్పడ్డాయి. అందుకుకాక పోయిన ఎక్కువ శాతం మంది అమ్మాయిల తల్లితండ్రులు ఈ విధంగా ఉన్నారు. దక్షిణాది రాష్ట్రాలన్నిటిలోను ఈ పరిస్థితి ఉన్నా తెలుగు రాష్ట్రాల్లో దారుణంగా ఉంది. పోని పురుష, స్త్రీ నిష్పత్తిలో ఏవైనా గణనీయమైన హెచ్చుతగ్గులు వచ్చాయా అంటే అదీ లేదు. ధనికులకు, పేదలకు పెళ్ళి విషయంలో ఎలాంటి ఇబ్బందీ లేదు. ధనికులకు డబ్బులకు లోటు ఉండదు కనుక మిగతా విషయాలు సరిపోతే పెళ్లిళ్లు కుదురుతాయి. పేదలకు డబ్బుల విషయం గురించి ఆలోచించే అవసరమే లేదు కనుక తక్కిన విషయాలు కుదిరితే పెళ్లి అయిపోతుంది. ఇక ఇబ్బందులన్నీ మధ్యతరగతి వారికే. వీళ్ళలో కొంతమందికి వ్యాపారాల వల్లో, లంచాల వల్లో, రియల్ ఎస్టేట్ వల్లో ఎంతో కొంత ధనికుల జాబితాలో చేరారు. దాంతో ఈ పరిస్థితి ఏర్పడింది.

**వరకట్నంగా రూపాంతరం చెందిన వైరస్.....** అనేక మ్యారేజ్ బ్యూరోలు ఉన్న ఇటీవలి కాలంలో ప్రతి కులానికి సంబంధించి జిల్లాల వారీగా వాట్సప్ గ్రూపులు నడుపుతున్నారు అబ్బాయిల, అమ్మాయిల తల్లిదండ్రులు తమ పిల్లల వివరాలు, ఫోటోలు ఆ గ్రూపులలో పెడుతున్నారు. వాటిలో అమ్మాయిల తల్లితండ్రుల కోరికలు చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతోంది. వివాహం అనే బంధానికి సోకిన వరకట్నం అనే వైరస్ ఇప్పుడు వధుకట్నంగా మ్యూటేషన్ చెందిందా అనిపిస్తోంది. తమ కుమార్తె వివరాలు చెబుతూ తాము తమ అమ్మాయికి ఎంత కట్నం ఇస్తారో చెబుతూ ఎంత ఆస్తి ఉన్న అబ్బాయి కావాలో చెబుతున్నారు. ఉదాహరణకి తమ అమ్మాయి సాఫ్ట్‌వేర్ ఉద్యోం చేస్తోందని, తాము ఒక ఎకరం పొలం కట్నంగా ఇస్తామని, పది ఎకరాలు ఉన్న అబ్బాయిలు మాత్రమే సంప్రదించాలన్న షరతు పెడుతున్నారు. ఇటీవలి కాలంలో అమ్మాయిలలు కూడా ఉన్నత చదువులు ముఖ్యంగా ఇంజనీరింగ్ కోర్సులు చదవడం, దానికి తగ్గట్టుగానే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు పొంది లక్షల్లో జీతాలు రావడంతో అమ్మాయిల తల్లితండ్రుల కోరికలు పెరిగాయి. పాతిక ముప్పై ఏళ్ల క్రితం అబ్బాయిల తల్లితండ్రుల డిమాండ్లు ఉండేవి. అవి ఇప్పుడు రివర్స్ అయి అమ్మాయిల తల్లితండ్రుల కోరికలు పెరిగాయి. వీటి వల్లే పెళ్లిళ్లు ఆలస్యం అవుతున్నాయి. అమ్మాయిలకు ముప్పై ఏళ్లు దాటినా కూడా తల్లితండ్రులు కంగారు పడడం లేదు. గతంలోను ఆస్తుల గురించిఆలోచించినా మంచి కుటుంబం, మంచి మనుషుల వంటివి కూడా పరిగణించేవారు. ఇప్పుడు అదే లేదు. డబ్బులు బాగుంటే మంచి మనుషుల కింద లెక్కే. ఎక్కువ డబ్బులు ఉంటే ఎక్కువ యోగ్యులు, ఎక్కువ అనుకూల సంబంధం, డబ్బులే లేకపోతే చేతగాని వాళ్లు అని లెక్కకడుతున్నారు. కేవలం డబ్బులు మాత్రమే సంసారం ప్రేమానురాగలతో చక్కగా సాగేలా చేయగలవా?గతంలో ప్రతి గ్రామంలోను, ప్రతి కులంలోనూ మంచి చెడ్డలు చెప్పే పెద్ద వాళ్లు ఉండేవారు. ఇప్పుడు డబ్బున్న వాళ్లే పెద్ద మనుషుల కింద లెక్క. ఈ దోరణి మారకపోతే భవిష్యత్తులో సమాజంలో అశాంతి ఏర్పడు ప్రమాదం ఉంది. సమాజ హితం కోరేవారు. కులపెద్దలు, ప్రవచన కర్తలు వీటి గురించి ప్రజలలో చైతన్యం తీసుకురాకపోతే భావి తరాల వైవాహిక బంధం పూర్తిగా వాణిజ్య ఒప్పందం స్థాయికి దిగజారే ప్రమాదం ఉంది.

- మేడపాటి శ్రీనివాసరెడ్డి

# కలలకి స్వయంగా రెక్కలు తొడగాలని..

**నింగిలో రెక్కలు కట్టుకుని ఎగరాలన్నది ఆమె కల.. కానీ ఆ కల అంత సులభంగా నెరవేరలేదు. తన తర్వాత వాళ్లైనా ఆ కష్టం పడకూడదని వాళ్ల కలలకి తనే స్వయంగా రెక్కలు తొడగాలని అనుకుంది వివ్య. విమానంలో క్యాబిన్‌క్రూగా వెళ్లాలనుకొనేవారికి తగిన నైపుణ్యాలు అందించి 1500 మందిని ఆ రంగంలో ప్రోత్సహించారామె.. ఇంతవరకూ రావడం ఎలా సాధ్యమైందో తన మాటల్లోనే..**



మాది బెంగళూరు. మా కుటుంబంలో అమ్మాయిలెవరకూ ఇంజినీరింగ్ చదవలేదంటూ నన్ను అందులో ప్రోత్సహించారు. అలా మెడికల్ ఎలక్ట్రానిక్స్‌లో చేరినా మా మనసు మాత్రం విమానయానరంగంపైనే ఉండేది. ఇప్పటిలా సమాచారం తెలుసుకోవడానికి మైబెల్, గూగుల్ లేవు. మూడో ఏడాదిలో ఉండగా టివిలో ఓ కార్యక్రమం నన్ను ఆకట్టుకుంది.ఎయిర్ హోస్టెస్‌ల శిక్షణపై వస్తున్న ప్రత్యేక కార్యక్రమం అది. ఇంజినీరింగ్ మానేసి, అందులో చేరతా అంటే.. నాన్న చదువుపూర్తికానివ్వు అన్నారు. మద్యలో ఇండియన్ ఎయిర్‌లైన్స్ ప్రకటన చూసి పరీక్షలు రాశా. అన్నీ రౌండ్లు అయ్యాయి. ఆఖరి మెడికల్ రౌండ్‌లో చేదు అనుభవం. బరువు అరకేజీ ఎక్కువగా ఉన్నానని తీసుకోలేదు. ఇంటికొచ్చి చాలా బాధపడ్డాను. వారం రోజుల పాటు ఏం తినలేదు. ఎయిర్‌హోస్టెస్ కావాలన్న నా కల నెరవేరలేదు. ఇండియన్ ఎయిర్‌లైన్స్ రెండేళ్లకి ఒకసారి మాత్రమే ఉద్యోగ ప్రకటనలు ఇచ్చేది. మరోసారి రాయడానికి నా వయసు అయిపోయింది. ఆ తర్వాత మెడికల్ ఎలక్ట్రానిక్ ఎక్విప్‌మెంట్‌కు సంబంధించిన ఓ సంస్థలో ఉద్యోగానికి చేరా. కొన్నిరోజులే. అక్కడ చేయలేక ఉద్యోగానికి రాజీనామా చేసి ఎయిర్ ఇండియాకి దరఖాస్తు చేసుకున్నా. గత అనుభవంతో డైటింగ్, వ్యాయామాలతో ఫిటినెస్ కోసం చాలా కష్టపడ్డా. పదివేలమంది హాజరయ్యారు. వాళ్లని చూస్తే నాలో దిగులు పుట్టింది. ఈసారైనా సాధిస్తానా నాన్న ధైర్యం చెప్పారు. ఫలితాలు చూస్తే.. బెంగళూరు నుంచి ఇద్దరు ఎంపికైతే అందులో నేనొక్కదాన్ని. ముంబయిలో శిక్షణ. ఆరునెలలపాటు అమ్మానాన్నలకు దూరంగా ఉన్నా. క్యాబిన్ క్రూగా కీలక బాధ్యతలు, సేవలు ఉంటాయి. భద్రతా నియమాల విషయంలో చాలా కఠినంగా ఉండాలి. అనుకోని ప్రమాదం ఏర్పడితే ప్రయాణికుల రక్షణ వంటివి మా బాధ్యతలే. అలా 2004లో ఉద్యోగంలో చేరి 5 ఏళ్లలో న్యూయార్క్, లాస్‌ఏంజిల్స్, షికాగో, లండన్, పారిస్, టోక్యో.. ఇలా ప్రపంచాన్ని చుట్టూశా. వారంలో రెండు రోజులు మాత్రమే ఇండియాలో..మిగిలిన రోజులు విదేశాల్లోనే. పెళ్లై ఇద్దరు పిల్లలు అబ్బాయిలు పుట్టేసరికి వాళ్ల ఆలనాపాలనా కష్ట మైంది. దాంతో ఉద్యోగాన్ని వదిలి బెంగలూరుకొచ్చేశా. ఎటువంటి బ్యాక్‌గ్రౌండ్‌లేని నేనే అవకాశం దక్కించుకున్నప్పుడు మధ్యతరగతి పిల్లలు ఎందుకు దక్కించుకోలేదు? అనుకున్నా. వాళ్ల కలలు కూడా నిజం చేయాలని పిల్లల్ని చూసు కొంటూనే ఫ్రాంక్‌ఫిన్ ఇన్‌స్టిట్యూట్‌లో క్యాబిన్‌క్రూ శిక్షకురాలిగా చేరా. ఆ తర్వాత మరికొన్ని సంస్థల్లో పనిచేయడంతో ఈ శిక్షణపై లోతైన అవగాహన వచ్చింది.

**దూరం కాలేక...** వేర్వేరు సంస్థల్లో చాలామంది పిల్లలకు శిక్షణ ఇచ్చిన అనుభవంతో 2017లో వెర్వే ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏవియేషన్ అకాడమీని సొంతంగా స్థాపించా. ఏడాదికే విద్యార్థుల సంఖ్య పెరగడంతో ఈ రంగంలో నిపుణులను ట్రైనీస్, మెంటర్స్ గా నియమించా. ఆ తర్వాత 'మ్యాన్‌క్యూ గ్లోబల్ ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ సంస్థతో కలిసి పనిచేస్తూ.. వెర్వే మ్యాన్‌క్యూ ఏవియేషన్ అకాడమీ'ని ప్రారంభించాం. ఎయిర్‌పోర్ట్ మేనేజ్‌మెంట్, క్యాబిన్ క్రూ, ఎయిర్‌పోర్ట్ గ్రౌండ్ ఆపరేషన్స్ వంటివాటిలో డిప్లొమా సహా ఎయిర్‌లైన్ కస్టమర్ సర్వీస్‌లో సర్టిఫికేషన్ కోర్సులు అందిస్తున్నాం. ఇప్పటివరకు దాదాపు 1500 మందికిపైగా విద్యార్థులకి శిక్షణ అందించా. వెయ్యిమంది ఎయిర్‌పోర్ట్ గ్రౌండ్ ఆపరేషన్స్‌లో ఉద్యోగాలు అందుకున్నారు. వాళ్ల సంతోషాన్ని నాతో పంచుకుంటూ ఉంటే వాళ్లంతా నా కుటుంబమే అనిపిస్తుంది. ఈ సేవలకుగాను వెయ్యిమంది ఆసియా ప్రముఖుల్లో ఒక్కరిగా గ్లోబల్ ఇంక్యుబేటర్ ఫర్ ఉమెన్ సంస్థ ఉమెన్నోవేటర్‌గా గుర్తించింది.

**సమన్వయమే నా రహస్యం..** నీ సామర్థ్యం కన్నా తక్కువకలలు కనొద్దని చెప్పేవారు నాన్న. అలా కుటుంబం నుంచి అందిన ప్రోత్సాహమే నన్నీ కెరియర్‌వైపు నడిపించింది. కానీ పిల్లల్ని చూసుకుంటూ కెరియర్‌ని సమన్వయం చేసుకోవడం కష్టమైంది. అందుకే బ్రేక్ తీసుకున్నా. యోగా, ప్రాణాయామం వంటివి తర్వాత కెరియర్‌ని ప్రారంభించడానికి కావాల్సిన శక్తిని అందించాయి.❑

**చెలి చిట్కా** దుస్తులపై కుంకుమ మరకలు పడితే.. ఆ ప్రాంతాన్ని ముందుగా చల్లని నీటితో తడపండి. తర్వాత మొక్కజొన్న పిండితో రుద్ది కాసేపయ్యాక ఉతికేయండి. ❑

# కంటిని కాపాడే క్యారెట్



**ఇంట్లో మమ్మీ క్యారెట్ జ్యూస్ చేస్తే ఇష్టంగా తాగుతారు కదా! మరి క్యారెట్ తీసుకోవడం వల్ల ఎలాంటి పోషకాలు లభిస్తాయో తెలుసా?**

- క్యారెట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఫైబర్ పుష్కలంగా లభిస్తాయి.
- విటమిన్-ఎ అధికంగా లభిస్తుంది. అంతేకాకుండా ఇందులో ఉండే ఫ్లావనాయిడ్ కాంపౌండ్స్ చర్మాన్ని, ఊపిరి తిత్తులను రక్షిస్తాయి. చక్కంటి చూపు బాగుండా లంటే క్యారెట్ ఎక్కువగా తీసుకోవాలి.
- కాలేయ కణాల్లో కెరోటిన్స్ విటమిన్-ఎగా మారతాయి. క్యారెట్‌లో లభించే ముఖ్యమైన యాంటీ ఆక్సిడెంట్ బీటా కెరోటిన్.
- క్యారెట్‌లో ఉండే ఫాల్కరినల్ అనే కాంటీ ఆక్సిడెంట్ కేన్సర్‌పై పోరాటానికి ఉపయోగపడుతుందని పరిశోధనల్లో వెల్లడయింది.
- ఇందులో మిటమిన్-సి కూడా లభిస్తుంది. కణాల ఆరోగ్యానికి, దంతాలు, చిగుళ్ల సంరక్షణకు ఉపయోగపడుతుంది.
- ఫోలిక్ యాసిడ్, పిరిడాక్సిన్, థయామిన్ వంటి విటమిన్లు క్యారెట్‌లో లభిస్తాయి. జీవక్రియలు సక్రమంగా జరగడానికి ఇవి ఉపకరిస్తాయి.
- కాపర్, క్యాల్షియం, పొటాషియం, మాంగనీస్, ఫాస్పరస్ వంటి మినరల్స్ సైతం క్యారెట్ తీసుకోవడం వల్ల శరీరానికి అందుతాయి. ❑

# బాడీ లోషన్ రాసుకునే ముందు..

ఎప్పటికప్పుడు మారే వాతావరణం చర్మంపైనా ప్రతికూల ప్రభావం చూపుతుంది. తద్వారా చర్మం పొడిబారి నిర్జీవంగా మారుతుంది. అయితే చర్మంలో తేమని నిలిపి ఉంచడానికి ఏదో ఒక క్రీమ్/బాడీ లోషన్ రాసుకుంటే సరిపోతుందనుకుంటారు చాలామంది. కానీ వీటిలో కూడా చర్మతత్వానికి నప్పే లోషన్లను ఎంచుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు. అప్పుడే ఫలితం ఉంటుందంటున్నారు.

**కాస్త తడిగా ఉన్నప్పుడే..** ముఖానికి లేదా చర్మానికి క్రీము, లోషన్లు.. మొదలైనవి రాసుకునే ముందు చర్మాన్ని శుభ్రం చేసుకోవడం తప్పనిసరి. అలాగే చర్మం కాస్త తడిగా ఉన్నప్పుడే వాటిని రాసుకోవాలి. అప్పుడే అది చర్మ గ్రంథుల్లోకి చేరే అవకాశం ఉంటుంది. తద్వారా చర్మం తేమను కోల్పోకుండా జాగ్రత్తపడచ్చు.



**స్నానం చేసినర వెంటనే..** క్రీమ్ లేదా బాడీలోషన్స్ ఎప్పుడు పడితే అప్పుడు కాకుండా.. స్నానం చేసిన వెంటనే రాసుకోవాలి. ఎందుకంటే ఆ సమయంలో చర్మ కణాలు తెరుచుకొని ఉంటాయి. కాబట్టి ఆ సమయంలో క్రీమ్ లేదా లోషన్స్ రాసుకుంటే అది చర్మం గ్రంథుల్లోకి చేరి సులభంగా ఇంకుతుంది. అలాగే స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొట్టిన తర్వాత కూడా తప్పకుండా క్రీమ్ లేదా బాడీలోషన్ రాసుకోవాలి. లేదంటే నీటిలో ఉండే క్లోరిన్ వల్ల చర్మం మరింత పొడిగా మారే ప్రమాదం ఉంటుంది.

**చర్మం ఉష్ణోగ్రతను బట్టి...** చర్మం కాస్త వేడిగా



ఉన్నప్పుడే క్రీమ్ లేదా లోషన్స్ రాసుకుంటే అవి చర్మంలోకి సులభంగా ఇంకుతాయంటున్నారు నిపుణులు. అందుకే క్రీమ్ లేదా లోషన్ రాసుకునే ముందు చర్మం చల్లగా అనిపిస్తే.. గోరువెచ్చని నీళ్లలో ముంచిన టవల్‌తో తుడుచుకొని ఆపై లోషన్‌ను చర్మానికి అప్లై చేసుకోవాలంటున్నారు.

**ఎన్నో ప్రయోజనాలు...**

- పొడిబారి నిర్జీవంగా మారిపోయిన చర్మానికి క్రీమ్ లేదా లోషన్ రాసుకోవడం వల్ల అది తేమను సంతరించుకోవడంతోపాటు పునరుత్తేజితం అవుతుంది.
- బాడీ లోషన్ చర్మంపై ఉన్న మచ్చల్ని క్రమంగా తగ్గించడానికీ ఉపయోగపడుతుంది.
- అలాగే బాడీ లోషన్ వెదజల్లే పరిమళాలు మానసిక ప్రశాంతతనూ అందిస్తాయి.
- గరుకుగా ఉండే చర్మ భాగాలపై తరచుగా క్రీమ్ లేదా లోషన్స్ అప్లై చేయడం వల్ల కొన్నాళ్లకు అవి మృదువుగా మారతాయి.

❑



# పిల్లలు ఎత్తు పెరగడం ..

**పిల్లలు తగినంత ఎత్తు పెరగకపోతే తల్లి దండ్రులు పడే ఆందోళన అంతా ఇంతా కాదు.**



పిల్లలు సాధారణంగా యుక్తవయస్సు వచ్చే వరకు ఎత్తు పెరుగుతారు. కాబట్టి బాల్యం నుంచే తగినంత ఎత్తు పెరిగేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలకు పాలు, పాల ఉత్పత్తులతో పాటు తాజా పండ్లు ఇవ్వాలి. పాలలో కాల్షియం ఉంటుంది. ఎసెన్షియల్ మినరల్స్ ఉంటాయి. ఇవి ఎముకల ఎదుగుదలకు బాగా ఉపకరిస్తాయి. పెరుగు, పనీర్,ఛీజ్ వంటివి కూడా రోజూ మెనూలో ఉండేలా చూడాలి. పిల్లలు కార్బోనేటెడ్ డ్రింక్స్, కేఫెన్ ఉన్న డ్రింక్స్ ఎక్కువగా తాగకుండా చూడాలి. వాటికి బుదులుగ ఆరోజూ నీళ్ల ఎక్కువగా తాగేలా చూడాలి. నీళ్ల ఎక్కువగా తాగడం వల్ల బాడీ మెటబాలిజం పెరుగుతుంది. టాక్సిన్స్ పోయి జీర్ణశక్తి పెరుగుతుంది. ఎముకల పెరుగుదల బాగుంటుంది. పిల్లలు రోజూ తగినంత సమయం నిద్రపోయేలా చూడాలి. శరీరానికి సరిపడా నిద్ర లభించినప్పుడు పెరుగుదల ఉంటుంది. కణజాలానికి తగినంత రెస్ట్ లభించినపుడు శరీరంలో పెరుగుదల చోటు చేసుకుంటుంది. పిల్లలు ఎక్కువ ఆటలు ఆడేలా చూడాలి. వ్యాయామం చేసేలా ప్రోత్సహించాలి. క్రికెట్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, టెన్నిస్, స్విమ్మింగ్ వంటి ఆటలు ఆడటం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఆట ఏదైనా ఫిజికల్ యాక్టివిటీ ఉండేలా చూసుకుంటే గ్రోత్ బాగుంటుంది. యోగాసనాలు కూడా పిల్లలు ఎత్తు పెరగడానికి ఉపయోగ పడతాయి. ❑

# పొటాటో స్నాక్స్

**ఆలు చిప్స్ తినీతిని బోర్ కొట్టిందా! అయితే, బంగాళా దుంపతో ఈ వైరైటీ వంటకాన్ని ట్రై చేయండి. రొటీన్‌కు భిన్నంగా పొటాటో టోర్నడో రుచిని ఆస్వాదించండి.**

**కావాల్సిన పదార్థాలు...** బంగాళ దుంపలు - 3 లేదా 5 , మైదాపిండి-అర కప్పు, మొక్కజొన్న పిండి-1 టేబుల్ స్పూన్, బేకింగ్‌సోడా-అరటీ స్పూన్, ఉప్పు-కొద్దిగా, నీళ్లు- కావాల్సినన్ని, నూనె-డీప్ ఫ్రైకి సరిపడా, గార్లిక్ పౌడర్- 1 టేబుల్ స్పూన్, చీజ్ తురుము- 3 టేబుల్‌స్పూన్లు, చీజ్‌సాస్- 4 టేబుల్ స్పూన్లు పైనే,డ్రై పార్స్-అర టేబుల్ స్పూన్, ఎండు మిర్చి పొడి- 1 టేబుల్ స్పూన్.

**తయారీ :**

- ముందుగా ఒక బౌల్‌లో గార్లిక్ పౌడర్, చీజ్ తురుము, డ్రై పార్స్.. వేసుకుని బాగా మిక్స్ చేసుకుని పక్కన పెట్టుకోవాలి.
- తర్వాత ఒక్కో బంగాళదుంపను ఒక్కో పొడవాటి పుల్లకు గుచ్చి.. చాకుతో స్ప్రిల్స్‌లా కట్ చేసుకుని పెట్టుకోవాలి.
- అనంతరం వెడల్పుగా ఉండే బౌల్‌లో మైదాపిండి, మొక్క జొన్న పిండి, బేకింగ్ సోడా, ఉప్పు వేసుకుని కొద్దికొద్దిగా నీళ్లు పోసుకుంటూ పలుచటి మిశ్రమంలా చేసుకోవాలి.
- అనంతరం వెడల్పుగా ఉండే బౌల్‌లో మైదాపిండి, మొక్కజొన్నపిండి, బేకింగ్ సోడా, ఉప్పు, వేసుకుని కొద్దికొద్దిగా నీళ్లు పోసుకుంటూ పలుచటి మిశ్రమంలా చేసుకోవాలి.
- ఆ మిశ్రమంలో ఒక్కో పొటాటో స్ప్రింగ్‌ని ముంచి.. నూనెలో దోరగా వేయించాలి. అనంతరం వాటిని వరుసగా



పెట్టుకుని అటు ఇటు తిప్పుతూ గార్లిక్ చీజ్ మిశ్రమాన్ని చల్లుకోవాలి.
- ఆ పైన చీజ్ సాస్ స్ప్రిల్స్ పొడవునా స్ప్రెడ్ చేసుకుని.. చివరగా ఎండుమిర్చి పొడిని చల్లి..సర్వ్ చేసుకోవాలి . ❑

# అరటితో పరిపూర్ణఫలం



ఓ సాయంసంధ్య వేళ దుర్వాసుడు ఆదమరచి నిద్రపోతున్నాడు. సంధ్యావందన సమయం మించిపోతోందని భార్య కదళి నిద్రలేపింది. ఉలిక్కిపడి లేవడంతో దుర్వాసుడి కళ్లలోంచి కోపాగ్ని వెలువడి ఆమె భస్మమైంది.కొన్నాళ్లకు మామగారు ఇంటికొచ్చారు. ఆయనకు కోపం రాకుండా తన భార్య కదళిని శుభ కార్యాల్లో వినియోగించేలా వరమిచ్చాడు. అప్పటి నుంచి కదళీఫలం శుభసూచకమైంది. మరో కథ ప్రకారం సావిత్రి అనే శక్తిదేవత తన అందానికి గర్వించడం చూసి విరాట్ స్వరూపుడు ఆమెను భూలోకంలో బీజం లేని చెట్టుగా జన్మించమని శపించాడు. తన తప్పు తెలుసుకున్న సావిత్రి శాపవిముక్తి కోసం తపస్సు చేయగా కదళీ ఫలంగా మాధవసేవలో తరించమని వరమిచ్చాడు. అలా ఆశీర్వదించిన పర్వదినమే మాఘకృష్ణ చతుర్దశి లేదా అరటి చతుర్దశి.



అరటిపండు పూర్ణఫలం. అరటి ఎంగిలి విత్తనాలతో కాకుండా పిలకలతో విస్తృత మవుతుంది. అలా దేవుడికి నివేదించే శ్రేష్ఠత పొందింది. అరటాకులో తినడం ఆరోగ్య దాయకం. భోజనంలో విషం ఉంటే ఆకు నల్లబడుతుంది. రామాయణంలో అరటి ప్రాముఖ్యతను, పూజా విధానాన్ని భరద్వాజుడు సీతారాములకు వివరించాడు. ఆ మహర్షి ఇంట భోజనానికి ఉపక్రమించి నప్పుడు మారుతికి అరటాకు తక్కువైంది. రాముడు ఆంజనేయుణ్ణి తనకు కుడివైపున కూర్చోమన్నాడు. భరద్వాజుడు కాదనలేక ఒకే ఆకులో ఇద్దరికీ వడ్డించాడు. ఆనాడు రాముడు అరటాకులో అరటిపడ్లను నివేదించిన వారికి మా ఆశీస్సులు పరిపూర్ణంగా లభిస్తాయి. అన్నాడు. అరటిచెట్టును దేవగురువు బృహస్పతిగా భావిస్తారు. అరటి విష్ణువుకు అత్యంత ప్రీతికరం. గురువారం అరటిచెట్టును పూజించేవారికి విష్ణుమూర్తి అనుగ్రహం లభిస్తుంది. మాంగళ్యదోష నివారణకు శ్రేష్ఠం. ఆధ్యాత్మికంగానే కాదు ఆహారానికి, ఔషధానికీ పనికొచ్చే పెరటి సరి అరటి. ❑

ఆధ్యాత్మికం

# పండ్లు ఎప్పుడు తినాలి?

**పండ్లు ఆరోగ్యానికి మంచిదన్నది మనకు తెలిసిందే. సమస్యల్లా ఎప్పుడు తినాలనే! ఒకరు ఉదయం తినమంటే.. ఇంకొకరు సాయంత్రం మేలంటారు. భోజనానికి ముందు, తర్వాత.. ఇలా బోలెడు సలహాలు. ఇంతకీ నిపుణులేమంటున్నారు?**

**పరగడుపునే తినొద్దు....** ఇది అపోహే! పండ్లలో ఫ్రక్టోజ్ అధిక మోతాదులో ఉంటుంది. రాత్రంతా విశ్రాంతి పొందిన శరీరానికి తోణ శక్తి అవసరం. బోలెడు పోషకాలుంటమే కాదు. ఇవి త్వరగా జీర్ణమవుతాయి కూడా. ఎప్పుడు నీరసంగా అనిపించినా పండ్లను ఆశ్రయించొచ్చు. ఇంకా ఉదయాన్నే అల్పాహారంగా తీసుకుంటే శరీరంలో మలినాలు తొలగడమే కాదు. బరువూ అదుపులో ఉంటుంది. అయితే మధుమేహులు మాత్రం ఖాళీ కడుపుతో పండ్లను తీసుకోవద్దు.

**ఆహారం జీర్ణమవదు..** ఆహారం తిన్నాక పండ్లు తీసుకోకూడదు. త్వరగా జీర్ణమవదు. గ్యాస్ ఏర్పడటమే కాదు. కడుపులోనూ ఇబ్బందిని విన్నారా? అది వాస్తవం కాదంటున్నాయి. అధ్యయనాలు. ఆహారం తీసుకున్నాక పండ్లను తింటే జీర్ణప్రక్రియ కాస్త ఆలస్యమవుతుంది. అన్నమాట వాస్తవమే. కానీ అదేమీ అనారోగ్యాలకి దారితీయదు. కాస్త ఎక్కువ సేపు కడుపు నిండిన భావన కలుగుతుంది. బరువు తగ్గాలనుకునే అమ్మాయిలకు ఇదింకా మంచిది.

**సాయంకాల వేళ..** శుభ్రంగా తీసుకోవచ్చు. భోజనాలకు మధ్య స్నాక్స్ తీసుకోవడం మనలో చాలామందికి అలవాటే. అవి అనారోగ్యకరమైనవి



అయితే ఆహార వేళల్లో మార్పులొస్తాయి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయులూ పెరుగుతాయి. వాటి బదులుగా నట్స్, విత్తనాలతో కలిపి పండ్లు తీసుకోండి. త్వరగా ఆకలి వేయదు. పోషకాలూ అందుతాయి.

**ఇక రాత్రి వేళ :** నిద్రకు రెండు గంటల ముందు మాత్రం పక్కన పెట్టేయండి. పండ్లు రక్తంలో చక్కెర స్థాయులను పెంచుతాయి. దీంతో మెదడు ఉత్తేజితమై నిద్ర రానీయవు. కాబట్టి.. అప్పుడు మాత్రం తీసుకోకుండా ఉంటే చాలు. ❑

# మార్పులుచేర్పులతో మూడో టీ20కి రెడీ



న్యూఢిల్లీ: వెస్టిండీస్ గడ్డపై టీమిండియా పరాజయాలు కొనసాగుతున్నాయి. ఐదు టి20ల సిరీస్‌లో వరుసగా రెండు మ్యాచ్‌లు ఓడిన టీమిండియా మూడో టి20కి సిద్ధం అవుతోంది. మంగళవారం గయానా వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో రెండుజట్లు పోటాపోటీగా ఆడేందుకు

## నేడు గయానాలో వెస్టిండీస్ వర్సెస్ భారత్ మ్యాచ్

సిద్ధం అవుతున్నాయి. వరుస పరాజయాలతో చతికిలపడిన టీమిండియా పంజా విసిరేందుకు సిద్ధం అవుతుంటే అదేజోరుతో మూడో మ్యాచ్ గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించేందుకు విండీస్ పట్టుదలతో ఉంది.
ఈమ్యాచ్‌కూడా అభిమానులకు కావాల్సిన మజాను అందివ్వనుంది. మూడో టి20కోసం టీమిండియా కాంబినేషన్‌లో మార్పులు చోటుచేసకునే అవకాశం ఉంది. పేలవ బ్యాటింగ్‌తోనే టీమిండియా రెండు మ్యాచ్‌ల్లో ఓడింది. తిలక్‌వర్మ మినహా మరెవ్వరూ రాణించలేదు. శుభ్‌మన్‌గిల్, సూర్యకుమార్ యాదవ్,
సంజూశాంసన్‌లు కూడాఘోరంగా విఫలం అయ్యారు. ఈక్రమంలోనే ఒకరిపై వేటువేసి యువప్లేయర్ యశస్విజైస్వాల్‌కు చోటిచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే విండీస్ గడ్డపై టెస్ట్‌ల్లోకి అడుగుపెట్టిన జైస్వాల్ అరంగేట్ర మ్యాచ్‌లోనే సెంచరీతో చెలరేగాడు. మూడు మ్యాచ్‌ల్లో అదే జోరు కొనసాగించాడు. ఈ క్రమంలోనే ఆతడిని తుదిజట్టులోకి తీసుకుంటారని అంచనా. అయితే గిల్ లేదంటే సంజూశాంసన్‌లపై వేటుపడే అవకాశం ఉంది. సూర్యతోపాటు యశస్విని ఓపెనర్లుగా పంపించే ఛాన్స్ ఉంది. ఇషాన్‌కిషన్‌ను మిడిలార్డర్‌లోకి పంపించి గిల్‌తోకలిసి యశస్వి ఓపెనింగ్‌చేయాల్సి ఉంటుంది.
ఏమైనామూడో టి20లో యశస్విజైస్వాల్‌కు చోటుదక్కే అవకాశాలున్నాయి. తుదిజట్టులో మార్పులులేకుండా రావాలనిభావిస్తే హార్దిక్ పాండ్యాకు మరో నిరాశే ఎదురుకానుంది. కుల్దీప్ గాయంనుంచి కోలుకుంటే జట్టులోకి వస్తాడు. అప్పుడు రవిబిష్ణోయ్ ఉద్వాసనకు గురవుతాడు. ముకేష్‌కుమార్‌ను పక్కనపెట్టాలనుకుంటే ఉమ్రాన్ మాలిక్, ఉనద్కత్‌ల్లో ఒకరు తుదిజట్టులోకి వస్తారు.
మూడో టి20కి అంచనా జట్టును చూస్తే యశస్వి జైస్వాల్, శుభ్‌మన్‌గిల్, సూర్యకుమార్‌యాదవ్, తిలక్‌వర్మ, ఇషాన్‌కిషన్/సంజుశాంసన్, హార్దిక్ పాండ్య, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్/ రవిబిష్ణోయ్, అర్ష్‌దీప్‌సింగ్, ముకేష్‌కుమార్, ఉనద్కత్ యుజ్వేంద్రచాహల్‌లు ఉంటారని అంచనా.

## సన్‌రైజర్స్ హెడ్‌కోచ్‌గా డేనియల్ వెటోరీ




చెన్నై: ఐపిఎల్ 2023లో పేలవమైన ప్రదర్శనచేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ మొత్తం జట్టునే ప్రక్షాళనచేస్తోంది. వచ్చే సీజన్‌కోసం ఇప్పటివరకూ హెడ్‌కోచ్‌గా ఉన్న బ్రియాన్ లారాకు గుడ్‌బై చెప్పిన ఆరెంజ్ ఆర్మీ నూతన హెడ్‌కోచ్‌ను ప్రకటించింది. లారా స్థానంలోన్యూజిలాండ్ మాజీ కెప్టెన్ డేనియల్ వెటోరిని హెడ్‌కోచ్‌గా నియమించింది. సన్‌రైజర్స్ తన అధికారిక ట్విట్టర్‌లో ఈ సమాచారం ప్రకటించింది.. ఆరుసీజన్లలో సన్‌రైజర్స్‌కు ఐదుగురు హెడ్‌కోచ్‌లు మారారు. లారాకంటే ముందు టామ్ మూడీ, ట్రెవర్ బెయిలీస్, టామ్ మూడీ సన్‌రైజర్స్ హెడ్‌కోచ్‌లుగా వ్యవహరించారు. బ్రియాన్ లారాతో రెండేళ్ల అనుబంధంముగిసిందని ఆరెంజ్ ఆర్మీ యజమాన్యం ప్రకటించింది. ఆతడిస్థానిలో కివీస్ దిగ్గజం డేనియల్ వెటోరీహెడ్‌కోచ్‌గాచేరాడని ట్వీట్‌చేసింది. వెటోరికి ఐపిఎల్‌లో అపారమైన అనుభవం ఉంది.2008లో ఢిల్లీ డేర్‌డెవిల్స్ తరపున ఐపిఎల్ జర్నీ ప్రారంభించిన వెటోరి 2011లో ఆర్సీబీకి వచ్చాడు. ఆ తర్వాత ఆర్సీబీ కెప్టెన్‌గానుచేసాడు. 2013వరకూ ఆఫ్రాంచైజీతరపునే ఆడాడు. 2014 ఐపిఎల్‌సీజన్‌కుముందు ఆర్సీబీ వెటోరిని హెడ్‌కోచ్గఆప్రకటించింది. 2018వరకూ వెటోరీ కొనసాగాడు. 2019లో యూరో టి20 స్లామ్ క్రికెట్ టోర్నీలో డబ్లిన్ చీఫ్స్ బాధ్యతలు వెటోరీకి వచ్చాయి. కానీ ఆ టోర్నీ రద్దయింది. తర్వాత బంగ్లాదేశ్ బౌలింగ్‌కోచ్‌గా ఉన్నాడు. 2021లో కరేబియన్‌ప్రీమియర్‌లీగ్‌లో బార్బడోస్ రాయల్స్ హెడ్‌కోచ్‌గా వచ్చాడు.



## నా తొలి అర్ధశతకం సమైరాకే అంకితం!

### టీమిండియా యువబ్యాటర్ తిలక్‌వర్మ

ట్రినిడాడ్: ఐపిఎల్‌తో వెలుగులోకి వచ్చిన తెలుగు కుర్రాడు టీమిండియా యువ ఆటగాడు తిలక్‌వర్మ భారత్‌తరపున చెలరేగిపోతున్నాడు. వెస్టిండీస్‌తో తొలిటి20 ద్వారా అంతర్జాతీయ అరంగేట్రం చేసిన ఈ యువ బ్యాటర్ రెండోంతినే సిక్సర్‌గా మిలిచి తన ఆగమనం ఘనంగాచాటాడు. రెండో మ్యాచ్‌లో ఏకంగా అర్థశతకం సాధించాడు. 41 బంతుల్లో 51 పరుగులుచేశాడు. అంతర్జాతీయ కెరీర్‌లో తిలక్ వర్మకు ఇదే తొలిఅర్థసెంచరీ. తన తొలి సెంచరీని టీమిం డియా కెప్టెన్ రోహిత్‌శర్మ కూతురు సమైరాకు అంకిత మిస్తున్నట్లు తెలిపాడు. రోహిత్ రితికా దంపతులకుమార్తె సమైరాకు నాఅర్థసెంచరీని అంకిత మిస్తున్నా. ముంబయి తరపున ఐపిఎల్‌లో ఆడుతున్నపుడే సమైరాతో ప్రత్యేకఅను బంధం ఉంది. అంతర్జాతీయ కెరీర్‌లో నేనుచేసే తొలి సెంచరీ అయినా తొలి అర్థసెంచరీ అయినా తనకే ఇస్తానని అప్పుడే నేను తనకుమాటిచ్చా ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ఛాన్స్ వచ్చింది. ఇక సమైరాతో సంబరాలుచేసుకునే సమయం వచ్చిం దని తిలక్‌వర్మ మనసులోనిమాటను వెల్లడించాడు.



## వన్డే వరల్డ్‌కప్‌కు జట్టును ప్రకటించిన ఆసీస్‌బోర్డు

సిడ్నీ: భారత్‌లో అక్టోబరు ఐదునుంచి నవంబరు 19వరకూ జరిగే వన్డేఫార్మాట్‌లో జరిగే వరల్డ్‌కప్ పోటీలకు ఆస్ట్రేలియా క్రికెట్‌బోర్డు జట్టును కూడాప్రకటించింది. 18దితో ప్రకటించిన ఈజట్టుకు పాట్‌కమిన్స్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. టెస్టుల్లో ఆసీస్ జట్టుకు మూలస్తంభంలా నిలిచే మార్నస్ లబుషేన్‌ను ఈ వరల్డ్‌కప్‌జట్టుకు ఎంపికచేయకపోవడం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈ జట్టునుప్రాథమికప్రాతిపదికన మాత్రమే ఎంపికచేసామని, తదుపరి మార్పులుచేర్పులు ఉంటాయని కూడా క్రికెట్ నిపుణులు చెపుతున్నారు. ఇప్పటివరకూ జాతీయ జట్టుతరపున ఒక్క మ్యాచ్‌కూడా ఆడని లెగ్‌స్పిన్నర్ తన్వీర్ సంఘా ఆసీస్ వరల్డ్‌కప్ జట్టులో బెర్తు కొట్టేశాడు. భారత్‌లో స్పిన్‌పిచ్‌లను దృష్టిలో ఉంచుకుని సంఘాను ఎంపికచేసినట్లు తెలుస్తోంది. ఇక ఏమాత్రం అంతర్జాతీయ అనుభవంలేని ఆల్‌రౌండర్ ఆరోన్ హార్డ్డీ ఎంపిక కూడా ఆశ్చర్యానికి గురిచేస్తోంది.
ఐసిసి నియమావళి ప్రకారం సెప్టెంబరు 28 నాటికి ప్రపంచకప్‌లో ఆడే అన్ని దేవాలు తమ తుదిజట్లను ప్రకటించాల్సి ఉన్న నేపథ్యంలో అప్పటికీ ఆసీస్ జట్టునుంచి కొందరికి ఉద్వాసన పలకడం మరికొందరికి స్థానం కల్పించడం జరగవచ్చని భావిస్తున్నారు. ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా అక్టోబరు 8న ఆతిథ్య జట్టుభారత్‌తో చెన్నై స్టేడియంలో మ్యాచ్ ఆడుతుంది. కెప్టెన్ పాట్‌కమిన్స్ ఇటీవల యాషెస్ సిరీస్‌లో గాయపడిననేపథ్యంలో ఆతడికి రాబోయే మ్యాచ్‌ల్లో విశ్రాంతి ఇవ్వనున్నారు. వరల్డ్‌కప్‌కు సన్నాహకంగా కంగరూజట్టు వచ్చేనెలలో దక్షిణాఫ్రికాతో ఐదు వన్డేల సిరీస్ ఆడనున్నారు. సంఘా, ఆరోన్ హార్డ్డీ వంటి కొత్తముఖాలను ఈసిరీస్‌లో ఆడించి అంతర్జాతీయ స్థాయిలో వారి ఆటను అంచనావేయనున్నారు.

## మ్యాన్‌ఆఫ్‌ది సిరీస్‌కు అర ఎకరం భూమి

### గ్లోబల్ కెనడా టి20 లీగ్ నిర్వాహకుల కొత్త ప్రైజ్


న్యూఢిల్లీ: క్రికెట్‌లో నిర్వాహకులు మాన్‌ఆఫ్‌ది మ్యాచ్, మాన్ ఆఫ్‌ది సిరీస్,ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ ఇలా రకరకాల ఫేమ్‌లకు క్యాష్ అవార్డులు ప్రకటిస్తారు. ఎక్కువ ఇవికెట్లు తీసినా, ఎక్కువ పరుగులుచేసినా ఇలాంటివి సహజం. ఇప్పటివరకూ కార్లు, మరింత ఖరీదైన ఉత్పత్తులను క్రికెటర్లకు నజరానాలుగా పంచారు. అయితే గ్లోబల్ టి20 కెనడా లీగ్ నిర్వాహకులు మ్యాన్‌ఆఫ్‌ది సిరీస్ పొందిన వ్యక్తికి ఏకంగా అమెరికాలో అర ఎకరం భూమిని ఇచ్చారు. క్యాష్ రికార్డుకన్నా ఇది ఎంతో నయమని నెటిజన్లు పేర్కొంటున్నారు. కెనడా టి20 లీగ్ మూడోసీజన్ విజేతగా మాంట్రియాల్ టైగర్స్ నిలిచింది.సర్రే జాగ్వార్స్‌తో ఆదివారంజరిగిన ఫైనల్‌లో మాంట్రియల్ ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. ఈ ఫైనల్‌లో షెర్ఫాన్ రూథర్ 29 బంతుల్లో మూడు ఫోర్లు రెండు సిక్సర్లతో 38 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి విధ్వంసక ఇన్నింగ్స్ ప్రదర్శించాడు. వెస్టిండీస్ ప్లేయర్ షెర్ఫానే ప్రదర్శించిన దూకుడువల్లనే సిరీస్ గెలిచినట్లు గ్లోబల్ టి20 కెనడా లీగ్‌నిర్వాహకులు చెపుతున్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




ముంబై, ఆగస్టు 7: దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ ఫలితాల నేపథ్యంలో దేశీయ సూచీలు లాభాల్లో ట్రేడయ్యాయి. ఐటి, హెల్త్‌కేర్ రంగాల స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీలకు మద్దతిచ్చాయి.చివరికి సెన్సెక్స్ 232.23 పాయింట్లు లాభపడి 65,953.48 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీకూడా 80.30 పాయింట్లు పెరిగి 19,597.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.74గా ఉంది. మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్, టిసిఎస్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. పేటిఎం షేర్లలో చాలా రోజుల తర్వాత మంచి యాక్టివిటీ కనిపించింది. పేటిఎం మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ షేర్లు ఓ దశలో 11శాతం మేర పుంజుకున్నాయి. పేటిఎం వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మ పేటిఎంలో యాంటిఫిన్ హోల్డింగ్ బివి నుంచి 10.30 శాతం వాటాలను కొనుగోలు చేస్తున్నారన్న వార్తలు ఇందుకు కారణం. మార్కెట్ ముగిసే సమయానికి పేటిఎం షేర్లు 6.83శాతం పెరిగి రూ.851 వద్ద నిలిచింది. టివిఎస్ మొబిలిటీకి చెందిన టివిఎస్ సప్లయ్ చైన్ సొల్యూషన్స్ ఐపిఓ తేదీ ఖరారైంది. ఆగస్టు 10 నుంచి 14 వరకు సబ్‌స్క్రిప్షన్‌కు రానుంది. రూ.880 కోట్లు సమీకరించే లక్ష్యంతో వస్తున్న ఈ ఐపిఒలో ఒక్కో షేరుకు ధరల శ్రేణిని రూ.187-197గా నిర్ణయించారు.

## కృత్రిమ మేథపై టెక్ మహీంద్రా శిక్షణ




న్యూఢిల్లీ, ఆగస్టు 7: ప్రముఖ దేశీయ టెక్ దిగ్గజం టెక్ మహీంద్రా ఉద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పింది. జాబ్ మార్కెట్‌లో ఆందోళనలు కొనసాగుతున్న వేళ సంస్థ తీసుకున్న నిర్ణయంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత యేడాది విడుదలై జాబ్ మార్కెట్‌లో అలజడి సృష్టిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్‌పై 8వేల మంది ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు సిద్ధమైంది. వ్యూహాత్మక అడుగుతో జనరేటివ్ ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ సొల్యూషన్స్ డిమాండ్‌ను తీర్చేందుకు కంపెనీ సన్నద్ధమవుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా టెక్ మహీంద్రా గ్లోబల్ చీఫ్ పీపుల్ ఆఫీసర్, మార్కెటింగ్ హెడ్‌హర్షేంద్ర సోయిన్ సంస్థ వృద్ధి సాధించడంలో ఏఐ ప్రాముఖ్యతను వివరించారు. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, రిటైల్‌పై సంస్థ దృష్టి సారించినట్లు చెప్పారు. అందుకు అనుగుణంగా సంస్థ నిర్ణయాలు తీసుకుంటుందని వెల్లడించారు. ఏఐ,ఎమర్జింగ్ టెక్నాలజీలపై టెక్ మహీంద్రా దృష్టి ఆశాజనకంగా ఉన్నప్పటికీ, జూన్ త్రైమాసికంలో కంపెనీ సవాళ్లను ఎదుర్కొంది. గత సంవత్సరంతో పోలిస్తే నికర లాభంలో 38శాతం క్షీణతను చవిచూసింది. కమ్యూనికేషన్స్, మీడియాఅండ్ ఎంటర్‌టైన్‌మెంట్ విభాగంలో ఈ సవాళ్లకు దోహదం చేసింది. అయితే భవిష్యత్తుపై ఆశాభావం వ్యక్తంచేసిన ప్రస్తుత సిఇఒ, ఎండి సిపి గుర్నానీ జనరేటివ్ ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీలను వృద్ధికి కీలక టెక్నాలజీ రంగాలుగా గుర్తించారు. ఇందులో భాగంగా ఉద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు ఏఐపై శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

## ఆటోమొబైల్ రిటైల్ సేల్స్ టాప్‌గేర్



న్యూఢిల్లీ, ఆగస్టు 7: దేశీయంగా జులై నెలలో వాహనాల రిటైల్ అమ్మకాలు యేడాది ప్రాతిపదికన 10 శాతం వృద్ధి సాధించాయని వాహన డీలర్ల సమాఖ్య ఫాడా సోమవారం ప్రకటనలో వెల్లడించింది. అయితే నెలవారీ ప్రాతిపదికన 5శాతం క్షీణించాయని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఫాడబా) గణాంకాలు తెలిపాయి. మొత్తం అమ్మకాల్లో త్రీ-వీలర్ విభాగం రికార్డుస్థాయిలో 94,148 యూనిట్లను నమోదుచేసింది. ఇది గతేడాది 74 శాతం, జూన్ కంటే 9శాతం ఎక్కువ. ద్విచక్ర వాహన విభాగంలో ఎంట్రీ-లెవల్ కేటగిరీలో ప్రతికూలత కొనసాగుతోందని, వాణిజ్య వాహనాల విభాగంలోనూ రుణ పంపిణీ వంటి సవాళ్లు ఉన్నాయని ఫాడా అభిప్రాయపడింది. ఫాడా గణాంకాల ప్రకారం, గత నెలలో మొత్తం 17,70,181 యూనిట్ల రిటైల్ అమ్మకాలు నమోదయ్యాయి. ప్యాసింజర్ వాహనాల విభాగం 4శాతం పెరిగి 2,84,064 యూనిట్లకు చేరుకున్నాయి. ద్విచక్ర వాహన రిటైల్ అమ్మకాలు 8శాతంపెరిగి 12,28,139 యూనిట్లు, వాణిజ్య వాహన విభాగం 2 శాతం వృద్ధితో 73,065 యూనిట్లకు చేరాయి. జులైలో ఆర్డర్లు, ఒరిజినల్ పరికరాల సరఫరా పెరిగాయి. కొత్త వాహనాలు కూడా మార్కెట్లోకి వచ్చాయి. కానీ రుతుపవనాలు, ఉత్తర భారతంలో వరదలు వంటి పరిస్థితులు అమ్మకాలను ప్రభావితం చేశాయి. ఫాడా అధ్యక్షుడు మనీష్ రాజ్ సింఘానియా అన్నారు. ప్యాసింజర్ వాహనాల విభాగలో అత్యధికంగా ఎస్‌యువిలు అమ్ముడయ్యాయని ఆయన పేర్కొన్నారు.

## యథార్త్ ఐపిఒ ఓకే

ముంబై, ఆగస్టు 7: సోమవారం మార్కెట్లో యథార్త్ హాస్పిటల్ అండ్ ట్రామాకేర్ సర్వీసెస్ లిమిటెడ్ కంపెనీ ఐపిఒ లిస్టింగ్ పూర్తయింది. తొలిరోజు ఇది నెమ్మదైన లాభాలతో జాబితా చేయబడింది. అయితే లిస్టింగ్ జరిగిన కొద్ది సేపటికే కంపెనీ షేర్లు ఊపందుకున్నాయి. బిఎస్‌ఇలో ఇష్యూ ధరకు 13శాతం ప్రీమియంతో ట్రేడయ్యాయి. ప్రారంభ ట్రేడింగ్ సమయంలో షేరు ధర 342.70 రూపాయలకి చేరుకుంది. యథార్త్ హాస్పిటల్ ఐపిఒ ఇష్యూ ధర ఒక్కో షేరుకు 285-300 రూపాయలుగా కంపెనీ నిర్ణయించిన విషయం విదితమే. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ 490 కోట్ల రూపాయలు విలువైన కొత్త షేర్లు మార్కెట్లోకి జారీ అయ్యాయి. దీనికి తోడు 65,51,690 షేర్లను




ఆఫర్ ఫర్ సేల్ కిందకు విక్రయించారు. ఈ విధంగా మొత్తం ఐపిఒ నుంచి 686.55 కోట్ల రూపాయలను కంపెనీ సమీకరించింది. ఇంటెన్సివ్ ఫిస్కల్ సర్వీసెస్, ఆంబిట్, ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్ ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌లుగా వ్యవహరిస్తున్నాయి. అయితే లింక్ ఇన్‌టైమ్ ఇండియా ఇష్యూకి రిజిస్ట్రార్‌గా నియమించబడింది.

## కార్ల ఉత్పత్తి 40 లక్షలకు పెంచడమే లక్ష్యం: మారుతి!

న్యూఢిల్లీ, ఆగస్టు 7: వచ్చే తొమ్మిదేళ్లలో ఉత్పత్తి సామర్థ్యాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు దేశీయ అతి పెద్ద ప్యాసింజర్ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి చైర్మన్ ఆర్‌సి భార్గవ అన్నారు. తద్వారా కంపెనీ 40 లక్షల యూనిట్ల ఉత్పత్తిని సాధిస్తుందని ఆయన వెల్లడించారు. 2022-23 కంపెనీ వార్షిక నివేదికలో 'మారుతి 3.0' సందర్భంగా మాట్లాడిన భార్గవ, కంపెనీ వృద్ధి కోసం అనుసరించే ప్రణాళికను వీలైనంత త్వరలో ప్రకటిస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని 20 లక్షల యూనిట్లు పెంచేందుకు కావాల్సిన పునర్వ్యవస్థీకరణను ప్రారంభిస్తాం. అందుకోసం అవసరమైన పెట్టుబడులను అంతర్గతంగా సమకూర్చే ప్రయత్నాలు కలిగి ఉన్నాం. మొత్తం ఆటో పరిశ్రమ 2030-31 వరకు యేటా 6 శాతం వృద్ధి చెందుతుందని అంచనావేస్తున్నాం. దేశీయంగా పెరుగుతున్న డిమాండ్, ఎగుమతి అవకాశాలు మెరుగుపడతాయి. ఈ పరిణామాలకు తగినట్లు సరైన వ్యూహంతో రెట్టింపు సామర్థ్యాన్ని సాధిస్తామని భార్గవ పేర్కొన్నారు. 2030-31 నాటికి కంపెనీ దాదాపు 28 రకాల మోడళ్లను కలిగి ఉంటుంది. ప్రస్తుతం ఈవీల కోసం ప్లాంట్ పనులు కొనసాగుతున్నాయి. 2024-25లో కంపెనీ మొదటి ఈవీ తీసుకొస్తుంది. 2030-31 నాటికి 6 ఈవీ కార్లను మార్కెట్లో విడుదల చేస్తామని ఆయన వెల్లడించారు.


## విదేశీ ఇన్వెస్టర్ల నిధులు విత్‌డ్రా

ముంబై, ఆగస్టు 7: వరుసగా ఐదు నెలల పాటు భారత ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టిన విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపుతున్నారు. ఈ నెల మొదటివారంలో దేశీయ మార్కెట్లలో విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు (ఎఫ్‌పిఐ) రూ.2 వేల కోట్లకుపైగా నిధులను వెనక్కి తీసుకున్నారు. ప్రధానంగా ప్రముఖ రేటింగ్ సంస్థ ఫిచ్ రేటింగ్స్ అమెరికా క్రెడిట్ రేటింగ్‌ను తగ్గించడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీనికి తోడు భారత మార్కెట్ల వాల్యూయేషన్ ప్రీమియం కావడం, స్వల్పంగా లాభాల స్వీకరణ వంటి అంశాలు కూడా విదేశీ ఇన్వెస్టర్ల నిధుల ఉపసంహారణకు కారణం కావొచ్చని కూడా ఒక నిపుణుడు చెప్పారు. అమెరికా 10 యేళ్ల బాండ్ల ఈల్డ్ 4శాతం కంటే ఎక్కువ పెరగడం వల్ల అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో పెట్టుబడులకు ప్రతికూలంగా మారిందని మరో నిపుణుడు వెల్లడించారు. గ్లోబల్ పరిణామాలతో ఈ యేడాది మార్చి నుంచి జులై వరకు ఐదు నెలల తర్వాత ఎఫ్‌పిఐలు అమ్మకాలకు మొగ్గుచూపారు.

## వాణిజ్యం

### మాల్యా వదులుకున్న కంపెనీలన్నీ లాభాలే

న్యూఢిల్లీ, ఆగస్టు 7: పరిశ్రమ దిగ్గజంగా చెప్పుకునే విజయ్ మాల్యా గురించి తెలిసే ఉంటుంది. యుబి గ్రూప్ సామ్రాజాన్ని ఎంతో విస్తరించి, దేశంలోని గొప్ప వ్యాపారవేత్తలలో ఒకరిగా పేరు తెచ్చుకున్న మాల్యా ఎయిర్‌లైన్స్ పరిశ్రమలోకి అడుగుపెట్టి ఉన్నదంతా పోగొట్టుకున్నారు. ఎయిర్‌లైన్స్ స్థాపించడమే మాల్యా చేసిన అతిపెద్ద తప్పు అని మరో ప్రముఖ పారిశ్రామికవేత్త, బయోకాన్ చైర్ పర్సన్ కిరణ్ మజుందార్ షా ఇటీవలే వ్యాఖ్యానించడం విశేషం. కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ భారీగా అప్పుల్లోకి కూరుకుపోవడంతో యునైటెడ్ స్పిరిట్స్, యునైటెడ్ బ్రూవరీస్ కంపెనీలను డియాజియో గ్రూప్‌నకు మాల్యా విక్రయించుకోవాల్సి వచ్చింది. ఎయిర్ లైన్స్ కంపెనీల నుంచి తీసుకున్న రూ.9వేల



కోట్లకుపైగా రుణాలను తిరిగి చెల్లించకుండా ఆయన విదేశానికి చెక్కేశారు. మాల్యా విక్రయించిన యుబి గ్రూప్ కంపెనీల మార్కెట్ విలువ నేడు రూ.1.15 లక్షల కోట్లు. వీటిని అమ్ముకోకుండా ఉంటే రూ.లక్ష కోట్లకు అధిపతిగా కొనసాగేవారు. కానీ విధి ఆయన్ని వెంటాడింది. అంతేకాకుండా 1990లో విజయ్‌మాల్యా యుబిగ్రూప్ నుంచి అమ్మేసుకున్న చిన్న పెయింట్స్ కంపెనీ నేడు ఆ రంగంలో రెండో అతిపెద్ద కంపెనీగా అవతరించింది. అదే బెర్జర్ పెయింట్స్. పంజాబ్‌లోని అమృత్ సర్‌కు చెందిన కులదీప్ సింగ్ దింగ్రా, గుర్బచన్ సింగ్ దింగ్రా సోదరులు మాల్యాకు చెందిన యుబి గ్రూప్ నుంచి బెర్జర్ పెయింట్స్ కొనుగోలు చేశారు. కొనుగోలు చేసే నాటికి అది చాలా చిన్న కంపెనీగా ఉంది. కానీ నేడు అదే కంపెనీ మార్కెట్ విలువ రూ.698వేల కోట్లు. బండ్లు ఓడలు, ఓడలు బండ్లు అవ్వడం అంటే అందుకు ఒక నిదర్శనం విజయ్ మాల్యా అని చెప్పుకోవాలి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.